ఈనాడు
సూర్యాపేట
బుధవారం 23 ఆగస్టు 2017 16 పేజీలు

సూర్యాపేట పట్టణంలోని పుల్లారెడ్డి చెరువు



- మరో మినీ ట్యాంక్‌బండ్‌గా పుల్లారెడ్డి చెరువు
- రూ. 20 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం

పేటకు మరో మణిహారం

సూర్యాపేట గ్రామీణం, న్యూస్‌టుడే:

సూర్యాపేట పట్టణానికి మరో మినీ ట్యాంక్‌బండ్ రానుంది. మంత్రి జి.జగదీష్‌రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఇందుకు పుల్లారెడ్డి చెరువును ఎంపిక చేశారు. దీనిపై ప్రభుత్వానికి నివేదికలు తయారు చేయాలని సాగునీటి పారుదల, రెవెన్యూ, పురపాలిక శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించినట్లు తెలిసింది. ఇప్పటికే సద్దల చెరువును ట్యాంక్ బండ్‌గా మార్చడానికి రెండో విడత మిషన్ కాకతీయలో రూ.10.57 కోట్లను మంజూరు చేయించి పనులను చేస్తున్నారు. దీన్ని ఆధునాతనంగా తీర్చిదిద్దడానికి నిధులు సరిపోవని ప్రత్యేకంగా మరో రూ.ఎనిమిది కోట్లు మంజూరు చేశారు. సూర్యాపేట నలుమూలల అభివృద్ధి చేయడానికి పుల్లారెడ్డి చెరువును మరో మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చడానికి సాగునీటి పారుదల శాఖ అధికారులను ప్రతిపాదనలు తయారుచేయాలని మంత్రి ఆదేశించారు. వారం రోజుల్లో ప్రతిపాదనలు పూర్తిచేసి మంత్రికి నివేదిక అందించడానికి సదరు శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

పట్టణానికి మూడు వైపులా మూడు చెరువులున్నాయి. మొదటిది సద్దులచెరువు, రెండోది పుల్లారెడ్డిచెరువు, మూడోది నల్లచెరువు. పుల్లారెడ్డి చెరువు పట్టణం శివారులో చాలా వరకు విస్తరించి ఉంది. దీని రూపురేఖలు మార్చడానికి మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. నాలుగో విడత మిషన్ కాకతీయలో పుల్లారెడ్డి చెరువును ఎంపిక చేసి ప్రత్యేకంగా నిధులను తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. పట్టణంలో ఎగువ ప్రాంతం నుంచి వచ్చే మురుగునీరు పుల్లారెడ్డిచెరువులో కలుస్తుంది. తొలుత మురుగునీరు రాకుండా చెరువు పైభాగంలోనే (ముందుభాగంలోనే) మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని(ఎస్‌టీపీ) ఏర్పాటు చేయనున్నారు.



పుల్లారెడ్డి చెరువులోకి వచ్చే ఈ మురుగునీరు ఇకపై శుద్ధికానుంది

రూ.20 కోట్లతో ప్రతిపాదనలు

పుల్లారెడ్డి చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చడానికి రూ.20 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేస్తున్నామని సాగునీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. నిధులు మంజూరైతే చెరువు చుట్టూ 2.50 కిలోమీటర్ల దూరం అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. చెరువు కట్టను 1150 మీటర్ల పొడవునా పటిష్ఠం చేస్తారు. 0.250 మీటర్ల పొడవు వరకు 10 మీటర్ల వెడల్పుతో, 250-550 మీటర్ల పొడవు వరకు 15 మీటర్ల వెడల్పు, 550-1150 మీటర్ల పొడవు వరకు 10 మీటర్ల వెడల్పుతో పనులు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. చెరువుకు రెండు వైపులా రెండు అలుగులు ఉన్నాయి. ఎడమ వైపున ఉన్న అలుగుపై వంతెన నిర్మిస్తారు. రాజీవ్‌నగర్ నుంచి తేజా (లక్ష్మీ)థియేటర్ వెనుక వరకు రోడ్డును నిర్మించాల్సి ఉంది. ఇప్పటికే పురపాలిక శాఖ ద్వారా 650 మీటర్ల రోడ్డును వేశారు. ఇంకా 750 మీటర్ల రోడ్డును, మురుగుకాల్వ, కట్ట పనులు చేపట్టాల్సి ఉంది. చెరువు సమీపంలోని (కంటి ఆసుపత్రి) నుంచి కుడి వైపు అలుగు

(మిగతా 7లో)

భూమికి లేదు హామీ



ఆక్రమణలో ఆలయ స్థలం

వివాదంగా మారిన దేవాలయ భూమిలో నాటిన రేకులు

చౌటుప్పల్ గ్రామీణం, న్యూస్‌టుడే:

నిఘా

అది హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి. దానిని ఆనుకొని ఎక్కడైనా ఎకరా భూమి కొనాలంటే కనీసం రూ.కోటి వెచ్చించాల్సిందే. అంత ఖరీదైన భూమి చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద దేవాదాయ శాఖకు ఉంది. ఇప్పుడు ఆ భూమే అన్యాక్రాంతమవుతున్నా పట్టించుకునే వారే లేరు. చివరకు గ్రామస్థులే విలువైన దేవాలయ భూమిని కాపాడాలని తహసీల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు ఫిర్యాదు చేశారే తప్ప దేవాదాయ శాఖ తమ భూమిని కాపాడుకోవడానికి ఎలాంటి ప్రయత్నం చేయడం లేదు.

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో

(మిగతా 7లో)



ఈ 'రేడియో' చాలా హాట్ 'గురు'

సమాజానికి ప్రసార మాధ్యమాల అవసరం ఎంతో ఉందని మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం కోదాడలో రేడియో గురు 90.4 ఎఫ్‌ఎంను మంత్రి ప్రారంభించారు. మధ్యలో కొంతకాలం రేడియో ప్రాధాన్యం తగ్గినా ఇటీవల తిరిగి పుంజుకుందన్నారు.

6లో



ఏకమై.. మమేకమై

వినాయక చవితితో పాటు నిమజ్జనం, బక్రీద్‌లను భక్తులు సామరస్యంగా జరుపుకోవాలని జిల్లా పాలనాధికారి సురేంద్రమోహన్ తెలిపారు. మంగళవారం సూర్యాపేటలో నిర్వహించిన జిల్లా స్థాయి శాంతి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

10లో

మా బతుకులు ఆగం చేయొద్దు

"మా తాత ముత్తాతల కాలం నుంచి మేం ఈ ఊర్లలో ఉంటున్నాం సారూ. వావివరుసలతో మంచీ చెడూ పంచుకుంటున్నాం. పల్లెనే జీవనాధారంగా బతుకుతున్నాం. ఇప్పుడు ఉన్నపళంగా ఊరు విడిచి వెళ్లమంటే ఎక్కడికి పోవాలి? మూడు వందల ఊర్లు బతుకు తాయంటే మా మూడూర్లు ముంపునకు గురిచేయడానికి సిద్ధం. అయితే మాకు భూమికి భూమి, ఇళ్లకు ఇళ్లు, ఇంటికో ఉద్యోగం, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. మా సంబంధాలు తెగిపోకుండా కొత్త ఊరు నిర్మించాలి. పరిహారంపై స్పష్టత ఇవ్వాలి. భూమికి భూమి ఇవ్వని పక్షంలో మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలి. ఏ స్పష్టత లేకుండా ప్రాజెక్టు పనులు ప్రారంభించొద్దు. మా బతుకులను ఆగం చేయొద్దు"

- భువనగిరి సమీపంలోని రాయిగిరిలో మంగళవారం గంధమల్ల, బస్వాపూర్ జలాశయాల నిర్మాణాలకు జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో నిర్వాసితుల ఆవేదన.



మాట్లాడుతున్న కలెక్టర్ అనితారామచంద్రన్

ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతున్న సమయంలో బయట నిరసన తెలియజేస్తున్న గంధమల్ల-బస్వాపూర్ జలాశయాల భూనిర్వాసితులు

ఈనాడు, యాదాద్రి - న్యూస్‌టుడే, భువనగిరి :

ఒకరిది అభివృద్ధి ఆరాటం. మరొకరిది బతుకు పోరాటం. క్లుప్తంగా ఇది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా 15, 16వ ప్యాకేజీలో నిర్మిస్తున్న గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్ల నిర్వాసితుల ఆవేదన. జిల్లా కేంద్రం భువనగిరి సమీపంలోని రాయిగిరిలో మంగళవారం జిల్లా కలెక్టరు అనితా రామచంద్రన్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి (టీఎస్ పీసీబీ) ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఇందులో సంయుక్త కలెక్టరు రవినాయక్, కాళేశ్వరం ప్రాజెక్టు చీఫ్ ఇంజినీరు హరిరామ్, పర్యావరణ ఇంజినీరు

(మిగతా 7లో)

ప్రాజెక్టులకు మేం వ్యతిరేకం కాదు
ముందు పరిహారంపై స్పష్టతనివ్వండి

గంధమల్ల, బస్వాపూర్ భూ నిర్వాసితుల డిమాండ్

అండగా ఉంటాం, స్థైర్యం కోల్పోవద్దు: ప్రజాప్రతినిధులు, అధికారులు

ఆందోళనల మధ్య సాగిన కాళేశ్వరం 15, 16 ప్యాకేజీల పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

మరిన్ని వివరాలు 11లో..

మాటువేసి... హతమార్చి..

భూతగాదాలతో అన్నదమ్ముల హత్య ఉలిక్కిపడిన కురంపల్లి




హత్యకు గురైన దాసరి అన్నమయ్య, ఆంజనేయులు

కురంపల్లి(కనగల్ గ్రామీణం), న్యూస్‌టుడే: కనగల్ మండలం కురంపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం జరిగిన జంట హత్యలతో ఒక్కసారిగా ఉల్కిపడింది. గ్రామానికి చెందిన దోటి పాండరి, దాసరి యాదయ్య కుటుంబాల మధ్య కొంత కాలంగా భూ వివాద నడుస్తోంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో దాసరి యాదయ్య కుమారులు దాసరి అన్నమయ్య(21), దాసరి అంజనేయులు(19) తమ చేను వద్దకు వెళ్లేసరికి దోటి పాండరితోపాటు దోటి మల్లేష్, దోటి సైదులు, దోటి కిరణ్, భరత్, అక్కలయ్య, వెంకటేశంలు మాటు వేసి మారణ ఆయుధాలతో హతమార్చారు.

హత్యకు కారణం ఇదీ....

గ్రామానికి చెందిన దోటి పాండరి కుమారుడు అక్కలయ్య ఇదే గ్రామానికి చెందిన దళిత యువతి మణెమ్మను 2007లో ప్రేమ వివాహం చేసుకున్నాడు. కొంతకాలం తర్వాత వారి మధ్య విబేధాలు రావడంతో 2012లో పెద్ద మనుషుల సమక్షంలో విడాకులు తీసుకోగా, అధికారికంగా కోర్టుకు వెళ్లారు. విడాకుల సమయంలో ఆ యువతికి జీవనం కోసం 2. 27 ఎకరాల భూమిని రాసి ఇచ్చారు. ఒక వేల ఆ భూమిని ఆ యువతి అమ్మితే తమకే అమ్మాలనే ఒప్పందంతో కాగితాలు రాసుకున్నారు. విడాకులు రాక ముందే ఆ భూమిని యువతి పాండరయ్యకు కాకుండా దాసరి యాదయ్యకు విక్రయించింది. దీంతో వారికి పట్టా పాసు పుస్తకాలు కూడా అందాయి. పాండరయ్య కోర్టును ఆశ్రయించడంతో గత కొద్ది నెలల క్రితం వారికి అనుకూలంగా తీర్పుతోపాటు విడాకులు వచ్చినట్లు సమాచారం. తమ భూమి నీవు ఎలా కొంటావు అంటూ అప్పటి నుంచి ఇరువురి మధ్య గొడవులు జరుగుతున్నాయి. జులై 15న దాసరి యాదయ్యతోపాటు ప్రస్తుతం హత్యకు గురైన అన్నమయ్య, ఆంజనేయులు దోటి అక్కలయ్యపై దాడి చేయడంతో అతని చేతి విరిగింది. దీంతో వారిపై కేసు నమోదైంది.



మృతదేహాలను తరలిస్తుండగా తరలి వచ్చిన జనం

రక్షణ కల్పించడానికి తీసుకొచ్చి..

దాసరి యాదయ్యది చండూరు మండలం నెర్మట. గ్రామంలో భూతగాదాలు జరుగుతండటంతో స్వయాన తమ అక్క బిడ్డ వరసకు మేన కోడలైన దాసరి యాదమ్మ భర్త యాదయ్యను పదేళ్ల క్రితం దోటి పాండరయ్య, దోటి యాదయ్య, దోటి వెంకటేశం, నాగేశ్వర్‌లు కురంపల్లికి తీసుకొచ్చారు. దోటి పాండరయ్య కుమారుని అక్కలయ్య పంచాయతీలో ప్రత్యర్థి వైపు ఉండటంమే కాకుండా వీరి భూమి కొనుగోలు చేయడంతో ఇద్దరి మధ్య గొడవలకు కారణమైంది.

భారీ బందోబస్తు ఏర్పాటు

గ్రామంలో జంట హత్యలు జరిగాయని తెలియడంతో కనగల్, చండూరులో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు, సంఘటనా స్థలాన్ని డీఎస్పీ సుధాకర్, చండూరు సీఐ రమేష్‌కుమార్, కనగల్, చండూరు ఎస్సైలు డి.నర్సింహులు, భాస్కర్‌రెడ్డి సందర్శించారు. దాసరి యాదయ్య ఫిర్యాదు మేరకు ఏడుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నాలుగేళ్లలో పది హత్యలు

కనగల్ గ్రామీణం: సమాజంలో మానవతా విలువలు మంటకలుస్తున్నాయి. మనిషి ప్రాణం అంటే లెక్కలేకుండా పోయింది. హత్య చేయడం అంటే కోళ్లను కోసినంతా సులువుగా మారింది. కనగల్ మండలంలో నాలుగేళ్లలో 10 హత్యలు జరిగాయి. ఇందులో భూతగాదాలు, అక్రమ సంబంధాలు , ఫైనాన్స్ హత్యలు ఉన్నాయి. 2014 జనవరిలో భూతగాదాలకు సంబంధించి వెల్లపల్లి గ్రామానికి చెందిన పాలకూరి సోమయ్య, మంగినపల్లిలో హత్యకు గురయ్యాడు. 2014 జూన్‌లో అక్రమ సంబంధంతో మల్లెపల్లికి చెందిన రుక్యా విజయా అనే మహిళా పర్వతగిరిలో హత్యకు గురైంది. 2014 జులైలో చిన్నమాదారం గ్రామ పరిధిలో కుమ్మరిగూడెంలో ఫైనాన్స్ గొడవల్లో బొండా రవికుమార్, ఎస్.కే గౌస్‌లు జంట హత్యలకు గురయ్యారు. 2014 ఆగస్టులో తౌరగల్ గ్రామ శివారులో సొంత సోదరుడు తన అన్న పి.జయాందర్‌రెడ్డిని బిహార్ ముఠాచేత హత్య చేయించాడు. 2015 సెప్టెంబర్‌లో కనగల్‌లో పగిడిమర్రి శ్రీహరి, 2016 అక్టోబరులో కనగల్‌కు చెందిన మునగాల సైదులు, 2017 ఫిబ్రవరిలో కుమ్మరిగూడెంకు చెందిన మాచర్ల వెంకటయ్య హత్యకు గురికాగా తాజాగా మంగళవారం కురంపల్లిలో దాసరి అన్నమయ్య, దాసరి అంజనేయులు దారుణహత్యకు గురయ్యారు.

బ్యాంకుల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి



సూర్యాపేట ఎస్‌బీఐ రీజినల్ బ్యాంకు ఎదుట ధర్నా చేస్తున్న సిబ్బంది

కుడకుడరోడ్డు, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరణ చేసే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్‌బీఐ స్టాఫ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నీలా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్(యూఎఫ్‌బీయూ) కేంద్ర కమిటీ పిలుపుమేరకు చేపట్టిన సమ్మెలో భాగంగా మంగళవారం సూర్యాపేటలోని ఎస్‌బీఐ రీజినల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి, అన్ని విభాగాల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలన్నారు. రుణ ఎగవేతదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు. జీఎస్టీ పేరిట ఖాతాదారులపై సర్వీస్ ఛార్జీలను పెంచవద్దన్నారు. సమ్మెకు ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి దంతాల రాంబాబు, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరి రావు, పి. పెంటయ్య సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో యూఎఫ్‌బీయూ నాయకులు రామకృష్ణ, ఎన్. రమేష్, దేవా, లక్ష్మి, ప్రవీణ్, లింగయ్య, భద్రి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమించారంటూ ధర్నా




తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మొగలాయికోట గ్రామస్థులు

అనంతగిరి గ్రామీణం న్యూస్‌టుడే: ప్రభుత్వ వ్యవసాయ భూములను అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మొగలాయికోటకు చెందిన రైతులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామంలో సర్వే నెంబర్ 245 తెల్లగుట్టకు చెందిన సుమారు 46 ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన కొంతమంది బడా రైతులు కబ్జా చేశారని ఆరోపించారు. రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరుతూ వినతి పత్రాన్ని తహసీల్దార్ అరుణారెడ్డికి అందించారు. కార్యక్రమంలో సింగారెడ్డి వెంకట్‌రెడ్డి, పల్ల రంగయ్య, పాపయ్య, శ్రీమన్నారాయణరెడ్డి, జైపాల్‌రెడ్డి, నర్సింహారావు, వినోద్, దేవాదానం, గ్రామ రైతులు పాల్గొన్నారు.

అజ్మాపురంలో అనిశా విచారణ

అజ్మాపురం(పెద్దఅడిశర్లపల్లి), న్యూస్‌టుడే: ఆదాయానికి మించి ఆస్తుల కేసులో విచాణనెదుర్కొంటున్న హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ సబ్‌రిజిస్ట్రార్ తుమ్మలపల్లి వెంకటరమేష్ చంద్రారెడ్డి స్వగ్రామం నల్గొండ జిల్లా పెద్దశడిశర్లపల్లి(పీఏపల్లి) మండలం అజ్మాపురంలో అవినీతి నిరోధక శాఖ (అనిశా) అధికారులు మంగళవారం క్షేత్రస్థాయి విచారణ నిర్వహించారు. అనిశా హైదరాబాద్ రేంజ్ ఇన్‌స్పెక్టర్ ఎం.రాజేష్ దేవరకొండ, కొండమల్లేపల్లి వ్యవసాయాధికారులు మున్నికృష్ణ, విజయ్‌రెడ్డిలతో కలిసి వెంకటరమేష్ చంద్రారెడ్డి సమక్షంలో ఆయన వ్యవసాయ భూములను పరిశీలించారు. ఆయనకున్న 16 ఎకరాల్లో సాగైన పంటలపై వచ్చిన ఆదాయ వివరాలు సేకరించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వెంకటరమేష్ చంద్రారెడ్డి, ఈయన భూమిని కౌలుకు తీసుకున్న రైతుల నుంచి వాంగ్మూలాలు తీసుకున్నారు. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటలవరకు విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఎం.రాజేష్ మాట్లాడుతూ... అక్రమాస్తుల కేసు విచారణలో భాగంగా వ్యసాయాధికారులతో పంట వ్యయాన్ని అంచనా వేశామని, ఇందుకు సంబంధిత నివేదిక ఉన్నతాధికారులకు అందిస్తామని తెలిపారు. విచారణలో స్థానిక వీఆర్వో. హుస్సేన్, ఏసీబీ సిబ్బంది ఖయ్యుమ్‌ఖాన్, వలి తదితరులు ఉన్నారు.



పెద్దఅడిశర్లపల్లి మండలం అజ్మాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ నిర్వహిస్తున్న అనిశా అధికారులు

ప్రభుత్వ పాఠశాలల సమగ్రాభివృద్ధికి కృషి

మంత్రి సతీమణి సునీత

పెన్‌పహాడ్, న్యూస్‌టుడే: పేద విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను సమగ్రంగా అభివృద్ధి చేస్తోందని విద్యుత్తు, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత అన్నారు. మంత్రి మాతృమూర్తి సావిత్రమ్మ పేరున స్థాపించిన ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని చీదెళ్ల, లింగాల, భక్తళాపురం, చెట్లముకుందాపురం, గాజులమొల్కాపురం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రాత పుస్తకాలు, కాటన్ సంచులను స్వచ్ఛందంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు తగిన చేతనందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ సీఈవో వీరయ్య, సర్పంచులు మిర్యాల వెంకటేశ్వర్లు, బాదె ఈశ్వరమ్మ, జూకూరి మలయావతి, మార్కెట్ డైరెక్టర్ వెన్న సీతారాంరెడ్డి, బాదె దర్మయ్య, గార్లపాటి స్వర్ణ, ప్రధానోపాధ్యాయులు సీహెచ్.రాములు తదితరులు పాల్గొన్నారు.



చీదెళ్ల పాఠశాలలో విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేస్తున్న మంత్రి సతీమణి సునీత

ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతి



గడ్డమీది వీరమ్మ మృతదేహం

దిర్శించర్ల (నేరేడుచర్ల) న్యూస్‌టుడే: దిర్శించర్లలో మంగళవారం సొంత పొలంలో మంచినీరు తాగేందుకు బావివద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు జారిపడి గడ్డమీది వీరమ్మ(44) అనే మహిళ మృతి చెందినట్లు ఎస్సై కె. నరేష్ తెలిపారు. పొలంలో నారు పీకడానికి వెళ్లిన మహిళ మధ్యాహ్న సమయంలో బావి వద్దకు వెళ్లిన సమయంలో ఈప్రమాదం జరిగిందన్నారు. వీరమ్మ కుమారుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

మున్సిపల్ కమిషనర్‌కు జైలు శిక్ష అంటూ ప్రచారం

మిర్యాలగూడ లీగల్, న్యూస్‌టుడే: మిర్యాలగూడ పురపాలిక కమిషనర్ సత్యబాబుకు పదిరోజుల జైలు, రూ. 2వేల జరిమానా హైకోర్టు విధించిందంటూ పట్టణంలో మంగళవారం జోరుగా ప్రచారం సాగింది. పురపాలిక కమిషనర్‌కు జైలు శిక్ష పడిందనే విషయం కొన్ని ప్రసార మాధ్యమాల్లో ప్రసారం కావటంతో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై కమిషనర్ సత్యబాబును 'న్యూస్‌టుడే' సంప్రదించగా తనకు కోర్టు నుంచి ఎలాంటి ఉత్తర్వులు అందలేదని తెలిపారు. స్థానిక సాగర్‌రోడ్డుపై ఉన్న ఓ బహుళ అంతస్థుల భవనం యజమాని పురపాలిక కమిషనర్‌పై కోర్టును ఆశ్రయించగా ఈమేరకు తీర్పు వెలువరించినట్లు సమాచారం. బహుళ అంతస్థుల భవనానికి పుర అధికారులు 2014 నుంచి ఆస్తి పన్ను విధిస్తూ నోటీసులు పంపారు. నిర్మాణం పూర్తి కాకముందు పన్నులు ఎక్కువగా విధించారని ఆరోపిస్తూ భవన యజమాని హైకోర్టును ఆశ్రయించారు. అతని నుంచి వసూళ్లు చేపట్టవద్దని, కోర్టు తుది ఆదేశాలు ఇచ్చేవరకు వేచిఉండాలని కోర్టు ఆదేశించింది. కోర్టులో విచారణ జరుగుతున్న సమయంలో పురపాలిక అధికారులు మార్చి లో ఆస్తి పన్ను వసూళ్లకు ఆ భవనంలోని దుకాణాలను, అందులోని సామగ్రిని సీజ్ చేశారు. దీనిపై భవన యజమాని కమిషనర్‌పై కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో పురపాలక కమిషనర్ సత్యబాబుకు శిక్ష విధించారని ప్రచారం జరిగింది.


చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	86–00	87–00
రిటైల్	101–00	102–00
డ్రెస్డ్	141–00	148–00
స్కిన్‌లెస్	167–00	173–00

నిరుపేద దళిత వ్యవసాయ ఆధారిత కుటుంబాల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు ఎకరాల భూ పంపిణీ పథకాన్ని నిర్లక్ష్యం నీడ వెంటాడుతోంది. ఈ పథకం కింద లబ్ధిదారులుగా ఎంపికైన వారిలో కొందరికి పట్టాలిచ్చారు... కానీ, పంపిణీ చేయలేదు. మరి కొంత మందిని ఎంపిక చేసినా వారికి పట్టా, భూమి ఏదీ అందలేదు. దీంతో వారంతా అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.

కలెక్టరేట్ (నల్గొండ), న్యూస్‌టుడే

పల్లిపహాడ్‌లో మామిడి శ్రీనుకు ఇచ్చిన బంజరుభూమిలో ముళ్ల చెట్లు, రాళ్లు



పట్టాలో భూమి.. క్షేత్రంలో కనిపించదేమి

ముందుకు సాగని మూడెకరాల భూమి పంపిణీ | తహసీల్దార్ల నివేదికలో జాప్యం | నిరీక్షిస్తున్న లబ్ధిదారులు

భూమి కొనుగోలులో నిర్లక్ష్యం

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 2017-18 సంవత్సరంలో భూ పంపిణీ చేసేందుకు 394 ఎకరాల భూమిని కొనుగోలు చేసేందుకు సిద్ధం చేశారు. నల్గొండ జిల్లాలో 196.14 ఎకరాలు, సూర్యాపేటలో 78.94 ఎకరాలు, యాదాద్రి భువనగిరిలో 101.18 ఎకరాల భూమిని కొనుగోలు చేసేందుకు నిర్ణయించారు. సంబంధిత భూమిని పట్టాదారులు ప్రభుత్వానికి విక్రయించేందుకు సమ్మతించారు. వీటికి సంబంధించి నివేదికలను పంపించాలని ఉన్నతాధికారులు తహసీల్దార్లను ఆదేశించారు. వారి నుంచి నివేదికలు అందిన తర్వాత అందులో వ్యవసాయ యోగ్యమైన భూములను మాత్రమే సంయుక్త కొనుగోలు కమిటీ పరిశీలించి ధరను నిర్ణయించిన అనంతరం కొనుగోలు చేసి పంపిణీ చేయనున్నారు. తహసీల్దార్ల నుంచి నివేదికలు ఉన్నతాధికారులకు అందడంలో తీవ్ర జాప్యం ఏర్పడుతుండటంతో భూమి కొనుగోలు ముందుకు సాగడం లేదు.

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 138 ఎకరాలను విక్రయించేందుకు రైతులు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ఆయా భూములను తహసీల్దార్, ఆర్డీవో, వ్యవసాయశాఖ, భూగర్భ జలవనరుల శాఖాధికారులు పరిశీలించి తమ నివేదికలను నివేదించాల్సి ఉంది.

రాళ్లు, రప్పలు ఏం చేసుకోవాలి

గుర్రంపోడు, న్యూస్‌టుడే: గుర్రంపోడు మండలంలోని రెండు గ్రామాల్లో దళితులకు భూములు పంచారు. మరో గ్రామంలో భూమిని కొనుగోలు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు పంపారు. మండలంలోని పల్లిపహాడ్‌లో 15 మందికి 34 ఎకరాలు, చేపూరులో ముగ్గురికి తొమ్మిదెకరాలను అందజేశారు. పల్లిపహాడ్‌లో రెండేళ్లక్రితమే వాటిని కేటాయించగా, చేపూరులో ఈ ఏడాది ముగ్గురికి మూడెకరాల చొప్పున భూములను పంచారు. కానీ, ఎక్కడా ఇప్పటివరకు సేద్యం మొదలు పెట్టకపోవటం గమనార్హం. పల్లిపహాడ్‌లో 34 ఎకరాలు పంపిణీ చేసినది గట్టుకు ఆనుకుని ఉన్న భూమి. అక్కడ భూమి వాలుగా ఉండటమే కాక అందులో రాళ్లు, రప్పలు, బండలు, ముళ్లపొదలు ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేసుకోలేక ఇప్పటికీ భూములు నిరుపయోగంగానే ఉన్నాయి. కొప్పోలులో 17 ఎకరాల భూమిని కొనుగోలు చేసేందుకు అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

ఉమ్మడి జిల్లాలో దళితులకు మూడెకరాల పంపిణీ ఇలా

సంవత్సరం	పంచిన భుమి(ఎకరాల్లో)	వెచ్చించిన ఖర్చు(రూ. కోట్లు)	లబ్ధిదారుల సంఖ్య
2014-15	216.39	5.82	90
2015-16	146.30	3.65	38
2016-17	130.19	5.89	49
2017-18	207	10.51	76

లబ్ధిదారుల గోడు

భూపంపిణీ కోసం ఎదురుచూస్తున్నాం

నర్ర సుమతి, బాధితురాలు, కందగట్ల

ఆత్మకూర్ (ఎస్): మా గ్రామంలో గుర్తించిన బాధితుల్లో నాపేరు ఉంది. అయితే నన్ను లబ్ధిదారురాలుగా గుర్తించారు. మాకు సెంటు భూమిలేదు. మమ్మల్ని కాకుండా వేరేవాళ్లకు భూమిని పంపిణీ చేశారు. ఇప్పటికైనా భూమిని కొనుగోలు చేసి త్వరగా పంపిణీ చేసి ఆదుకోవాలి.

భూమిని బాగు చేసుకునే స్తోమత లేదు

మామిడి శ్రీను, పల్లిపహాడ్

గుర్రంపోడు: మాకు 116 సర్వే నెంబరులో 2.17 ఎకరాల భూమిని రెండేళ్లక్రితం నా భార్య హేమలత పేరిట ఇచ్చారు. కానీ, ఆ భూమిలో బండరాళ్లు, కంపచెట్లు ఉన్నాయి. దానిని బాగుచేసుకునేందుకు నాకు స్తోమతు లేదు. భూమిని అభివృద్ధి చేసుకునేందుకు డబ్బులూ ఇస్తామన్నారు. వాటికోసం రెండేళ్లుగా ఎదురుచూస్తున్నాం. అవి రాగానే కంపచెట్లు తొలగించి పత్తి పైరు సాగుచేద్దామనుకున్నా.

బోరు వేస్తే వరిసాగు చేస్తాం

దామెర కృష్ణయ్య, లబ్ధిదారుడు, గుండ్రపల్లి

చండూరు: ప్రభుత్వం ఇచ్చిన భూములు బాగానే ఉన్నాయి. ప్రస్తుతం పత్తి సాగు చేస్తున్నాం. బోర్లు వేస్తే వరి పంటతో పాటు ఇతర పంటలు వేసుకుంటాం. కూలీలుగా ఉన్న మేము రైతులుగా మారటం ఆనందంగా ఉంది. కానీ, పెట్టుబడులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొంత కాలం వరకు నిర్వహణ ఖర్చులు ప్రభుత్వమే ఇచ్చి ఆదుకుంటే బాగుంటుంది.

'ధరా'ఘాతం

అడ్డగూడూరు, న్యూస్‌టుడే: తుంగతుర్తి నియోజకవర్గంలోని అడ్డగూడూరు మండలం గట్టుసింగారంలో 11 మందిని లబ్ధిదారులుగా ఎంపిక చేశారు. వీరిలో 8 మందికి రిజిస్ట్రేషన్‌లు చేశారు. త్వరలో సర్వేయర్ ఆమోదంతో హద్దురాళ్లు పాతి భూమిని అప్పగించనున్నారు. భూమి ధరలు పెరిగాయని పట్టాదారులు విక్రయించటం లేదు. దీంతో మిగతా ముగ్గురు లబ్ధిదారులు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.

30 మందికి తప్పని ఎదురుచూపులు

చండూరు, న్యూస్‌టుడే: మునుగోడు నియోజకవర్గంలో చండూరు మండలం గుండ్రపల్లిలో దళితులకు మూడెకరాల భూ పథకం మొదటి విడుతలో 16 మంది లబ్ధిదారులకు 48 ఎకరాలు పంపిణీ చేశారు. ఇంకా గ్రామంలో 30 మంది అర్హులు భూ పంపిణీ కోసం ఎదురు చూస్తున్నారు. భూ పంపిణీ జరిగిన ఏడాది తర్వాత నిర్వహణ, పరికరాల కింద రూ. 77వేలను ప్రభుత్వం లబ్ధిదారులకు అందించింది. భూముల్లో ప్రభుత్వమే బోర్లు వేయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

లబ్ధి పొందుతున్న దళితులు

దామరచర్ల, న్యూస్‌టుడే: మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ముదిమాణిక్యం గ్రామంలో మూడేళ్ల క్రితం సర్వే నిర్వహించి అర్హులైన వారిని గుర్తించారు. తొలిదశలో 103 ఎకరాలను రైతుల వద్ద నుంచి ప్రభుత్వం ఒక్కో ఎకరాకు రూ. 4.50 లక్షలు చెల్లించి కొనుగోలు చేసి 31 కుటుంబాలకు పంపిణీ చేసింది. ఆ భూముల్లో ఈ ఏడాది లబ్ధిదారులు పత్తిని సాగు చేశారు. గతేడాది ఇదే ధరతో మరో 21 ఎకరాలను కొనుగోలు చేసి ఏడుగురికి పంచారు. ఈ భూమిని సేద్యం చేయాల్సి ఉంది.



ముదిమాణిక్యంలో దళితులకు ఇచ్చిన భూమిలో సాగవుతున్న పత్తిపైరు

సూర్యాపేట జిల్లాలో నత్తనడకన

ఆత్మకూర్(ఎస్): సూర్యాపేట జిల్లాలో దళితులకు మూడెకరాల భూమి పథకం నత్తనడకన ముందుకు సాగుతోంది. 2017-18లో మొత్తం87.30 ఎకరాల భూమిని నాలుగు నియోజకవర్గాల పరిధిలో 31 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సూర్యాపేట నియోజకవర్గంలో ఆత్మకూర్(ఎస్) మండలంలోని కందగట్లలో 2014-15 సంవత్సరంలో 39 మందిని గుర్తించి 11 మంది లబ్ధిదారులకు 31.00 ఎకరాల భూమి పంపిణీ చేశారు.

కోదాడ: మోతె మండలంలోని మామిళ్లగూడెం గ్రామ పంచాయతీ పరిధి కొత్తగూడెంలో 13 మందిని గుర్తించి ఐదుగురికి 15 ఎకరాల పంపిణీ చేశారు. మునగాల మండలం నేలమర్రిలో 36 మంది లబ్ధిదారులను గుర్తించారు. వీరికి 55.30 ఎకరాలు పంపిణీ చేసేందుకు అన్ని దస్త్రాలు సిద్ధంం చేశారు.

హుజూర్‌నగర్: పాలకవీడు మండలం గుండ్లపహాడ్ గ్రామ పంచాయతీ పరిధి రాఘవపురంలో ఐదుగురికి గుర్తించి 13.17 ఎకరాల భూమిని పంపిణీ చేయడానికి రంగం సిద్ధం చేశారు.

మెరుగుపడని సౌకర్యాలు

దళితులకు పంపిణీ చేసిన మూడెకరాల భూమిలో కనీస సౌకర్యాలు కల్పించలేదు. కందగట్లలో పంపిణీ చేసిన భూమి సాగుయోగ్యమైనప్పటికీ నీటి సౌకర్యం సమకూర్చలేదు. ఎగుడుదిగుడుగా ఉన్న భూమిని చదును చేయాల్సి ఉంది. మోతె మండలంలోని కొత్తగూడెంలో ఓ లబ్ధిదారుడికి అందించిన భూమి చిట్టడవిని తలపిస్తోంది. నీటి సౌకర్యం ఉన్న చోట విద్యుత్తు వసతి కల్పించాల్సి ఉంది.



కందగట్లలో దళితులకు పంపిణీ చేసిన భూమిలో సాగు చేసిన పత్తి

150 ఎకరాలు పంపిణీ చేశాం

సంజీవరెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్, సూర్యాపేట

సూర్యాపేట జిల్లా ఏర్పడ్డ తర్వాత దళితులకు సుమారు 150 ఎకరాల భూమిని పంపిణీ చేశాం. మరో 138 ఎకరాల వరకు భూమిని అమ్మేందుకు రైతుల నుంచి దరఖాస్తులొచ్చాయి. ఆ భూములు పరిశీలనలో ఉన్నాయి. త్వరలోనే లబ్ధిదారులను గుర్తించి భూపంపిణీని వేగవంతం చేస్తాం.

పట్టాలతోనే సరిపెట్టారు

అదిరాల అలివేలు, ఘడియగౌరారం

ఘడియగౌరారం(చింతపల్లి), న్యూస్‌టుడే: చింతపల్లి మండలంలోని ఘడియగౌరారం గ్రామంలో మూడు సంవత్సరాల క్రితం నాకు మూడు ఎకరాల భూమి ఇచ్చినట్లు భూపట్టా అందించారు. భూమి మాత్రం నేటికీ చూపించ లేదు. భూములు తీసుకున్న వారు సేద్యం చేసుకుంటున్నారు. అధికారుల చుట్టూ తిరుగుతున్న ఫలితం లేకుండా పోయింది.



సాగర్ ఎడమ కాల్వకు కొనసాగుతున్న లైనింగ్ పనులు

నడిగూడెం, న్యూస్‌టుడే: సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని మూడు, నాల్గో ప్యాకెజీల పరిధిలో అసంపూర్తిగా మిగిలిన లైనింగ్ పనులు కొనసాగుతున్నాయి. గత నాలుగేళ్ల నుంచి ఎడమ కాల్వ పరిధిలో మరమ్మతు పనులు చేపడుతున్నారు. దీనికి ఈనెలతో గడువు ముగుస్తుంది. ఎడమ కాల్వ పరిధిలో చాకిరాల, నడిగూడెం, కాగితరామచంద్రాపురం వద్ద అక్కడక్కడ అసంపూర్తిగా ఉన్న లైనింగ్ పనులను గత రెండు రోజులుగా చేపడతున్నారు. చాకిరాల వద్ద ఎడమ కాల్వకు లైనింగ్ చేసే పనులు కొనసాగుతున్నాయి. కాల్వకు ఇరువైపులా 300 మీటర్ల మేరకు లైనింగ్ పనులు చేపట్టాల్సి ఉంది. అక్కడక్కడా ప్యాచ్ వర్కులు పూర్తి చేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు నిధుల మంజూరుతో చేపట్టిన పనులు చివరి దశకు చేరుకున్నాయని, ఈ పనులతో ప్రతిపాదించినవి ఈ ప్యాకెజీల్లో పూర్తయినట్లు డీఈ అక్బర్ భాష తెలిపారు. కాల్వల పరిధిలో లైనింగ్, కాంక్రీటు పనులు, కాల్వ కట్టల పటిష్టం, మరమ్మతులు చేయాల్సిన ప్రదేశాలను గుర్తించి, ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. గుర్తించిన పనులకు నిధులు మంజూరైతే తదుపరి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కాల్వల పరిధిలో చేపట్టాల్సిన పనులపై సర్వే చేసి పనులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లా పరిధిలో గుర్తించిన పనులు పూర్తయినట్లు తెలిపారు. ఎడమ కాల్వ ప్రారంభంలో కొన్ని ప్యాకెజీల్లో పనులు చేపట్టేందుకు మరో ఆరు నెలల వరకు గడువు పొడిగించినట్లు వివరించారు.



ఆర్కే మేజర్ వద్ద చేపడతున్న లైనింగ్

హుజూర్‌నగర్

ఎస్సీ కార్పొరేషన్ రుణాలు అందించాలి

మేళ్లచెరువు, న్యూస్‌టుడే: ఎస్సీ కార్పొరేషన్ రుణాలను అర్హులకు వెంటనే అందించాలని తెరాస నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కరుణాకర్ అధికారులను కోరారు. మంగళవారం ఎంపీడీవో శివకుమార్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. నియోజకవర్గంలో రుణాల పంపిణీ ప్రక్రియను వెంటనే చేపట్టి అర్హులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సత్యం, పాండు, కాశయ్య, సైదా పాల్గొన్నారు.

అదనపు గదులు మంజూరు చేయాలి

గానుగబండ(గరిడేపల్లి), న్యూస్‌టుడే: గానుగబండ ఉన్నత పాఠశాలకు అదనపు గదులు మంజూరుచేయాలని కోరుతూ ఆర్‌వీఎస్‌పీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం డీఈవోకు వినతిపత్రం అందించారు. ఐదు తరగతులు ఉన్నా కేవలం ఒక్క గదిలోనే బోధన సాగుతుందని వారు పేర్కొన్నారు. గడ్డిపల్లి ఉన్నత పాఠశాలకు ప్రహరీ ఏర్పాటుకు నిధులు మంజూరుచేయాలని వినతి పత్రంలో విన్నవించారు.

సంక్షిప్త వార్తలు

గరిడేపల్లి, న్యూస్‌టుడే: బీసీ సంఘాలకు రాష్ట్రంలో స్థలం కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వహణ కార్యదర్శి గుండు రాంబాబు కోరారు. 112 కులాలు ఉన్న బీసీలకు రెడ్డి, బ్రాహ్మణ సంఘాలకు కేటాయించినట్లుగానే స్థలం ఇవ్వాలని మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఇందుకు మాదిగలంతా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని టీఎం జేఏసీ జిల్లా అధ్యక్షుడు కె.గోవిందరావు సూచించారు. మంగళవారం జరిగిన మండల సమావేశంలో మాట్లాడుతూ జాతీయ గణాంకాల ప్రకారం 18 శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. సమావేశంలో ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంద్రబాబు, రాంసైదులు, నర్సయ్య, యర్రయ్య, వినోద్, ప్రభాకర్, వీరస్వామి, జానీకుమార్, సందీప్,నరహరి తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి, న్యూస్‌టుడే: మండలంలో 500 మంది ఓటర్లు కంటే ఎక్కువ ఉన్న ఆవాసాలను గ్రామపంచాయతీలుగా మార్చాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తండాలతోపాటు జనాభా ఓటర్లు 500 కంటే ఎక్కువగా ఉన్న వాటన్నింటిని గ్రామపంచాయతీలుగా ప్రకటించే ప్రక్రియ చేపట్టాలని మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

గరిడేపల్లి, న్యూస్‌టుడే: పేదలకు దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి పథకం ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందని విద్యుత్ ఏఈ పందిరి శ్రీనివాస్ మంగళవారం అన్నారు.

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ కళాశాల ఎఫ్ఏసీ ప్రిన్సిపల్‌గా రేసాల శ్రీనివాస్‌ను నియమిస్తూ వరంగల్ ఈఆర్‌జేడీ ఉత్తర్వులను జారీ చేశారు. ప్రిన్సిపల్‌గా బాధ్యతలు తీసుకున్న శ్రీనివాస్‌ను విశ్రాంత డీఈవో ప్రకాశ్‌బాబు, అధ్యాపకులు అభినందించారు.

బూరుగడ్డ(హుజూర్‌నగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ క్లబ్ సహకారం ఎల్లవేళల ఉంటుందని క్లబ్ వ్యవస్థాపకుడు హైదరాబాద్‌లో ఎన్జిగా విధులు నిర్వహిస్తున్న షేక్ లాల్‌మదార్ అన్నారు. మంగళవారం బూరుగడ్డ గ్రామంలో జరిగిన యూత్‌క్లబ్ సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా లాల్‌మదార్ కుటుంబ సభ్యులతో కలిసి రూ.30 వేల విలువ గల ఎల్ఈడీ బల్బులను గ్రామ సర్పంచి రాధిక దేశ్‌ముఖ్‌కు అందజేశారు. కార్యక్రమంలో అరుణ్‌కుమార్, యరగాని గోవింద, సురభి రమేష్, కాసాని గోపాలం, గువ్వల వీరయ్య, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: ట్రాక్టర్ డ్రైవర్లకు బీమా సదుపాయం కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు కోరారు. మంగళవారం రామాపురం, సోమారం గ్రామాల ట్రాక్టర్ డ్రైవర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బి. సైదులు, బి. జోజి. డి. సైదులు, మరియన్న, నర్సయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మీరూ స్పందించండి..

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, సంబంధిత వివరాలు క్లుప్తంగా రాసి వాట్సాప్ ద్వారా మాకు పంపించండి.

వాట్సాప్ సెల్ నెంబర్లు:

హుజూర్‌నగర్: 96030 18889; నేరేడుచర్ల: 80085 74435
మేళ్లచెరువు: 97018 21971
మఠంపల్లి: 80085 74420; గరిడేపల్లి: 80085 74395
హుజూర్‌నగర్ గ్రామీణం: 80085 66100

గుంతలమయంగా రహదారి



సమస్య: బక్కమంతులగూడెం లోని బీటీ రహదారిపై పెద్ద గుంతలు పడి వాహన చోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులు చేయించి స్థానికుల ఇబ్బందులు తొలగించాలి.

పంపినవారు: సాయిరాం, బక్కమంతులగూడెం

సమాధానం: నిధులు మంజూరు కాగానే గుంతలను పూడ్చి గ్రామస్థుల ఇబ్బందులను తొలగిస్తాం.**-యుగంధర రాజు, పీఆర్ జేఈ**

సేకరణ: మఠంపల్లి, న్యూస్‌టుడే

బురదమయంగా సీసీ రోడ్డు



సమస్య: శ్రీనివాసపురం గ్రామంలోని ప్రధాన వీధిలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డుపై చిన్నపాటి వర్షం వచ్చినా నీరు నిలిచి బురద మయంగా మారుతుంది. దీంతో ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలంటే ఇబ్బందికరంగా మారింది. అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు ఇరువైపుల ఉన్న మట్టిని తొలగించి రోడ్డుపై నీరు నిల్వకుండా చేయాలి.

పంపిన వారు: ఫ్రెండ్స్‌యూత్, శ్రీనివాసపురం

సమాధానం: సీసీ రోడ్డుపై నిలిచిన నీటిని వెంటనే తొలగించి బురద లేకుండా చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

-శ్రీవిద్య, కార్యదర్శి శ్రీనివాసపురం

సేకరణ: హుజూర్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే

ప్రమాదకరంగా గుంత



సమస్య: పట్టణంలో ప్రధాన రోడ్డుపై చాలా ప్రాంతాల్లో గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా ఉన్నాయి. రామకృష్ణ హోటల్ ఎదురుగా ఏర్పడిన గుంతలో వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు ఆ గుంతలో పడిపోతున్నారు. అధికారులు వెంటనే ప్రధాన రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చాలి.

పంపిన వారు: శ్రీనివాస్, హుజూర్‌నగర్

సమాధానం: ప్రమాదకరంగా ఉన్న వాటిని మా సిబ్బందితో పూడ్చివేయిస్తున్నాము. త్వరలో అన్ని గుంతలను పూడ్చివేయిస్తాం.**- రాజశేఖర్, ఏఈ ఆర్అండ్‌బీ**

సేకరణ: హుజూర్‌నగర్, న్యూస్‌టుడే

విద్యుత్తు స్తంభం పై వరకు పాకిన పిచ్చిమొక్కలు



సమస్య: నేరేడుచర్ల మండల కేంద్రంలో టౌన్‌హాల్ విద్యుత్తు స్తంభంపై వరకు పిచ్చి మొక్కలు పెరిగినా ట్రాన్స్‌కో వారు పట్టించుకోవడం లేదు. విద్యుత్తు అంతరాయాలకు ఇలాంటివి దోహదం చేస్తాయి. ఇప్పటికైనా స్తంభం వద్ద పిచ్చిమొక్కలు తొలగించాలి.

పంపిన వారు:సైదులు, నేరేడుచర్ల

సమాధానం: విద్యుత్తు స్తంభం వద్ద వెంటనే పిచ్చిమొక్కలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.

-మోషయ్య, లైన్‌మెన్, నేరేడుచర్ల

సేకరణ: నేరేడుచర్ల, న్యూస్‌టుడే

పంటల అధిక దిగుబడికి జీవన ఎరువులు



జీవన ఎరువులను కలిపే విధానం వివరిస్తున్న విద్యార్థినులు

ఎల్బీనగర్(గరిడేపల్లి), న్యూస్‌టుడే: పంటలు అధిక దిగుబడి సాధించాలంటే జీవన ఎరువులు ఎంతో శ్రేష్ఠమైనవని సికింద్రాబాద్ లయోలా కళాశాలలో అగ్రికల్చర్ బీఎస్సీ విద్యార్థినులు సూచించారు. మంగళవారం ఎల్బీనగర్‌లోని పొలాల్లో రైతులను కలిసి జీవన ఎరువుల ప్రాముఖ్యత, నీటి నారుకు జీవన ఎరువులు ఎలా వేయడం తదితర అంశాలపై గ్రామరైతులకు కలిసి వివరించారు. రైతులు అధిక మొత్తంలో రసాయనిక ఎరువులు వాడుతున్నారని, దీంతో భూసారం తగ్గిపోయి విషతుల్యమైన మట్టి ఉంటుందని ఆవేదన వ్యక్తంచేశారు. జీవన ఎరువుల వాడకం పెంచుతూ పోతే భవిష్యత్ తరాలకు మట్టిపై ఎలాంటి సమస్య ఉండదని పేర్కొన్నారు. శాస్త్రవేత్త బి.లవకుమార్ పర్యవేక్షణలో విద్యార్థినులు గ్రామీణ కృషి అనుభవంలో భాగంగా అవగాహన కల్పించారు.

సీసీ రహదారుల నిర్మాణం



నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడుతున్న సర్పంచి ప్రవంతి

మఠంపల్లి, న్యూస్‌టుడే: సాగర్ సిమెంట్స్ సహకారంతో మఠంపల్లిలో సుమారు రూ.23లక్షలతో నిర్మించనున్న నాలుగు సిమెంట్ రహదారుల పనులను మంగళవారం సర్పంచి ఆదూరి ప్రవంతి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కర్మాగారం యజమాన్యం గ్రామంలోని నాలుగు ప్రధాన అంతర్గత రహదారులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి వివిధ రూపాల్లో సహకారాన్నందిస్తున్న పరిశ్రమ ఎండీ సమ్మిడి వీరారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు గోపు రాజారెడ్డి, కర్మాగారం డీజీఎం భాస్కర్‌రెడ్డి, పర్యవేక్షకుడు వెంకటరెడ్డి, ఉప సర్పంచి బాలగురవయ్య, జానీబాషా, ఎం.బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

(నిన్నటి ధరలు)
కిలో ఒక్కంటికి రూ.లలో

హుజూర్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: టమాట: 40, దోసకాయ: 30, దొండకాయ: 30, బెండకాయ: 30, కాకరకాయ: 40, గోకరకాయ: 40, బీరకాయ: 40, వంకాయ: 30, ఆలుగడ్డ: 30, చామగడ్డ: 40, క్యాబేజి: 30, కీరా: 40, క్యారెట్: 60, బీట్‌రూట్: 40, క్యాప్సికం: 60, పచ్చిమిర్చి: 60.

నేరేడుచర్ల : ఆలుగడ్డ 20, పచ్చిమిర్చి 40, వంకాయ 40, బెండకాయ 30, దోసకాయ 20, టమాట 50, చామగడ్డ 40, గోకరకాయ 30, పొట్లకాయ 30, బీరకాయ 40, కాకరకాయ 40, క్యాబేజి 30, దొండకాయ 30, కీర 30, చిక్కుళ్లు 40, బీట్‌రూట్ 40, మునగ 60, క్యాప్సికం 60, క్యారెట్ 60.

సినిమాలు

హుజూర్‌నగర్: **శ్రీనివాస:** జయ జానకి నాయక, **సాయిబాబా:** నేనే రాజు నేనే మంత్రి, **నేరేడుచర్ల: వెంకట్రామా:** నేనే రాజు నేనే మంత్రి

పునరావాస పథకంతో లబ్ధి పొందాలి



కిరాణా దుకాణాన్ని ప్రారంభిస్తున్న ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: గుడుంబా నివారణలో భాగంగా కల్పించిన పునరావాస పథకంలో స్వయం ఉపాధికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, దానిని సక్రమంగా వినియోగించుకొని లబ్ధి పొందాలని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ కోరారు. మంగళవారం నేరేడుచర్లలో ఈ పథకం కింద రెండు కిరాణా దుకాణాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె. నాగపద్మజ, ఎంపీటీసీ సభ్యుడు బచ్చలకూరి ప్రకాష్, సర్పంచి సపావత్ శ్రీనునాయక్, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్‌ఖాన్, ఎక్సైజ్ ఎస్సై వెంకటేశ్వర్లు, మండల పరిషత్ సూపరింటెండెంట్ ఎంవీజీకే మూర్తి, లబ్ధిదారులు సైదమ్మ, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ

వెల్లండ(గరిడేపల్లి), న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న సామాహిక సెలవు పెట్టాలని కోరుతూ చేపట్టిన ప్రచార గోడపత్రికను టీఎస్‌సీపీఎస్ఈఏ విడుదల చేసింది. మంగళవారం వెల్లండ, తాళ్లమల్కాపురం పాఠశాలల్లో సెలవుపై ప్రచారం నిర్వహించారు. మండలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు సెలవుతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఒరుగంటి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి మోతాలాల్, వెంకటేశ్వర్లు, రవీందర్, కేవీ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్

బ్యాంకుల సమ్మెకు సీఐటీయూ మద్దతు

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కరపత్రాలను పంచి ప్రచారం చేశారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను సామాన్యులు, మధ్య తరగతి ప్రజల పొదుపునకు రక్షణగా ఉన్న బ్యాంకులను నిర్వీర్యం చేసి ప్రైవేటీకరణ వైపు అడుగులు వేయడం వల్ల ప్రజల సొమ్ముకు భద్రత లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి శీతల రోషపతి, ఎల్క సోమయ్య, నరసింహారావు, దుర్గారావు, శ్రీను, పర్వతాలు పాల్గొన్నారు.

టీకాతో వ్యాధులు దూరం

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: తట్టు, రుబెల్లా లాంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి పిల్లలను రక్షించుకునేందుకు తట్టు, రుబెల్లా టీకాలను వేయించాలని మండల వైద్యాధికారిణి కల్పనదుర్గ అన్నారు. గోవిందాపురం, ఎండీఆర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలుర) పాఠశాలలలో టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వ్యాధుల నివారణకు 9 నెలల వయస్సు నుంచి 15ఏళ్ల పిల్లలందరికీ టీకాలు వేయించుకునేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జాన్ పాషా, ప్రమీల, పార్వతి, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, మేరెడ్డి దామోదర్‌రెడ్డి, శ్రీనివాసన్, కౌన్సిలర్లు మీసాల కిరణ్, జడ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉపాధి హామీ సామాజిక తనిఖీపై ప్రజా వేదిక

హుజూర్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో 01.06.2016 నుంచి 30.06.2017 వరకు ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులకు సంబంధించిన పదో విడత సామాజిక తనిఖీపై బుధవారం ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. మండలంలోని తొమ్మిది గ్రామ పంచాయతీల్లో 186 పనులకు గాను ఖర్చు చేసిన రూ.2.23కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 10 నుంచి 22 వరకు నిర్వహించిన పనులు, కూలీలకు చెల్లించిన వేతనాలు, ఖర్చు చేసిన నిధులపై అన్ని గ్రామాల్లో సామాజిక తనిఖీలు జరిపినట్లు తెలిపారు. ప్రజా వేదిక ఉదయం 10 గంటలకు జరుగుతుందని, అధికారుల, ప్రజాప్రతినిధులు, కూలీలు సకాలంలో హాజరు కావాలన్నారు.

గోడపత్రికల ఆవిష్కరణ

పాలకవీడు గ్రామీణం, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 1న సామూహిక సెలవు దినంగా ప్రకటించినట్లు సీపీఎస్ ఉద్యోగుల సంఘం పాలకవీడు మండల అధ్యక్షుడు షేక్ యూసుఫ్ తెలిపారు. మంగళవారం ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కలిసి సామూహిక సెలవు దినం గోడపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మచ్చ రఘు, అనీస్ ఖాతూన్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు కొణతం వెంకటరెడ్డి, శేఖర్, యూటీఎఫ్ మండల నాయకులు సాంబయ్య, శ్రీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను మంగళవారం హుజూర్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక టౌన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెగాఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఆవుల సైదేశ్వరరావు, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మండవ శ్రీనివాస్‌గౌడ్‌లు హాజరయ్యారు. అనంతరం కేక్‌కోసి అభిమానులకు పంచారు. కార్యక్రమంలో ఎసీఎఫ్ నాయకులు జి.సైదులు, శీలం నాగరాజు, షేక్ హస్సన్‌మియా, తన్నీరు మల్లిఖార్జున్, అమర్‌నాధ్‌రెడ్డి, ధనుంజయనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: సేవా కార్యక్రమాల్లో చిరంజీవి అభిమానులు ముందుండాలని మెగా ఫ్యాన్స్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏవీరావు కోరారు. మంగళవారం నేరేడుచర్లలో చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కోశారు. ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెగాఫ్యాన్స్ నియోజకవర్గ నాయకుడు నూకల సందీప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, ఎస్.కె ఖలీం, నరేష్, సతీష్, పవన్, కోటేశ్వరరావు, మనోజ్, హరీష్, శ్రీను, హుస్సేన్, రాకేష్, నాగరాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

గోపాలపురం(హుజూర్‌నగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: గోపాలపురం గ్రామంలోని శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో సినీ నటుడు చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకొని ఆయన అభిమాన సంఘం నాయకులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీఎఫ్ నాయకులు బి సైదులు యాదవ్, షేక్ హసన్‌మియా, శీలం నాగరాజు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మండవ శ్రీనివాస్‌గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవుల సైదేశ్వరరావు, పాల్గొన్నారు.

పాఠశాలల్లో తొలగని సమస్యలు


పట్టించుకోని అధికారులు

తీరని వంట గదుల సమస్య


సోమారం జడ్పీహెచ్‌ఎస్‌లో పూర్తికాని పాఠశాల భవనం

నేరేడుచర్ల, న్యూస్‌టుడే:

ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు తొలగక విద్యార్థులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. నియోజకవర్గంలో జడ్పీ హెచ్‌ఎస్‌లలో చాలా చోట్ల గదుల కొరత ఉన్నప్పటికీ భవనాల నిర్మాణం మాత్రం చేపట్టడం లేదు. కొన్ని చోట్ల శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాల్లో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ చదువుకోవాల్సిన దుస్థితి. శిక్షకులు లేకపోవడంతో కంప్యూటర్ విద్య మిథ్యగా మారింది. చాలా చోట్ల వంటగదులు కూడా సరిగా లేక పోవడంతో చెట్ల కిందే వంటలు చేస్తున్న పరిస్థితులు ఉన్నాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో ఏళ్ల తరబడి సమస్యలు అలాగే ఉంటున్నాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో కొన్ని చోట్ల అటెండర్లు కూడా లేరంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కొన్ని పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది ఊసే లేదు. వ్యాయామ ఉపాధ్యాయులు కూడా కొన్ని చోట్ల లేరు.


శిక్షకులు లేక వృథాగా మారిన కంప్యూటర్లు

భవనాల సమస్య తీరేదెన్నడో...

సోమారం జడ్పీహెచ్‌ఎస్‌లో గుత్తేదారు ఏళ్ల తరబడి భవన నిర్మాణం కొనసాగిస్తున్నారు. ఇక్కడ ఎంతకూ పనులు పూర్తి కావడం లేదు. దీంతో రేకుల షెడ్డులో విద్యాబోధన జరుపుతున్నారు. దిర్శించర్ల జడ్పీహెచ్‌ఎస్‌లో భవనాలు శిథిలావస్థలో ఉండి కురుస్తున్నా పట్టించుకొనే పరిస్థితి లేదు. పెంచికల్‌దిన్న, హుజూర్‌నగర్, జాన్‌పహాడ్, మేడారం జడ్పీహెచ్‌ఎస్‌లలో తరగతి గదుల కొరత ఉంది. పలుచోట్ల పాఠశాలలకు పూర్తిస్థాయిలో ప్రహరీలు కూడా లేవు.

కంప్యూటర్ శిక్షకులేరి

నియోజకవర్గంలో పలుచోట్ల ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ విద్యకు అవకాశాలున్నప్పటికీ శిక్షకులు లేకపోవడంతో అలంకార ప్రాయంగా మారాయి. కొన్ని చోట్ల కంప్యూటర్లు పనిచేసే స్థితిలో ఉండగా మరికొన్ని చోట్ల మరమ్మతులు చేయించాల్సి ఉంది.


సోమారం ప్రాథమిక పాఠశాలకు వంట గదిలేక చెట్లకింద వంటలు చేస్తున్న దృశ్యం

వంటగదుల సమస్య

సోమారం ప్రాథమిక పాఠశాలలో వంటగది లేక చెట్ల కిందే వంటలు నిర్వహిస్తున్నారు. ఉపాధిహామీ పథకం కింద వంట గదుల నిర్మాణానికి చర్యలు చేపట్టినా పనులు ముందుకు సాగడం లేదు. దీంతో మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ఇబ్బందులు తప్పడం లేదు.

పాఠశాలల్లో సమస్యలు పరిష్కరిస్తాం:

– దశరథనాయక్, ఎంఈవో, నేరేడుచర్ల.

పాఠశాలల్లో సమస్యల పరిష్కారంపై దృష్టి పెడుతున్నాం. కంప్యూటర్ విద్య నిర్వహణకు సంబంధించి ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారు. వంట గదుల పనులు మొదలు పెట్టించేందుకు చర్యలు తీసుకుంటాం. భవనాలకు సంబంధించి నిధులు మంజూరు కావాల్సి ఉంది.

మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి



ధర్నా చేస్తున్న విద్యార్థులు, సంఘం నాయకులు

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం రెండేళ్లయినా అమలుకు నోచుకోలేదని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.భిక్షం అన్నారు. మంగళవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో భిక్షం మాట్లాడుతూ చాలా మంది పేద విద్యార్థులు ఖాళీ కడుపులతోనే మధ్యాహ్నం తరగతులకు హాజరవుతున్న పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శివాజి, చందర్‌రావు, కోటేశ్, సంతోష్, జానీ, అశోక్, వంశీ పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే వినియోగించాలి

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: వినాయక చవితికి మట్టి విగ్రహాలనే వినియోగించాలని తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు కోరారు. మంగళవారం కార్యాలయంలో నిర్వహించిన డీలర్ల సమావేశంలో మాట్లాడారు. అన్ని ప్రాంతాలలో మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకునేలా డీలర్లు కూడా ప్రచారం చేయాలని కోరారు. ఎవరికి మట్టి విగ్రహాలు కావాలన్నా జనహిత నెంబర్లకు ఫోన్ చేసి చెబితే మన చిరునామాకు పంపిస్తారన్నారు. అనంతరం తహసిల్దార్ చంద్రశేఖర్‌రావును డీలర్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటరమణ, ఆర్ఐ నర్సయ్య, సూర్యనారాయణ, విజయకుమారి, పోటు నాగేశ్వరరావు, పాష, ధనమూర్తి, చంద్రకళ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్ చంద్రశేఖర్‌రావును సన్మానిస్తున్న డీలర్లు

నాటుసారా విక్రయ కేంద్రాలపై దాడులు


పట్టుబడిన మహిళతో ఎక్సైజ్ అధికారులు

హుజూర్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలో ముత్యాలమ్మ జాతర సందర్భంగా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, నల్గొండ, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు పట్టణంలో సారా విక్రయిస్తున్న ప్రాంతాల్లో సోమవారం రాత్రి దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ కె.శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడుల్లో శ్రీనగర్ కాలనీకి చెందిన వల్లపుదాసు నాగమణి వద్ద రెండు లీటర్ల సారాయిని పట్టుకున్నట్లు తెలిపారు. బుధవారం ఆ మహిళను తహసీల్దార్ వద్ద బైంబోవర్ చేశామన్నారు. ఈ మహిళ గతంలో సారాయి అమ్మకాలు చేసేదని, ప్రభుత్వం కల్పించిన పునరావాసానికి అర్హత పొంది ఉందన్నారు. ఒదని అన్నారు. ఆమె నుంచి ప్రభుత్వం అందించిన రూ.లక్షను రికవరీ చేస్తామన్నారు. ఈ మహిళకు సారాయిని సరఫరా చేసిన వ్యక్తిని ఏ2గా కేసు నమోదు చేశామన్నారు. దాడుల్లో ఎస్సైలు శివప్రసాద్, వెంకటేశ్వర్లు, సిబ్బంది అసీఫ అలీ, శ్రీకాంత్, కాలీద్, సాగర్, ఎల్ ఎన్‌రావు, నరేష్, జ్యోతి పాల్గొన్నారు.

నిరసనను జయప్రదం చేయాలి


గోడపత్రికలు విడుదల చేస్తున్న సీపీఎస్ ఉద్యోగులు

మేళ్లచెరువు, న్యూస్‌టుడే: టీఎస్‌సీపీఎస్‌ఈఏ తలపెట్టిన సామూహిక సెలవు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఎస్ ఉద్యోగులు కోరారు. ఇందుకు సంబంధించి 'ఖిలాఫత్ దివస్' పోస్టరును మండల వనరుల కేంద్రం వద్ద మంగళవారం విడుదల చేసిన సందర్భంగా మాట్లాడారు. తమ డిమాండ్ల సాధనకు వచ్చే నెల ఒకటో తేదీన సామూహిక సెలవు పెట్టి కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేయనున్నామన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ, ఎస్టీయూ, యూటీఎఫ్, టీపీటీఎఫ్ సంఘ నాయకులు భాస్కర్‌రెడ్డి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సైదా నాయక్, నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వామ్యమవుతున్న ప్రసార మాధ్యమాలు

మంత్రి జగదీష్‌రెడ్డి

కోదాడ, న్యూస్‌టుడే: సమాజంలో వివిధ ప్రసార మాధ్యమాల పాత్ర రోజురోజుకు పెరుగుతోందని.. అభివృద్ధిలో భాగసామ్యమయ్యాయని రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం కోదాడలో ఎర్నేని టవర్స్‌లో రేడియోగురు 90.4 ఎఫ్‌ఎంను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. గతంలో రేడియోలు మాత్రమే సమాచారం చేరవేసేవని.. ఆనాడు మన పరిసర ప్రాంతాల్లో, రాష్ట్రం, దేశం, అంతర్జాతీయంగా విషయాలు రేడియోల ద్వారానే తెలుకునేవారని తెలిపారు. మధ్యలో కొంతకాలం వాటి ప్రాధాన్యత తగ్గినా ఇటీవల తిరిగి పెరిగిందన్నారు. హైదరాబాద్‌లాంటి నగరాల్లో ప్రయాణిస్తున్నపుడు ఎక్కడ ట్రాఫిక్ ఉన్నదీ, ఎక్కద వర్షంతో ఇబ్బందుల ఏర్పడ్డాయో నిమిషాల్లో సమాచారం చేరవేయడంతో ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఆహ్లాదంతో పాటు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడారు. వ్యవసాయ ప్రాంతమైన కోదాడలో ఏర్పాటు చేసిన రేడియోగురులో రైతులకు అవసరమైన సమాచారం అందజేయాలని సూచించారు. ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి మాట్లాడుతూ నైతిక విలువలు కొరవడుతున్న నేటి సమాజంలో యువతను సన్మార్గంలో నడిపేలా ప్రసారాలు ఉండాలన్నారు. మరచిపోతున్న చరిత్ర కూడా రేడియో ద్వారా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బాదెరాము, వెంకటరెడ్డి, ఛైర్‌పర్సన్ అనిత, మార్కెట్ ఛైర్మన్ శశిధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు, ఎర్నేనిబాబు, ఎంపీపీ నాగేంద్రబాబు, బీసీ కమిషన్ సభ్యుడు జూలూరి గౌరిశంకర్, ఎంవీఎస్ ఫణికుమార్, రమణానాయక్, డాక్టర్ అందెసత్యం తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల అభివృద్ధికి కృషి: మంత్రి



కోదాడలో పీఏసీఎస్ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి, చిత్రంలో డీసీసీబీ ఛైర్మన్ పాండురంగారావు

కోదాడ: సహకార సంఘాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. కోదాడ పీఏసీఎస్‌లో రూ.65 లక్షలతో నిర్మించిన నూతన సహకార భవనంను మంగళవారం మంత్రి ప్రారంభించి మాట్లాడారు. రైతుల కోసం 24 గంటల విద్యుత్తు సరఫరా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. రైతులు పండించిన ధాన్యంకు మద్దతు ధర అందక ఇబ్బందులు పడుతున్నారని.. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పెట్టుబడికి ఎకరాకు రెండు పంటలకు రూ.8వేలు అందించనున్నట్లు తెలిపారు. వచ్చే సంవత్సరం మే 31 నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలను ఇతర దేశాల వారు ఆకర్షితులై అమలు చేసేందుకు ప్రణాళికలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ ముత్తవరపు పాండు రంగారావు మాట్లాడారు. కోదాడ పీఏసీఎస్‌లో ధాన్యం కొనుగోలు చేసి వచ్చిన లాభం రూ.65 లక్షలతో భవనం నిర్మించుకోవడం అభినందనీయం అన్నారు. కోదాడ అభివృద్ధికి మంత్రి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఛైర్‌పర్సన్ వంటిపులి అనిత, మార్కెట్ ఛైర్మన్ కె.శశిధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, డీసీసీబీ డైరెక్టర్లు బాబు, గరిణె, సింగిల్‌విండో ఛైర్మన్ తోటజ్యోతి, కౌన్సిలర్ పారసీతయ్య, మాజీ సర్పంచి ఎర్నేనిబాబు తదితరులు పాల్గొన్నారు.

EENADU CLASSIFIEDS

AUTOMOTIVE

VEHICLES FOR SALE

2015 మోడల్ మహీంద్ర మ్యాక్స్‌మో ప్లస్. పూర్తి కండీషన్‌లో గల వాహనము కోదాడలో అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 77022 05666.

BUSINESS SERVICES

పుట్టగొడుగులు పెంపకం ద్వారా మీ ఇంటి వద్దనే అధిక ఆదాయం సంపాదించండి. ఒక్కరోజు శిక్షణ మీ ఇంటి వద్దకు వచ్చి మేమే కొంటాము. ప్రభు మష్రూమ్స్ ప్రొడక్ట్స్ ✆ 93923 71493

BUSINESS OFFER

శ్రీమారుతి క్యాండిల్స్: మైనపుఒత్తులు మీ ద్వారా తయారు చేయించి Byback తీసుకోబడును. రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 73580 90036, 73973 21499.

పేపర్ ప్లేట్స్ టి కప్స్ గ్లాస్ మీ ఇంటి వద్దనే తయారు చేస్తూ ఆదనంగా సంపాదించండి మిషన్స్ అమ్మకం ముడిసరుకు ఉచిత ట్రాన్స్‌ఫోర్ట్ బైబ్యాక్ అగ్రిమెంట్. పల్లవి పేపర్ ప్లేట్స్. Cell: 81795 38429.

BUILDING & CONSTRUCTION

BOREWELLS

ప్రముఖ జియాలజిస్ట్ వారి ఆధ్వర్యంలో బోరుబావులు చూడబడును. సంప్రII 81869 07124, 94926 36063.

EDUCATION

Inter/ Degree one Sitting Direct 10th B.A, B.Com, M.A, M.Com, B.Tech, M.Tech, MBA, MCA, B.Sc, M.Sc, BBA, BCA, B.Ed, M.Ed, PHD. Contact: 9966028640.

PERSONAL CLASSIFIEDS

LOST

మాళోతు భారతి W/o మాళోతు రవి, కళ్లపల్లి గ్రాII, దామరచర్ల (మంII), నల్లగొండ జిల్లా యొక్క 3335 ఖాతానెం, సర్వేనెం. 430/42/2, 430/37/5 గల పట్టాదారు పాసుపుస్తకం పోయినది. దొరికినవారు సంII 99519 63081.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీదత్తసాయి జ్యోతిష్యాలయం పవిత్ర పుణ్యక్షేత్ర షిర్డిశ్రీదత్తసాయి ఉపాసకులు, హస్తరేఖ ప్రావీణ్యులు దైవజ్ఞ పండిత్ S.R. శర్మ హస్తరేఖ, జన్మపత్రిక, ఫోటోచూసి మీ జీవిత సంపూర్ణ భవిష్యత్తు శాస్త్రోక్తంగా తెల్పబడును. వివాహము, విద్య, ఉద్యోగము, వ్యాపారంలో లాభ, నష్టాలు, ప్రేమ వివాహము, ఆర్థిక ఇబ్బందులు, భార్యభర్తల గొడవలు, సంతానం, శత్రుబాధలు, స్త్రీ/పురుషులు ఏ విధమైన సమస్యలకైన పరిష్కారం చూపగలరు. రెగ్యాస్ రెసిడెన్సీ కాంప్లెక్స్, గ్రౌండ్‌ఫ్లోర్, సాగర్‌రోడ్, మిర్యాలగూడ, టైమ్: 9A.M to 7 P.M. ✆ 8106007528

REAL ESTATE

HOUSE FOR SALE

నల్లగొండలోని మునుగోడు రోడ్ హౌజింగ్‌బోర్డు కాలనీ యందు మెయిన్‌రోడ్‌కు సెకండ్ బిట్‌లో డూప్లెక్స్ హౌజ్ మరియు రెండంతస్తుల భవనం రెండు అమ్మకంనకు కలవు. సంప్రII 79810 26027.

LAND FOR SALE

భూమి అమ్మకము 75 ఎకరముల భూమి అమ్మకమునకు కలదు. చిట్రియాల గ్రామము, చందంపేట మండలము, నల్గొండ జిల్లా సంప్రII 9390801237/ 9133897766

యాదాద్రి జిల్లా నుండి 16kmల దూరంలో మోట కొండూర్ మంIIలో 4 ఎకరాల 7 గుంటల పట్టా భూమి - వ్యవసాయ/ వ్యాపారమునకు అనువైనది. అమ్మబడును. ✆ 9704452516

PLOT FOR SALE

ISO సర్టిఫైడ్ కంపెనీచే పెంచబడుతున్న శ్రీగంధం, మలబారు, వేప చెట్లతో కూడిన ఇండ్ల స్థలాలు ఖమ్మం రోడ్ నందు SRPTకి 10 Km దూరంలో కలవు. 100 చIIగII ప్లాటు 2 లక్షల 70 వేలు. సంప్రII 96186 61003.

JOBS

HYDలో గల ప్రముఖ Ltd కంపెనీలకు హెల్పర్స్, ప్యాకర్స్, సూIIవైజర్స్, B.Sc (కెమిస్ట్రీ), ITI ఆల్‌ట్రేడ్స్ అర్జెంట్‌గా కావలెను. జీ: 10వేలు - 16వేలు, (రూం+ మీల్స్ సౌకర్యం) ✆ 7097042383/ 7330318573

సూర్యాపేటలోని మాయొక్క లేడీస్ గార్మెంట్ షోరూంలో పనిచేయుటకు అనుభవం గల సేల్స్‌గర్ల్స్ వెంటనే కావలెను. జీతం+ కమీషన్ ✆ 9849255499/ 9949705129

TATA Sky Sales promoters & Door- Door Marketing కొరకు సేల్స్‌గర్ల్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & Promoters కావలెను. ✆ 98481 05908.

సాయికిరణ్ మోటార్స్ అపే ఆటోషోరూం, సూర్యాపేట నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రII 98486 96645.

లేబర్ వర్కర్స్ కావలెను. సూర్యాపేటలోని సిమెంటు ఇటుకల కంపెనీలో 2 కుటుంబాలు కావలెను. రోజుకు ఒక్కరికి 400 నుంచి 600 వరకు సంపాదన. సంప్రII సూర్యాపేట. ✆ 85000 80007.

Wanted Lady Teachers to teach UKG to 4th English, Maths & vth to IX Hindi. Cont: Babymoon School, Suryapet. ✆ 98484 33433.

Wanted Lady Teachers to teach Nursery to 5th class work in Suryapet. Contact: 96769 63060.

Mereddy Honda కోదాడ, హుజూర్‌నగర్ నందు పనిచేయుటకు సీనియర్ అకౌంటెంట్, సర్వీస్ సూపర్‌వైజర్ & మెకానిక్స్ కావలెను. ✆ 96186 88177.

వికలాంగులకు మాత్రమే. రండి కోర్సు పూర్తిచేయ్యండి జాబ్‌తో వెళ్ళండి @ Grow Dr.Reddy Foundation Age: 18-35, Qly: Min SSC, @ అమీర్‌పేట్ 7331103924/ 9100385290.

Wanted Cleaning Staff for Hamad International Airport-Doha, Qatar Qly:- Min 10th Age Below 35 Years Last Date:- 31/8/2017 for more details ✆ 7989880705/ 9393133433

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మేళ్ళచెరువులో 8 గంII డ్యూటీకి 7,850/- మట్టపల్లిలో 12 గంII డ్యూటీకి 11,600/- ఫ్రీ రూం, క్యాంటీన్ మీల్స్. ✆ 93469 73791, 80995 93593.

DTP ఆపరేటర్స్. క్రాంతి ప్రింటర్స్, మిర్యాలగూడ నందు ఫొటోషాప్ & పేజిమేకర్స్ DTP ఆపరేటర్స్ కావలెను. మంచి జీతం. మీ బయోడేటాతో సంప్రII 98488 77866.

MARKETING / SALES

JSR గ్రూప్ సన్‌సిటీ యాదగిరిగుట్ట, వరంగల్ హైవేలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్‌లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. Ph: 91217 70203.

J.S.R. గ్రూప్ సన్‌సిటీ యాదగిరిగుట్ట వరంగల్ హైవేలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్‌లీడర్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ కమీషన్+ ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. 7799893899

FACULTY / TEACHERS

Wanted Teachers To Teach Maths, English & Science Upto 4th Class Adavidevulapally, Damaracharla. ✆ 8008000361.

For Advertisement Enquiry
Please Contact to
91770 09937
96528 85838

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మధ్యవర్తిత్వంతో త్వరితగతిన కేసుల పరిష్కారం

కార్యశాలను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.తిరుమలరావు



జ్యోతి వెలిగించి కార్యశాలను ప్రారంభిస్తున్న డి.తిరుమలరావు

నల్గొండ సంక్షేమం, న్యూస్‌టుడే: మధ్యవర్తిత్వ పరిష్కారం రాజీతో కేసులను త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.తిరుమలరావు తెలిపారు. ది ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ అల్టర్‌నేటివ్ డిస్ప్యూట్ రిసొల్యూషన్ రీజనల్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం నల్గొండలోని కలెక్టరేట్ ఉదయాదిత్య భవన్‌లో తెలంగాణ రోడ్డు భవనాలు, ఇరిగేషన్ అండ్ క్యాడ్, పంచాయతీరాజ్ శాఖల ఇంజినీర్లకు మధ్యవర్తిత్వ పరిష్కారం పై నిర్వహించిన రెండు రోజుల కార్యశాలను ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మధ్యవర్తిత్వ పరిష్కారాన్ని చట్టంగా రూపొందించిందని వివరించారు. ఈ చట్టం 2015 అక్టోబరు 23 నుంచి అమలులోకి వచ్చిందని తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యశాలలో మధ్యవర్తిత్వంలోని ప్రాథమిక సూత్రాలపై వివరించారు. ఇటీవల ఆర్బిట్రేషన్ అండ్ కన్సిలియేషన్ చట్టం 2015లో వచ్చిన సవరణలు, ఏడీఆర్ విధానాలతో కలిగే ప్రయోజనాలు, తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామని ఐసీఏడీఆర్ ప్రాంతీయ కేంద్రం ఇన్‌ఛార్జి కార్యదర్శి జేఎల్ఎన్ మూర్తి తెలిపారు. కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ ఎస్ఈ ఎన్.బాలస్వామి, వివిధ శాఖల నుంచి ఇంజినీర్లు పాల్గొన్నారు.

గైర్హాజరు ఉద్యోగులు సెప్టెంబరు 1న హాజరు కావాలి

నల్గొండ లీగల్ న్యూస్‌టుడే : గత కొన్నేళ్లుగా విధులకు గైర్హాజరవుతూ విధి నిర్వహణ పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్న ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తిరుమలరావ్ మంగళవారం తెలిపారు. ఈ మేరకు జిల్లా కోర్టు ముఖ్య పరిపాలనాధికారి బి. రాజగోపాల్ ప్రకటనను విడుదల చేశారు. జిల్లాలో గల కోర్టులలో ఉద్యోగాలు చేస్తున్న సిబ్బంది కొందరు విధులకు హాజరు కాకుండా గత కొన్నేళ్లుగా అలసత్వం ప్రదర్శిస్తున్నారని, వారిని జిల్లా పరిపాలనా విభాగం గుర్తించిందని చెప్పారు. అందులో ముఖ్యంగా ఎస్.శ్రీనివాస్, పి.జ్యోతి, ఎం.శ్రీనివాస్, బి.ప్రభుదాస్, ఎం.వీరబ్రహ్మంలను గుర్తించి వారికి నోటీసులను జారీ చేయడం జరిగిందన్నారు. వారు సెప్టెంబరు 1న జిల్లా జడ్జి తిరుమలరావ్ ఎదుట హాజరై వివరణ తెలుపుకోవాలని సూచించారు. లేని పక్షంలో ఏకపక్షంగా వారిని సర్వీసు నుంచి తొలగిస్తామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తిరుమలరావ్ ఆదేశాలు జారీ చేసినట్లు ప్రకటనలో తెలియజేశారు.

సమాజాన్ని తెలుసుకోవడమే చదువు

తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీశంకర్



విద్యార్థుల ముఖాముఖిలో ప్రసంగిస్తున్న గౌరీశంకర్

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: చదువంటే పుస్తక పఠనం మాత్రమే కాదని.. సామాజాన్ని అర్థం చేసుకోవడమే చదువని తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీశంకర్ అన్నారు. మంగళవారం ఎం.ఎస్. జూనియర్, డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన 'విద్యార్థుల ముఖాముఖి' కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మానవ సంబంధాలను, సమాజ పరిణామక్రమాల్ని ఆకలింపు చేసుకోవాలని సూచించారు. నేర్చుకున్న జ్ఞానాన్ని జీవితంలో అమలు జరిపే విధంగా చూడాలన్నారు. తరగతి గదిలో నేర్చుకున్న చదువును సమాజానికి అందించాలన్నారు. తెలంగాణ చరిత్ర మహోన్నతమైందని పేర్కొన్నారు. చరిత్ర అధ్యయనం ద్వారా భవిష్యత్తు తెలంగాణను నిర్మించుకోవాలన్నారు. కోదాడ నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు ఒక చరిత్ర ఉందన్నారు. సమాజ మార్పుకు ప్రతి వ్యక్తి తన వంతు కృషి చేసి ఈనేల తల్లి రుణం తీర్చుకోవాలన్నారు. 18 నుంచి 21 సంవత్సరాల వయస్సు మధ్యలోనే ప్రపంచ అద్భుతాలు సాధించవచ్చని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం భౌగోళికంగానే కాక సాహిత్య, సాంస్కృతిక రంగాలలో ప్రత్యేకతను చాటుకున్నదన్నారు. కళాశాల కరస్పాండెంట్ పందిరి నాగిరెడ్డి మాట్లాడారు. అనంతరం గౌరీశంకర్‌ను కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ నాగేశ్వరరావు, రంగారావు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వరంగల్‌లో సెప్టెంబర్ 10న రజక వధూవరుల వివాహ పరిచయ వేదిక

రజక కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వరంగల్‌లో సెప్టెంబర్ 10న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక : హోటల్ వైష్ణవి గ్రాండ్, ఫాతిమా కాంప్లెక్స్, ఫాతిమానగర్, ఖాజీపేట్, వరంగల్.

ప్రత్యేకతలివీ.....: వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం. వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును. ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం. ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును. పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/–. రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి. ప్రూఫ్ (ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 31-08-2017.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, ఇంటి నెం. 1-8-205, బాలసముద్రం స్విమ్మింగ్ పూల్ దగ్గర, హన్మకొండ, వరంగల్. ఫోన్స్ : 8008550132, కరీంనగర్ : 8008551132, నిజామాబాద్ : 8008551131, ఖమ్మం : 8008550131, మహబూబ్‌నగర్ : 8008551130, సూర్యాపేట్ : 9177147543, హైదరాబాద్ : 9100058123.

వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్ ఫోటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజిలు కూడా లభ్యమవుతాయి.

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు.

www.eenadupellipandiri.net

మా బతుకులు ఆగం చేయొద్దు

(మొదటి పేజీ తరువాయి) జవహర్, ఆర్డీవో భూపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు మాట్లాడారు.

ప్రాజెక్టులకు మేం వ్యతిరేకం కాదు : ఉదయం 11 గంటలకు ప్రారంభమైన కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, భూ నిర్వాసితులు,ముంపు గ్రామాల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాల ప్రతినిధులు, విశ్రాంత ఇంజినీర్ల సంఘం సభ్యులు మొత్తం 93 మంది తమ అభిప్రాయాలను వెల్లడించారు. తాము ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదని.. భూమినే నమ్ముకున్న రైతన్నలకు ఉపాధి మార్గాలను చూపిన తర్వాతనే ప్రాజెక్టు పనులు మొదలు పెట్టాలని అందరూ ముక్తకంఠంతో అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ జలాశయాల వల్ల లబ్ధిపొందుతున్న ఉమ్మడి జిల్లాలోని 12 మండలాల రైతులు హాజరైన ఈ సమావేశంలో ముంపునకు గురవుతున్న తమ భూమికి బదులు ఎక్కడైనా భూమి ఇవ్వాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. అలా కాని పక్షంలో తమకు ప్రస్తుతం ఈ ప్రాంతంలో బహిరంగ మార్కెట్‌లో ఎకరా రూ.30 లక్షలకు పైగా ఉందని... ఆ ప్రకారం పరిహారం చెల్లించాకే ప్రాజెక్టు సర్వే, నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

రైతుల ఆందోళన: ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతున్న సమయంలోనే సమావేశ మందిరం బయట ముంపు గ్రామాల ప్రజలు ఆందోళన నిర్వహించారు. ప్రాజెక్టు నిర్మాణ స్థలంలోనే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని... పరిహారం చెల్లించిన తర్వాతనే భూసేకరణకు సర్వే చేయాలని నినాదాలు చేశారు. సమావేశ మందిరంలోకి దూసుకెళ్తున్న వారిని పోలీసులు అడ్డుకున్నారు. స్పందించిన కలెక్టరు అనితా రామచంద్రన్ అందరికీ మాట్లాడే అవకాశం కల్పిస్తామని... ఇది కేవలం పర్యావరణ అనుమతుల కోసం చేపడుతున్న అభిప్రాయ సేకరణ మాత్రమేనని... పరిహారం నిమిత్తం తామే స్వయంగా ముంపు గ్రామాల్లో పర్యటించి నిబంధనల ప్రకారం పరిహారం చెల్లించి



కార్యక్రమానికి హాజరైన ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

న్యాయం చేస్తామని పదేపదే విజ్ఞప్తి చేశారు. దీంతో ఆందోళన చేస్తున్న నిర్వాసితులు శాంతించారు.

న్యాయం చేస్తాం.. అధైర్య పడొద్దు : ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబిడ్డ. అన్నదాతల కష్టాలు, కన్నీటిని తీర్చి... కరవు, ఫ్లోరైడ్ పీడిత యాదాద్రి జిల్లాను సస్యశ్యామలం చేసేందుకే ప్రతిపాదిత గంధమల్ల, బస్వాపూర్ జలాశయాలను నిర్మిస్తున్నామని... నిర్వాసితులకు పూర్తిన్యాయం చేసిన తర్వాతనే జలాశయాల నిర్మాణం చేపడతామని ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. ఈ రెండు జలాశయాల వల్ల ఉమ్మడి జిల్లాలోని 2.37 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని... భూగర్భజలాలు వృద్ధి చెంది.. ఫ్లోరైడ్‌ను తరిమికొట్టవచ్చని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. మూసీ కాలుష్యం నుంచి బయటపడి... కోనసీమను తలదన్నేలా కరవు పీడిత యాదాద్రి జిల్లా పచ్చదనంతో అలరారుతుందని వారు వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా అన్ని రాజకీయ పక్షాలు ఈ జలాశయాల నిర్మాణాలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

స్పష్టత ఇచ్చిన తర్వాతనే...: నిర్వాసితులు భయాందోళనలు తొలగించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపైనే ఉందని సీపీఎం, సీపీఐ, భాజపా, తెదేపా, రైతు సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టు నిర్మాణాలపై అందరికీ అర్థమయ్యేలా ముంపు గ్రామాల్లో తెలుగులో ముద్రించిన కరపత్రాలను పంచి వారికి అర్థమయ్యేలా అధికారులు నిర్వాసితులను ఒప్పించాలని సమావేశంలో మాట్లాడారు. జలాశయాల నిర్మాణం ఎక్కడ జరుగుతుందో అక్కడే సమావేశాలు నిర్వహించి వారికి భూ పరిహారంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో పెట్టడం వల్ల కొన్ని ముంపు గ్రామాల నిర్వాసితులు ఈ ప్రజాభిప్రాయ సేకరణకు హాజరుకాలేకపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు పెద్ద మనసుతో ఆలోచించి ముంపు గ్రామాల ప్రజలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కట్టుదిట్టమైన భద్రత: ప్రజాభిప్రాయ సేకరణలో ముంపు గ్రామాల ప్రజలు ఆందోళన చేస్తారనే ముందస్తు సమాచారంతో రాచకొండ పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ముగ్గురు ఏసీపీలు మోహన్‌రెడ్డి, స్నేహిత, రషీద్‌లతో పాటు సీఐలు, ఎస్ఐలు, దాదాపు 100 మంది పోలీసులు భద్రతా ఏర్పాట్లలో పాల్గొన్నారు. సమావేశంలో బారికేడ్లను ఏర్పాటుచేసి సమావేశానికి హాజరవుతున్న వారిని క్షుణ్నంగా తనిఖీ చేసిన తర్వాతనే లోపలికి అనుమతించారు.

కార్యక్రమం : గంధమల్ల, బస్వాపూర్ ప్రాజెక్టు ప్రజాభిప్రాయ సేకరణ

సమావేశంలో మాట్లాడిన వారు : 93 మంది

హాజరైన ప్రజాప్రతినిధులు : పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్సీలు ఎలిమినేటి కృష్ణారెడ్డి, కర్నె ప్రభాకర్, ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహ్మారెడ్డి

హాజరైన పార్టీలు : పశ్యపద్మ (రైతు సంఘం), జహంగీర్ (సీపీఎం), గోదా శ్రీరాములు (సీపీఐ), ఎలిమినేటి సందీప్‌రెడ్డి (తెదేపా), నల్ల నరసింగరావు (భాజపా)

భూమికి లేదు హామీ

(మొదటి పేజీ తరువాయి) సీతారామచంద్రస్వామి దేవాలయం ఉంది. దీని పేరిట సర్వే నంబరు 550లో 1.09 ఎకరాలు, సర్వే నంబరు 553లో 1.30 ఎకరాల భూమి ఉంది. దేవాలయం పేరు మీదనే ఈ భూమి ఉన్నట్లు దస్త్రాలు చూపిస్తున్నాయి. నేటికి ఆన్‌లైన్ పహాణీలో కూడా దేవాలయం పేరు మీదనే భూమి చూపిస్తోంది. ఈ భూమి పక్కనే లింగోజిగూడెం రెవెన్యూ పరిధి ఉంది. పక్కనే ఉన్న కొందరు పట్టాదారులు దేవాలయ భూమి తమదేనంటూ అధికారులను ఆశ్రయించడంతో వివాదం నెలకొంది. ఇంతలోనే జాతీయ రహదారి విస్తరణ జరగడంతో దేవాలయం 1.09 ఎకరాల భూమి కోల్పోయింది. భూ వివాదం ఉండటంతో గుత్తేదారు సంస్థ నష్టపరిహారం నేటికీ ఎవ్వరికీ చెల్లించ లేదు. ప్రైవేట్ వ్యక్తులు తమ పేరు మీద పట్టా మార్పిడికి ప్రయత్నాలు చేస్తున్నా దేవాదాయశాఖ నిద్రావస్థ నుంచి బయటకు రావడం లేదు.



మీ సేవ
TSMSAA 13439661

ఆన్‌లైన్ పహాణీలో సీతారామచంద్రస్వామి దేవాలయం పేరు మీద ఉన్న భూమి

వాస్తు లేదని ఆక్రమణ: రూ.కోట్లు విలువ చేసే ఈ భూమి వివాదంలో నెలకొనడంతో ఇతరులు ఆక్రమించడం మొదలుపెట్టారు. టోల్‌ప్లాజా నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే మార్గంలో ఆరెగూడెం క్రాస్‌రోడ్డు పక్కనే ఉన్న ఓ మూతపడిన పరిశ్రమకు మరమ్మతులు చేస్తున్నారు. దానికి వాస్తు సరిగ్గా లేదని దాని నిర్వాహకులు ముందుకు వచ్చి కొంత మేర దేవాలయ భూమిని ఆక్రమించారు. ఇనుప రేకులు నాటి చుట్టు ప్రహరీ నిర్మించారు. దీన్ని ఎవరూ అడ్డుకోకుండా స్థానిక నాయకుల చేతులు తడిపినట్లు సమాచారం. విజయవాడ వైపు వెళ్లే మార్గంలోని భూమి శ్మశాన వాటికగా మారింది. అందులో సమాధులు వెలుస్తున్నాయి.

నిర్లక్ష్యం చేస్తే రూ.కోట్ల ఆస్తికి నష్టం..: మొత్తం ఒక గుంట తక్కువ మూడెకరాల భూమి దేవాలయానికి ఉంది. హైవే విస్తరణలో 1.09 ఎకరాల భూమి పోయింది. ఇంకా 1.30 ఎకరాల భూమి ఉంది. ప్రస్తుతం ఉన్న భూమి విలువ, హైవే విస్తరణలో కోల్పోయిన భూమికి వచ్చే పరిహారంతో కలిపితే సుమారు రూ.2.5 కోట్ల వరకు ఉంటుంది. దేవాదాయశాఖ అధికారులు నిర్లక్ష్యం చేస్తే రూ.కోట్ల ఆస్తిని కోల్పోవాల్సి వస్తుంది.

దేవాలయ భూమి రామునికే దక్కాలి. – పంతంగి వామనమూర్తిశర్మ, దేవాలయ పూజారి



సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని 80 సంవత్సరాల క్రితం నిర్మించారు. 2009లో దేవాదాయశాఖ పరిధిలోకి గుడి వెళ్లింది. 36 ఏళ్లుగా నేను దేవాలయ పూజారిగా పనిచేస్తున్నా. అంతకు ముందు మా పెద్దలు పని చేశారు. అప్పటి నుంచి దేవాలయం పేరు మీద భూమి ఉంది. ఇప్పుడు దేవాలయ భూమిని ఇతరులదని చెప్పడం ఆశ్చర్యంగా ఉంది. ప్రభుత్వ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని దేవాలయ భూమి రామునికే దక్కేలా చూడాలి.

ఓవర్‌ల్యాప్ కావడంతోనే సమస్య – సూరజ్‌కుమార్, ఆర్డీవో, చౌటుప్పల్

దేవాలయ భూమిని కాపాడాలని పంతంగి సర్పంచితో పాటు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. లింగోజిగూడెం, పంతంగి గ్రామాల సరిహద్దులో ఉన్న సర్వే నంబర్లు ఓవర్ ల్యాప్ కావడంతో కొన్ని సర్వే నంబర్లు రద్దు అయ్యాయి. ఈ భూమి ప్రైవేట్ వ్యక్తులకు చెందినట్టుగా సర్వే రివిజనల్ డిప్యూటీ డైరెక్టర్ సర్వే రిపోర్టు ఇచ్చారు. దేవాదాయశాఖ వారు తమ వద్ద ఉన్న ఆధారాలతో మరోసారి ప్రయత్నాలు చేయవచ్చు.

దేవాలయ భూమి చూపించాలి – సులోచన, అసిస్టెంట్ కమిషనర్, దేవాదాయశాఖ, నల్గొండ

దేవాలయం పేరు మీద భూమి ఉన్నట్టు దస్త్రాలు చూపిస్తున్నాయి. గ్రామస్థులంతా అది దేవాలయ భూమి అంటున్నారు. సర్వే, ల్యాండ్స్ వారు ప్రైవేట్ వ్యక్తులదని చెబుతున్నారు. మరి దస్త్రాల్లోని దేవాలయ భూమి ఎక్కడ ఉందో రెవెన్యూ, సర్వే, ల్యాండ్స్ అధికారులే చూపించాలి. మేము కూడా ఇదే విషయాన్ని మా దేవాదాయశాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాం.

'పేట'కు మరో మణిహారం

(మొదటి పేజీ తరువాయి) వరకు వాకింగ్ ట్రాక్‌ను నాలుగు మీటర్ల వెడల్పుతో నిర్మించనున్నారు. 1100 మీటర్ల పొడవులో మూడు చోట్ల నీటి ప్రవాహం ఆధారంగా వంతెలను ఏర్పాటు చేస్తారు. సినిమా హాల్ సమీపంలో రెండు ఎకరాలలో పార్కును ఏర్పాటు చేయనున్నారు. పచ్చదనం, పిల్లలు ఆడుకునే ఆటసామగ్రి, తోపుడు బండి, బొమ్మలు లాంటివి పార్కులో అమర్చనున్నారు. బోటింగ్ ఏర్పాటుచేసే ఆలోచన ఉంది. పాదచారులు నడవడానికి నాలుగు అడుగుల వెడల్పుతో రెండు వైపులా ట్రాక్‌ను నిర్మాణం చేపట్టనున్నారు. కట్టకు రెండు వైపులా చెట్లను పెంచనున్నారు. 2.50 కిలోమీటర్ల దూరం రాళ్లతో కట్ట, చెరువు లోపల వైపు సీసీ రోడ్డు నిర్మిస్తారు. సద్దులచెరువు మినీ ట్యాంక్‌బండ్‌లో చేపట్టే పనులన్నింటినీ ఇక్కడ చేపడుతామని నీటిపారుదలశాఖ అధికారులు చెబుతున్నారు.

ప్రతిపాదనలు తయారు చేస్తున్నాం.

–రఘునాథ్‌ప్రసాద్, సాగునీటి పారుదల శాఖ డీఈ, సూర్యాపేట

సూర్యాపేటలోని పుల్లారెడ్డి చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చడానికి అవసరమైన నిధులు తీసుకురావడానికి మంత్రి జగదీష్‌రెడ్డి ప్రతిపాదనలు తయారు చేయమని ఆదేశించారు. నాలుగు రోజుల్లో సుమారు రూ.20 కోట్ల వరకు ప్రతిపాదనలు తయారుచేసి మంత్రికి పంపిస్తాం. నిధులు రాగానే టెండర్లు వేసి పనులు చేపడతాం. మురుగునీటిని శుద్ధికి సేవియర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు(ఎస్టీపీ)ని ఏర్పాటు చేస్తాం. చెరువులో మురుగు నీరు కలవకుండా ప్రత్యేకంగా నిర్మాణాలను చేపట్టనున్నాం.

బంగారు గొలుసు దొంగల అరెస్టు

అంగడిపేటస్టేజీ (పెద్దఅడిశర్లపల్లి), న్యూస్‌టుడే: పీఏపల్లి మండలంలోని పోల్కంపల్లి గ్రామపంచాయతీ ఘట్‌నెమిలిపురంలో గత నాలుగురోజుల క్రితం జరిగిన గొలుసు దొంగతనాన్ని గుడిపల్లి పోలీసులు ఛేదించారు. ఈ మేరకు కొండమల్లేపల్లి సీఐ కె.శివరాం రెడ్డి మంగళవారం అంగడిపేటస్టేజీవద్ద గుడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. ఈ నెల 18న మధ్యాహ్నం ఘట్‌నెమిలిపురం గ్రామానికి చెందిన రుద్రాక్షల యల్లమ్మ ఇంట్లో ఒంటరిగా ఉండగా అదే గ్రామానికి చెందిన బుర్రి రాంబాబు ఇంట్లోకి వచ్చి మాటామాటా కలిపి ఇంట్లో ఎవరున్నారని తెలుసుకున్నారు. ఆమెను కిందపడేసి గొంతనమిలి ఆమె మెడపైనున్న రెండున్నర తులాల బంగారు గొలుసు తెంచుకుని పరారయ్యాడు. ఈ బంగారాన్ని తీసుకెళ్లి హైదరాబాద్ కొత్తపేట అంబేడ్కర్ నగర్‌లో నివాసముంటున్న మర్రి అంజమ్మకు ఇచ్చాడు. అంజమ్మతో వివాహేతర సంబంధం ఏర్పర్చుకున్న రాంబాబు ఆమె ప్రోద్భలంతోనే చోరీకి పాల్పడ్డాడని పోలీసులు పేర్కొన్నాడు. బాధితురాలు యల్లమ్మ తెలిపిన ఆధారాలతో పోలీసులు మంగళవారం హైదరాబాద్‌లో బుర్రి రాంబాబు, అంజమ్మలను అదుపులోకి తీసుకుని విచారించారు. వారినుంచి చోరీకి పాల్పడిన మొత్తం బంగారాన్ని స్వాదీనపరుచుకుని కోర్టులో హాజరుపర్చనున్నట్లు సీఐ తెలిపారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన ఎస్సై ఎస్.రాఘవేందర్‌రెడ్డి, సిబ్బంది హేమునాయక్, డి.రవి, సైదులును ఆయన అభినందించారు.



వివరాలు తెలుపుతున్న సీఐ.కె.శివరాంరెడ్డి

మృతదేహాలను స్వగ్రామం తరలింపు

నెర్మట(చండూరు), న్యూస్‌టుడే: కనగల్ మండలం కురంపల్లి గ్రామంలో హత్యకు గురైన దాసరి ఆంజనేయులు(19), దాసరి అన్నమయ్య(21)ల మృతదేహాలను పోలీసులు నాటకీయ పరిణామాల మధ్య మంగళవారం రాత్రి వారి తండ్రి దాసరి యాదయ్య స్వగ్రామం చండూరు మండలం నెర్మట గ్రామానికి తరలించారు. తొలుత అంతా కురంపల్లిలోనే అంత్యక్రియలు జరుగుతాయని భావించినప్పటికీ అనూహ్య రీతిలో పోలీసులు నెర్మట గ్రామానికి భారీ బందోబస్తు నడుమ మృతదేహాలను మంగళవారం రాత్రి తరలించారు. దాసరి యాదయ్య కుటుంబం సుమారు 15ఏళ్ల కిందట కనగల్ మండలం కురంపల్లి గ్రామానికి వలస వెళ్లినట్లుగా తెలుస్తోంది. జంట హత్యలు చోటు చేసుకున్న సందర్భంలో కురంపల్లి గ్రామంలో పరిస్థితులు అదుపు తప్పుతాయని భావించిన పోలీసులు మృతదేహాలను నెర్మట గ్రామానికి తరలించినట్లుగా అంతా భావిస్తున్నారు. పోలీసులు మాత్రం కురంపల్లి గ్రామంలో వారికి సొంత ఇల్లు లేకపోవటంతోనే వారి సొంత గ్రామం నెర్మట గ్రామానికి తరలించినట్లుగా చెబుతున్నారు. అంత్యక్రియలు బుధవారం జరగనున్నాయి.



ఆచరణలో ఆదర్శం


స్ఫూర్తి

సర్కారు బడుల్లో చదివిస్తున్న ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు

ఆత్మకూర్(ఎం), న్యూస్‌టుడే: దేశప్రగతికి మూలం విద్య.. ప్రజలందరూ విద్యావంతులైనపుడే ఆ దేశం ఆర్థిక, సాంకేతికతతో పాటు అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలనే లక్ష్యంతో ప్రభుత్వం విద్యాహక్కు చట్టాన్ని తీసుకొచ్చింది. పాఠశాలల్లో మెరుగైన వసతులు కోసం ఏటా రూ.వేల కోట్లను వెచ్చిస్తోంది. ఇందులో భాగంగా ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు కల్పిస్తున్నా.. చాలా మంది తల్లిదండ్రులు ఆంగ్లమాధ్యమం, ప్రైవేటు బడుల మోజుతో ఆర్థికంగా భారమైనా భరించి పిల్లలను చదివిస్తున్నారు. దీంతో కొన్నేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గి విద్యార్థుల సంఖ్య పడిపోతోంది. దీంతో పలు గ్రామాల్లో ప్రభుత్వ బడులు క్రమంగా మూతపడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం సర్కారు బడుల్లో మౌలిక వసతులను మెరుగుపరచడం, ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెట్టడంతోపాటు కొన్నేళ్లుగా బడిబాట నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా విద్య సంవత్సరం ఆరంభంలోనే ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించి విద్యార్థుల సంఖ్యను పెంచుతున్నారు. ఇదే సమయంలో కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

మాపై నమ్మకం ఉంది..

–వి.సోమయ్య, ప్రాథమిక పాఠశాల ఆత్మకూర్.



ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు ఉత్తమ విద్యనందిస్తున్నామనే నమ్మకం మాపై ఉంది. ప్రభుత్వ బడులు అన్నివిషయాల్లోనూ ప్రైవేటు పాఠశాలలకన్నా మెరుగ్గాఉంటాయి. అందుకే మా ఇద్దరు అమ్మాయిలు ఐశ్వర్య, ఉషారాణిలను నేను పనిచేస్తున్న పాఠశాలలో 5వ తరగతి తెలుగు మాధ్యమంలోనే చదివిస్తున్నా. నన్ను ఆదర్శంగా తీసుకుని మా బంధువులు వారి పిల్లను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తున్నారు.

సృజనాత్మకత వెలుగులోకి..



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లోనే సృజనాత్మకత వెలుగులోకి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కార్పొరేటు పాఠశాలల్లో సహపాఠ్య కార్యక్రమాలు, ఆటలు, సాంస్కృతిక అంశాలకు ప్రాధాన్యం ఉండదు. రాతపని ఎక్కువగా ఉంటుంది. ప్రతి విషయాన్ని పరిశీలనాత్మకంగా అభ్యసించే అవకాశం ఉండదు. సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉండరు. పైపై మెరుగులు, ఇరుకుగదుల్లో పాఠాలు చెప్పడం వల్ల విద్యార్థులు విషయాలను గ్రహించలేరు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన, విశాల తరగతి గదుల్లో, చదువుతో పాటు క్రమశిక్షణ అలవడుతుంది. అందుకే మాచిన్నారిని ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని నిర్ణయించుకున్నాం.

- కె.శ్రీనివాస్ జిపఉపా కొరటికల్,
కె.సుజాత యూపీఎస్ మొరిపిరాల

తల్లిదండ్రులు శ్రద్ధవహించాలి ..




ప్రభుత్వ పాఠశాలల్లో గతంలోకంటె మెరుగైన సదుపాయాలున్నాయి. నూతన విధానాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. ప్రైవేటుకన్నా ప్రభుత్వ పాఠశాలల్లోనే డిజిటల్ పాఠాలు ఎక్కువగా ఉన్నాయి. అందుకే మాపాప అక్షరను ఆత్మకూర్ ఉన్నత పాఠశాలలో చదివిస్తున్నాను. ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేస్తే సర్కారు స్కూళ్లు బలోపేతమవుతాయి. తల్లిదండ్రులు ఇంటివద్ద పిల్లల పట్ల కొంత శ్రద్ధవహిస్తే ప్రైవేటుకన్నా ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఆస్కారముంటుంది.

- పెండెం శ్రీనాథ్ ఆర్టీసీ
కండక్టర్ ఆత్మకూర్(ఎం)

ఒత్తిడికి దూరంగా విద్యార్థులు

కార్పొరేట్ విద్యాలయాల్లో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి ఉంటుంది. మార్కులే సాధనే లక్ష్యంగా, బట్టి విధానంలో బోధన కొనసాగుతుంది. అదే ప్రభుత్వ బడుల్లో ఎలాంటి ఒత్తిడిలేకుండా స్నేహితులలో ఆడుతూ, పాడుతూ చదువుకోవచ్చు. గతంలో కన్నా ప్రభుత్వ బడుల్లో అన్ని మౌలిక వసతులు మెరుగయ్యాయి. దాతలు సదుపాయాలు కల్పిస్తున్నారు. అన్ని ఉచితంగా ప్రభుత్వమే అందిస్తోంది. మేమంతా మారుమూల ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నాం.



ప్రభుత్వ పాఠశాలల్లో చదుకున్నవారే అధికంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలో ఉద్యోగాలను నిర్వహిస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో ఒత్తిడిలేకుండా స్వేచ్ఛగా చదుకోవాలనే మా అబ్బాయి శ్రీకరను నేను పనిచేస్తున్న ఉన్నత పాఠశాలోనే చదివిస్తున్నాను.

-పి.యాదగిరి, గణిత ఉపాధ్యాయుడు,
జిపఉపా చాడ గ్రామం

ఆచరించి చూపించాలి



ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చదివించుకుంటూ.. బడిబాట, సభలు, సమావేశాల్లో ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ప్రజలకు చెబుతుంటారు. దీంతో ప్రజలకు ప్రభుత్వ బళ్లపై నమ్మకం కోల్పోయి, ప్రైవేటు వైపు ఆకర్షితులవుతున్నారు. నాకూతురు మనస్వినిని మూడేళ్ల క్రితం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతిలో చేర్పించాను. స్థానికులు తమ పిల్లను చేర్పించారు. దీంతో గ్రామ నుంచి ప్రైవేటు పాఠశాలలకు ఎవరూ వెళ్లడంలేదు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు చెప్పడంకన్నా ఆచరించి చూపించినపుడే ప్రభుత్వ బడులు మూతబడవు.

- కొడిత్యాల నరేందర్‌గుప్త,
సర్పంచి పల్లెర్ల.

ఉపాధ్యాయులపై బాధ్యత, జవాబుదారితనం పెరుగుతుంది..



ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తే ఉపాధ్యాయుల్లో బాధ్యత, జవాబుదారీతనం పెరుగుతుంది. దీంతో సర్కారు బడులు బలోపేతమవుతాయి. అందుకోసమే మా అబ్బాయి నరేష్‌ను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిస్తున్నాను. గతంలోకన్నా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగయ్యాయి. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తాము చదువుకున్న ప్రభుత్వ విద్యాలయాలను మరచి ప్రైవేటు, కార్పొరేటు విద్యాలయాలవైపు అడుగులు వేస్తున్నారు.

-బీసు చందర్‌గౌడ్,
సర్పంచి ఆత్మకూర్.



ఆగస్టు 15న నల్గొండలో కస్తూర్బా పాఠశాల విద్యార్థినుల ప్రదర్శన



మంత్రి జగదీష్‌రెడ్డి చేతులు మీదుగా బహుమతిని అందుకుంటున్న కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు

శిక్షణతో రాణిస్తున్న కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు

స్వాతంత్ర్య వేడుకల ప్రదర్శనలో ప్రతిభ

కస్తూర్బా ఒడి నృత్య సడి..

మునుగోడు, న్యూస్‌టుడే:

మునుగోడు కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు చదువుతో పాటు తమకు మక్కువగా ఉన్న నృత్యాలపై శిక్షణ పొందుతూ జిల్లాలో నిర్వహించే పలు నృత్య పోటీలలో రాణిస్తున్నారు. ఉపాధ్యాయ బృందం వీరికి సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ విద్యార్థినులకు ఈ నెల 15న నల్గొండ జిల్లా కేంద్రంలోని పరేడ్ మైదానంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో నృత్య ప్రదర్శన అవకాశం లభించింది. ఈ పోటీల్లో ఉత్తమంగా ప్రదర్శన ఇచ్చేందుకు విద్యార్థినులు సాధన చేశారు. నిత్యం ఉదయం 7 నుంచి 8.30 వరకు, సాయంత్రం 4.30 నుంచి 7 గంటల వరకు పాఠశాల మైదానంలో నృత్య శిక్షకుడు



విద్యార్థినులకు శిక్షణ ఇస్తున్న డ్యాన్స్ మాస్టర్ గౌస్‌బాబా

గౌస్‌బాబా నేతృత్వంలో శిక్షణ పొందారు. పంద్రాగస్టు వేడుకల్లో వీరు చేయాల్సిన నృత్యాలను కలెక్టర్ ఆదేశాల మేరకు కస్తూర్బా పాఠశాలల సూపరిండెంటెంట్ బాలు, సెక్టోరియల్ అధికారిణి అరుణశ్రీ పాఠశాలను సందర్శించి పరిశీలించారు.

ఇప్పటి వరకు సాధించిన విజయాలు

2012లో ఆగస్టు 15న నల్గొండ పరేడ్ మైదానంలో కోలాటం, జాతీయ సమైక్యతపై ఉత్తమ ప్రదర్శన చేశారు. మొదటి బహుమతిగా గెలుపొంది అప్పటి కలెక్టర్ ముక్తేశ్వరరావు, అప్పటి మంత్రి జానారెడ్డి చేతులు మీదుగా ప్రశాంసా పత్రంతో పాటు బహుమతిని అందుకున్నారు.

2012 నవంబరు 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవతరణ దినోత్సవం సందర్భంగా నల్గొండ పరేడ్ మైదానంలో బోనాల పాటపై ప్రదర్శన నిర్వహించారు. అప్పుడు తెలంగాణ ఏర్పాటుపై ఉద్యమాలు ఉద్ధృతంగా జరుగుతున్న తరుణంలో ఈ పాఠశాల విద్యార్థినులు ఒక్కసారిగా జై తెలంగాణ నినాదం చేయడంతో అప్పటి కలెక్టర్ ముక్తేశ్వరరావు, ఎస్పీ నవీన్ గులాటి ఆశ్చర్య పోయారు. అప్పుడు మొదటి బహుమతిని పొందారు.

2015న జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నల్గొండ పరేడ్ మైదానంలో బతుకమ్మ పాటపై ఉత్తమ ప్రదర్శన కనబర్చి మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు. జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి చేతులు మీదుగా జ్ఞాపికను అందుకున్నారు.

సాధన చేశాం

–దీపిక, పదోతరగతి



పంద్రాగస్టు వేడుకల్లో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ముందుగానే సాధన చేశాం. ప్రదర్శన నిర్వహించేందుకు పదిరోజుల ముందు నుంచే శిక్షణ పొందాం. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో నృత్యం నేర్చుకునేందుకు సమయాన్ని కేటాయించాం.

మా పాఠశాలకు పేరు తేస్తాం

–కె అశ్విని, తొమ్మిదో తరగతి



మా ఉపాధ్యాయులు చదువుతో పాటు పలు పోటీలలో రాణించేందుకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. వారి ప్రోద్బలంతో పోటీలలో పాల్గొనేందుకు ఆసక్తి కనబర్చి ముందుకు వెళుతున్నాం. అందుకు ఫలితంగా పాఠశాలకు పేరు తేవడానికి కృషి చేస్తాం.

చాలా ఆనందంగా ఉంది

–భవాని, పదోతరగతి



జిల్లా కేంద్రంలోని మంత్రులు, అధికారుల ముందు ప్రదర్శన నిర్వహించే అవకాశం లభించడం సంతోషదాయకం. ఇంత చక్కటి అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నా.

పాఠశాలను ముందంజలో ఉంచేందుకు కృషి

–సంధ్యారాణి, ప్రత్యేక అధికారిణి, మునుగోడు



మా పాఠశాలలో సీఆర్‌టీల కృషి ఫలితంగా విద్యార్థులకు మక్కువ ఉన్న రంగాల్లో శిక్షణ అందిస్తున్నాం. వారిని పోటీల్లో ముందంజలో ఉంచేందుకు కృషి చేస్తున్నాం. విద్యార్థులకు ప్రత్యేక తరగతులతో పాటు ఆటాలు ఆడుకునేందుకు సమయాన్ని కేటాయించి శారీర దారుఢ్యాన్ని పెంపొందిస్తున్నాం. మా పాఠశాలను ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించినప్పుడల్లా మాకు ఎంతో ఆనందంగా ఉంటుంది.

పల్లెటూరి పిల్లలు.. ప్రతిభలో మెరికలు

బంగారు పతకాలు సాధించిన రైతుబిడ్డలు



చౌటుప్పల్, న్యూస్‌టుడే: వారు మారుమూలన పల్లెటూరు విద్యార్థులు. ఇప్పుడు విశ్వవిద్యాలయ స్థాయిలో స్వర్ణ పతక విజేతలు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లింగమోనిగూడెంకు చెందిన పల్లె రవీందర్‌రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కెమికల్ ఇంజనీరింగ్‌లో 95.15 శాతం మార్కులు సాధించి కళాశాలలో ప్రథముడిగా నిలిచి బంగారు పతకం సాధించారు. సూర్యాపేట జిల్లా మోతె మండలం మామిళ్లగూడెంకు చెందిన గడ్డికొప్పుల రజనీ తంగడపల్లిలోని ముస్కు మధుసూదన్‌రెడ్డి వ్యాయామ విద్య కళాశాలలో బీపీఈడీ కోర్సు చదువుతూ మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రథమురాలిగా నిలిచారు. ఈమె రాష్ట్ర గవర్నర్ నరసింహన్ చేతులమీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు. ఈ స్వర్ణపతక విజేతలిద్దరూ సెలవుల్లో తల్లిదండ్రులతో కలిసి వ్యవసాయ పనులు చేసేవాళ్లే. పల్లెటూరి విద్యార్థులు సైతం పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని, బంగారు పతకాలు గెల్చుకోవచ్చని నిరూపించారు.

శాస్త్రవేత్తగా ఎదగాలని..

లింగమోనిగూడెంకు చెందిన పల్లె రవీందర్‌రెడ్డి తల్లిదండ్రులు యాదగిరిరెడ్డి, రేణుక వ్యవసాయం చేస్తూ తమ పిల్లల్ని చదివిస్తున్నారు. రవీందర్‌రెడ్డి చిన్నతనం నుంచే ప్రతిభ చూపుతూ సర్వేలులోని గురుకుల పాఠశాలలో ప్రవేశం సాధించారు. అయిదు నుంచి పదో తరగతి వరకు గురుకులంలో చదివారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కెమికల్ ఇంజనీరింగులో ప్రథముడిగా నిలిచారు. గతనెల 22న జరిగిన స్నాతకోత్సవంలో బంగారు పతకాన్ని అందుకున్నారు. 'గేట్' పరీక్షలో 259 ర్యాంకు సాధించారు. ఐఐటీ మద్రాసులో కెమికల్ ఇంజనీరింగులో ప్రవేశం పొందారు. ఉత్తమ శాస్త్రవేత్తగా ఎదగాలని, బోధనా రంగంలో చేరి తన ప్రత్యేకతను చాటుకోవాలని కృషి చేస్తున్నారు.



ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో బంగారుపతకం అందుకుంటున్న పల్లె రవీందర్‌రెడ్డి

ఆచార్యురాలు కావాలని..

మామిళ్లగూడెం గ్రామానికి చెందిన గడ్డికొప్పుల రజనీ వ్యాయామ విద్యపై ఆసక్తి పెంచుకున్నారుర. పట్టభద్రురాలు కాగానే చౌటుప్పల్ మండలం తంగడపల్లిలోని ముస్కు మధుసూదన్‌రెడ్డి వ్యాయామ విద్య కళాశాలలో ప్రవేశం పొందారు. ఇక్కడ పట్టుదలతో చేసిన అభ్యాసంతో, గురువుల శిక్షణతో మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం స్థాయిలో ప్రథమురాలిగా నిలిచారు. రెండు నెలల క్రితం జరిగిన విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ నరసింహన్ చేతులమీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు. బీపీఈడీతో ఆగిపోకుండా కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎంపీఈడీ కోర్సులో ప్రవేశాన్ని సాధించి అక్కడ విద్యాభ్యాసం చేస్తున్నారు. బ్యాడ్మింటన్, క్రికెట్ క్రీడల్లో నిపుణురాలైన రజనీ మధ్యప్రదేశ్‌లో జరిగిన అంతర్ విశ్వవిద్యాలయాల జాతీయ పోటీల్లో పాల్గొని సత్తా చాటారు. వ్యాయామ విద్యలో ప్రొఫెసర్ కావాలని, మరెంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆమె లక్ష్యంగా పెట్టుకున్నారు.



వ్యాయామ విద్యలో మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో బంగారు పతకం సాధించిన గడ్డికొప్పుల రజని

బట్టల దుకాణమే బతుకుదెరువు

-కంటంశెట్టి దుర్గ

పొదుపు సంఘంలో సభ్యురాలుగా ఉండి స్త్రీనిధి బ్యాంకులో రుణం పొంది వస్త్రదుకాణం ఏర్పాటుచేసుకున్నాను. దీంతో వచ్చే ఆదాయంతోనే కుటుంబాన్ని నడిపిస్తున్నా. తీసుకున్న రుణ వాయిదా పోను నెల నెలా రూ. 15 వేల వరకు ఆదాయం వస్తోంది. ఇప్పుడు దుకాణమే మాకు బతుకుదెరువైంది. వచ్చిన లాభంతో కుటుంబ పోషణతో పాటు, భవిష్యత్ అవసరాల కోసం పొదుపు చేస్తున్నా.



మరో ఇద్దరికి ఉపాధి కల్పిస్తున్నాం

–కాషబోయిన సుశీల

నా భర్తకు ఇంజినీరింగ్ పనులు వచ్చు.. కానీ రోజూ హైదరాబాద్‌కు వెళ్లి ఏదో పరిశ్రమలో పనిచేస్తే అవి మా కుటుంబ పోషణకు సరిపోయేవి కాదు. ఇటీవల స్త్రీనిధి బ్యాంకులో ఇచ్చిన రుణంతో పరికరాలు కొనుక్కొని సొంతంగా చిన్న పరిశ్రమను ఏర్పాటుచేసుకున్నాం. ఇప్పుడు ఇక్కడే ఇంజినీరింగ్ పనులు చేస్తున్నారు. నా భర్త దగ్గరే ఇప్పుడు మరో ఇద్దరు పనిచేస్తున్నారు.



పేదింట వెలుగు

ఆపదలో ఆదుకుంటూ.. స్వయం ఉపాధి చూపుతూ.. మహిళలకు అండగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ

బీబీనగర్, న్యూస్‌టుడే: ఒకప్పటి వెలుగు..నిన్నటి ఇందిరా క్రాంతి పథం.. ఇప్పుడు తెలంగాణ పేదరిక నిర్మూలన సంస్థ.. ఇలా పేర్లు మారుతున్నా అవి మహిళలకు ఆర్థికంగా తోడ్పాటునందిస్తున్నాయి. వారిలో చైతన్యం నింపి జీవితాల్లో వెలుగును తెచ్చి ముందడుగు వేయిస్తున్నాయి. వంటింటికే పరిమితం అనుకున్న మహిళలను పలు రంగాల్లో ముందుకు తీసుకెళ్లాయి. పథకం ఆవిర్భావం అనంతరం ముఖ్యంగా గ్రామీణ మహిళల్లో చాలా మార్పు వచ్చింది. రూ. కోట్లలో వ్యాపారం చేసే ధైర్యాన్ని తెచ్చిపెట్టింది. వేలి ముద్రలు వేసే వారెందరినో సంతకాలు పెట్టేలా చేసింది. ఇందులో సభ్యత్వం ఉన్న మహిళలకు ఎన్నో మార్గాల్లో లబ్ధి చేకూరుతోంది. అర్హులైన మహిళలు చేయాల్సిందల్లా కేవలం పథకంలో భాగస్వాములవడం మాత్రమే. తెలంగాణ పేదరిక నిర్మూలన సంస్థలో సభ్యత్వం తీసుకుంటే కలిగే ప్రయోజనాలు, కొత్తగా ఎలా చేరాలి తదితర అంశాలపై 'న్యూస్‌టుడే' కథనం...



తెలంగాణ పేదరిక నిర్మూలన సంస్థలో చేరిన వారికి అనేక ప్రయోజనాలున్నాయి. ఆర్థికాభివృద్ధికి బ్యాంకు ద్వారా వడ్డీ లేని రుణాలిస్తారు. వీటితో వ్యాపారాలు చేసుకోవచ్చు. ఎలాంటి జాప్యం లేకుండా 24 గంటల్లో స్త్రీనిధి ద్వారా రుణాలు ఇస్తారు. పిల్లల పెళ్లిళ్లకు, చదువులకు, ఆరోగ్య అవసరాలకు స్త్రీనిధి ఆదుకుంటుంది.

వికలాంగులకు ప్రత్యేకంగా పథకాలుంటాయి. పిల్లలకు 9, 10, 11, 12 తరగతుల్లో ఉపకార వేతనాలు అందిస్తారు.

సభ్యులు చెల్లించిన ఆమ్‌ఆద్మీ బీమా ప్రీమియంలో కుటుంబ యజమాని చనిపోతే పరిహారం అందిస్తారు.

అభయహస్తం పథకం ద్వారా 60 ఏళ్లు నిండిన వారికి నెలనెలా పింఛన్లు అందుతున్నాయి.

ధాన్యం, మొక్కజొన్న వంటి వాటిని కొనుగోలు చేయవచ్చు. తద్వారా వచ్చే లాభాలను సంఘాలే వినియోగించుకోవచ్చు.

తక్కువే అయినా అందరికి ఉపయోగం

స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరిన పిల్లలకు ఏడాదికి రూ.1200 చొప్పున ఉపకారవేతనాలు అందిస్తారు. విద్యార్థులకు విద్యా సంవత్సరం ఆరంభంలో ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఎంపిక చేసిన విద్యార్థులకు ఉపకార వేతనాల మొత్తం వారి ఖాతాల్లో నేరుగా జమవుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వారు భారీగా ప్రీమియం చెల్లించి బీమా పథకాల్లో చేరేందుకు ముందుకు రారు. కానీ సంస్థల్లో సభ్యత్వం ఉంటే అతి తక్కువ ప్రీమియంతో ఆమ్‌ఆద్మీ, అభయహస్తం వంటి బీమా ప్రయోజనాలు పొందొచ్చు. సంఘం ద్వారా తీసుకున్న రుణాలతో ఏదైనా వ్యాపారం కానీ, డెయిరీ, గొర్రెల పెంపకం చేపడితే ఆ వ్యాపారానికి తక్కువ ప్రీమియంకే ఎక్కువ బీమా సౌకర్యం కల్పిస్తున్నారు. అనుకోకుండా ఎలాంటి దురదృష్టకర సంఘటనలు జరిగినా బీమా అండగా నిలుస్తోంది.

పథకంలో చేరుందుకు అర్హతలివే...

తెల్ల రేషన్ కార్డు (ఆహార భద్రత) కలిగి ఉండాలి.

18 సంవత్సరాలు నిండాలి. ఆ ఊరి కోడలై ఉండాలి.

కనీసం నెలకు రూ.50 నుంచి రూ.100 పొదుపు చేయగల సామర్థ్యం ఉండాలి.

అన్ని మండలాల్లో తెలంగాణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయాలున్నాయి.

స్త్రీనిధి బ్యాంకు ద్వారా రుణాలు తీసుకొని చిన్న చిన్న వ్యాపారాలు, కుటీర పరిశ్రమలను నెలకొల్పి విజయవంతంగా నిర్వహిస్తూ నెలకు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు ఆదాయం అర్జిస్తూ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్న పలువురి మహిళల అభిప్రాయాలు వారి మాటల్లోనే...

కూలీపనికి వెళ్లే బాధ తప్పింది

-బానోతు శారద, ఎర్రబెట్టితండా

బావి దగ్గర ఏడాదిలో 15 రోజులకు మించి పని ఉండదు. దీంతో నాట్లు పూర్తయిన తర్వాత బయట కూలీ పనులకు వెళ్లక తప్పేది కాదు. కానీ సంఘంలో చేరాక నాకు కుటీర పరిశ్రమ నడుపుకునేందుకు స్త్రీనిధి బ్యాంకు ద్వారా రుణాలు ఇచ్చారు. వచ్చిన డబ్బులతో 10 గొర్రెలు కొనుగోలు చేసి మా తండా చుట్టుపక్కల మేపుతున్నాను. ఇప్పుడు అవి 18 అయ్యాయి. ఎలాంటి ఇబ్బంది లేకుండానే ఆదాయం చేకూరుతుంది. బయటకు కూలీకి వెళ్లే బాధ తప్పింది.




దుకాణం కుటుంబాన్ని నడిపిస్తోంది

–దేవరుప్పల లావణ్య, బీబీనగర్

భర్త ఒక్కడే సంపాదిస్తే కుటుంబాన్ని ముందుకు నడపడం భారంగా ఉండేది. మహిళా సంఘంలో వచ్చిన రుణంతో ఓ కిరాణ దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్నాను. దుకాణం నిర్వహణతో వచ్చే ఆదాయంతో కుటుంబ అవసరాలు తీర్చుకుంటున్నాం. తీసుకున్న రుణ వాయిదాలు నెల నెలా చెల్లిస్తున్నాం.



సాగర్ సమాచారం



నాగార్జునసాగర్, న్యూస్‌టుడే


సాగర్ జలాశయ నీటిమట్టం:	500.20 అడుగులు
ఎడమకాల్వ ద్వారా నీటివిడుదల:	నిల్
కుడి కాల్వద్వారా నీటి విడుదల:	నిల్
ప్రధాన విద్యుత్ కేంద్రం ద్వారా నీటి విడుదల:	నిల్
సాగర్ జలాశయానికి నీటిరాక:	509 క్యూసెక్కులు
శ్రీశైలం జలాశయ నీటిమట్టం:	781.90 అడుగులు
శైలం జలాశయానికి నీటిరాక :	నిల్
ఎస్ఎల్బీసీ ద్వారా నీటివిడుదల :	362 క్యూసెక్యులు
సాగర్ జలాశయం నుంచి పూర్తి నీటి విడుదల	509 క్యూసెక్కులు

పులిచింతల సమాచారం



మేళ్లచెరువు, న్యూస్‌టుడే:


పులిచింతల జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం:	53.34 మీటర్లు
ప్రస్తుత నీటిమట్టం:	36.48 మీటర్లు
పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం:	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ:	3.70 టీఎంసీ లు
ఇన్‌ఫ్లో:	నిల్
అవుట్ ఫ్లో:	నిల్



మూసీ సమాచారం

కేతేపల్లి, న్యూస్‌టుడే:

మూసీ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిలువ సామర్థ్యం:	645 అడుగులు.
ప్రస్థుతం రిజర్వాయర్‌లో ఉన్న నీరు:	638.5 అడుగులు.
ప్రాజెక్టులోకి వస్తున్న ఇన్‌ఫ్లో:	300క్యూసెక్కులు.
కుడికాలువకు విడుదలవుతున్న నీరు :	లేదు.
ఎడమ కాలువకు విడుదలవుతున్న నీరు:	లేదు.
సూర్యాపేట తాగునీటి అవసరాలకు సరఫరా:	0.70 ఎంసీఎఫ్‌టీ (8క్యూసెక్కులు.)



శాలిగౌరారం సమాచారం

శాలిగౌరారం, న్యూస్‌టుడే

ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం–	21 అడుగులు.
ప్రస్తుత నీటి మట్టం–	20 అడుగులు.
ఇన్‌ఫ్లో–	90 క్యూసెక్కులు.
అవుట్ ఫ్లో:	
కుడి కాల్వ ద్వారా–	40 క్యూసెక్కులు.
ఎడమ కాల్వ ద్వారా–	నిల్.

ఐటీఐ కళాశాలలో ఖాళీ సీట్ల భర్తీకి కౌన్సెలింగ్

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలలో మిగిలిన ఖాళీ సీట్ల భర్తీ కోసం రెండో విడత ఆన్‌లైన్ అడ్మిషన్ కౌన్సెలింగ్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించినట్లు ఐటీఐ కళాశాలల జిల్లా కన్వీనర్ గోపాల్ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 28లోపు ఆన్‌లైన్ కౌన్సెలింగ్‌లో పాల్గొని దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

నవరాత్రోత్సవాలకు అనుమతి తప్పనిసరి

జిల్లా పోలీసు శాఖ ఉత్తర్వులు జారీ నేటి నుంచి దరఖాస్తులు లభ్యం

సూర్యాపేట అర్బన్, న్యూస్‌టుడే: వినాయక చవితిని పురస్కరించుకొని గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలనుకుంటున్నారా..? అయితే విగ్రహ ప్రతిష్ఠాపన, పందిళ్ల ఏర్పాటు, విద్యుత్తు అన్నింటికీ అనుమతి తీసుకోవాల్సిందే. ఇందుకు సమీపంలోని పోలీస్ స్టేషన్లో ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును పరిశీలించి డీఎస్పీ అంగీకరించిన తరువాతనే గణనాథుడి విగ్రహాలను ప్రతిష్ఠించుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు జిల్లా పోలీసుశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. బుధవారం నుంచి దరఖాస్తు ఫారాలు లభ్యమవుతాయని, దరఖాస్తు చేసుకోవాలని పోలీసులు చెబుతున్నారు.

దరఖాస్తు చేసుకోవాలిలా..

వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలనుకునే నిర్వాహకులు గ్రామ స్థాయిలో అయితే మండల పోలీసు స్టేషన్, పట్టణ ప్రజలు టౌన్ పోలీసు స్టేషన్‌కు వెళ్లి 'పోలీసు అనుమతి దరఖాస్తు ఫారం' పూరించాలి. అందులో దరఖాస్తుదారుడి, తండ్రి పేరు, వయస్సు, కులం, వృత్తి, తదితర అంశాలను పూరించాలి. గణేశ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసే స్థలం, ఎత్తు, బరువు, ఉత్సవాలు ప్రారంభించే, నిమజ్జనం చేసే తేదీ, స్థలం వివరాలను దరఖాస్తులో తెలపాలి.



మండపాల ఏర్పాటు.. నియమాలు

విగ్రహాల ఏర్పాటుకు శాశ్వత నిర్మాణాలు చేపట్టకూడదు.

మండపాల నిర్మాణంలో మేలురకమైన వస్తువులను మాత్రమే వాడాలి. ప్రజల తాకిడీ, వర్షం కురిసినప్పుడు కూలిపోవద్దు.

రాత్రి 10 గంటల తరువాత పట్టణ డీఎస్పీ అనుమతి లేకుండా ఎటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించకూడదు.

లక్కీ డ్రా, జూదం, మద్యపానం, అసాంఘిక కార్యక్రమాలు, డబ్బు వసూళ్లకు ఆస్కారం లేదు.

విద్యుత్తు విషయంలో అనుమతి తీసుకొని జాగ్రత్తలు వహించాలి.

భక్తులు సందర్శించే సమయంలో వరుస విధానంగా ఉండే విధంగా వలంటీర్లను నియమించుకోవాలి.

ఊరేగింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు

విగ్రహ ప్రతిష్ఠాపన, ఊరేగింపునకు ముందస్తుగా వాహనం సమకూర్చుకుంటే.. ఆ వాహనం వివరాలను పోలీసు స్టేషన్‌లో ఇవ్వాలి. నిమజ్జనానికి ఉపమోగించే వాహనం పేరు, రిజిస్ట్రేషన్ నెంబర్, యాజమాని పేరు, చిరునామా తదితర వివరాలను తెలపాలి.

ఊరేగింపు సమయంలో వాహనాలకు సౌండ్ బాక్స్‌లను అమర్చరాదు.

సంగీత పరికరాలు, డీజేలకు అనుమతి లేదు.

ఊరేగింపు వాహనంలో ఎటువంటి మత్తు పదార్థాలు, మత్తు పానీయాలను నిల్వ చేయరాదు.

ఊరేగింపు వాహనంపై ఎలాంటి రాజకీయ ప్రసంగాలు, నినాదాలు చేయరాదు.

ఊరేగింపు సమయంలో ఎలాంటి ఆయుధాలు, కత్తులు, కర్రలు, మరణాయుధాలు వెంట ఉంచుకోరాదు.

ఎటువంటి పేలుడు పదార్థాలను ఉపయోగించొద్దు.

బ్యానర్లు, గోడపత్రికలు ఏర్పాటుచేయొద్దు

సామరస్యంగా పండుగలు జరుపుకోవాలి: కలెక్టర్

సూర్యాపేట కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ నెల 25న వినాయక చవితితోపాటు సెప్టెంబరు 3న నిర్వహించే నిమజ్జనం, 2న జరుపుకునే బక్రీద్ పండుగను భక్తులు సామరస్యంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కె.సురేంద్రమోహన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పర్యావరణంతో పాటు నీటి వనరులను కలుషితం చేసే రసాయనాలైన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ఆదరించవద్దని ప్రజా ప్రతినిధులు, అధికారులకు సూచించారు. మట్టి విగ్రహాలను పూజించేలా ప్రజలను చైతన్యపరచాలని కోరారు. ప్రతి మండలంలో మూడు గ్రామ పంచాయతీలకు మట్టి విగ్రహాలను జిల్లా యంత్రాంగం సరఫరా చేస్తుందని చెప్పారు. జనహిత 94941 81920 కాల్‌సెంటర్‌కు ఈ నెల 23 సాయంత్రం 5 గంటల వరకు ఫోన్ చేస్తే ఇళ్లల్లో పూజలు నిర్వహించుకునే చిన్న మట్టి విగ్రహాలను పంపించనున్నట్లు తెలిపారు. విగ్రహాల నిమజ్జనానికి మూసీ నీటితో సూర్యాపేట పట్టణంలోని సద్దుల చెరువు, పిల్లలమర్రి చెరువులను నింపనున్నట్లు పేర్కొన్నారు. కోదాడ చెరువులో మట్టి విగ్రహాలను మాత్రమే నిమజ్జనం చేయాలని, ఇతర విగ్రహాలను కృష్ణానదికి తరలించనున్నట్లు స్పష్టం చేశారు. కోదాడ, మునగాల, మోతె ప్రాంతాల విగ్రహాలను తీసుకెళ్లే ప్రాంతాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, కోదాడ, సూర్యాపేట ఆర్డీవో కార్యాలయాల్లో కంట్రోల్‌రూంలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

డీజేలకు అనుమతి లేదు: ఎస్పీ

గణేశ్, బక్రీద్ పండుగలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ పరిమళహణ నూతన్ తెలిపారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని, మండపాల వద్ద అగ్నిప్రమాదాల నివారణకు జాగ్రత్తలు, విద్యుత్తు అనుమతులు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. డీజేలకు అనుమతి లేదని, విగ్రహాల వద్ద ఏర్పాటు చేసుకునే మైక్‌సెట్లకు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. విగ్రహాల వద్ద నిర్వహించే లడ్డూ వేలం పాటలో ఎలాంటి గందరగోళాలకు తావివ్వొద్దని కోరారు. అనంతరం శాంతి కమిటీ సభ్యులకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. సమావేశంలో సూర్యాపేట పురపాలిక అధ్యక్షురాలు గండూరి ప్రవళిక, డీఆర్వో పి.యాదిరెడ్డి, ఏఎస్పీ గంగారామ్, ఆర్డీవో ఎస్.మోహన్‌రావు, డీఎస్పీలు సునీతామోహన్, రమణారెడ్డి, కోదాడ, సూర్యాపేట ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ రాజకీయ పార్టీలకు చెందిన శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



శాంతి కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావుకు మట్టి వినాయక విగ్రహాన్ని అందిస్తున్న కలెక్టర్ కె.సురేంద్రమోహన్

ప్రత్యేక శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులను పోటీ పరీక్షలకు సంసిద్ధం చేసేందుకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న జనరల్ స్టడీస్ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి రుద్రంగి రవి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో డిజిటలైజేషన్ అధికారి సంపత్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రేపాల శ్రీనివాస్, శిక్షణ సమన్వయకర్త శ్రీను, అధ్యాపకులు శ్రీనివాస్, హేమచందర్, మహేష్, శ్రీనివాసరెడ్డి, బ్రహ్మాచారి, రాంమూర్తి, అంజయ్య, రమణారెడ్డి పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో మాట్లాడుతున్న జిల్లా ఇంటర్ విద్యాధికారి రవి



న్యూస్‌టుడే, నీలగిరి

నల్గొండ మీదుగా వెళ్లే రైళ్ల రాకపోకల వివరాలు

నల్గొండలో విచారణ ఫోన్... 08682 22439

సికింద్రాబాద్ నుంచి(నల్గొండ) గుంటూరు వైపు

రైలు నంబరు	రైలు పేరు	బయలుదేరు సమయం
22118	డబుల్ డెక్కర్ (మంగళ,శుక్రవారం)కాచిగూడ	07.20
12806	జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్	08.56
77674	పుషపుల్ ప్యాసింజర్ (ఆదివారం మినహా)	11.40
17203	భావానగర్ ఎక్స్‌ప్రెస్ (ఆదివారం మాత్రమే)	12.15
57651	రేపల్లే ప్యాసింజర్	13.08
17230	శబరి ఎక్స్‌ప్రెస్	13.30
12748	పల్నాడు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్	16.54
12704	ఫలక్‌నామా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్	17.40
17016	విశాఖ ఎక్స్‌ప్రెస్	18.30
12604	చెన్నయ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్	18.55
12734	నారాయణాద్రి ...	19.38
77675	పుష్‌పుల్ ప్యాసిజర్.. (గురువారం మినహా)	21.52
57620	డెల్టా ఫాస్ట్ ప్యాసింజర్...	23.05
22881	భువనేశ్వర్‌ఎక్స్‌ప్రెస్(గురువారం)	23.10
17256	నర్సాపూర్	23.57
17222	లోక్‌మాన్యతిలక్ (శుక్ర,సోమవారం) కాకినాడ	03.50
17232	నాగర్‌సోల్ (శని,సోమవారం)	01.00

గుంటూరు(నల్గొండ) నుంచి సికింద్రాబాద్ వైపు

రైలు నంబరు	రైలు పేరు	బయలుదేరు సమయం
17255	నర్సాపూర్....	02.19
12603	చెన్నయ్ సూపర్‌ఫాస్ట్ ...	02.50
57619	డెల్టా ఫాస్ట్ ప్యాసింజర్ ...	03.30
12733	నారాయణాద్రి	03.45
17015	విశాఖ ...	04.05
77678	పుష్‌పుల్ (శుక్రవారం లేదు)	06.15
12703	ఫలక్‌నామా సూపర్‌ఫాస్ట్	06.40
12747	పల్నాడు....	08.20
17229	శభరి ...	10.00
57652	రేపల్లే ప్యాసింజర్....	13.20
17204	భావానగర్	11.36
22882	పూణే ఎక్స్‌ప్రెస్ (బుధవారం) ...	14.20
22117	డబుల్‌డెక్కర్ (కాచిగూడ)	15.38
12805	జన్మభూమి ...	16.00
77673	పుషపుల్ ప్యాసింజర్ (ఆదివారం మినహా)	17.34
17231	నాగర్‌సోల్ (శుక్ర, సోమవారం)	16.40
17221	లోక్‌మాన్యతిలక్(కాకినాడ నుంచి) బుధ,శనివారం	16.40

ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకున్న బాధితులు

రెండు గంటల పాటు హాలు ఎదుట ధర్నా, బైఠాయింపు



హాలులోకి చొచ్చుకుని వస్తున్న రైతులను అడ్డుకుంటున్న పోలీసులు

భువనగిరి, భువనగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: బస్వాపురం, గంధమల్ల జలాశయ నిర్మాణంలో భాగంగా ముంపునకు గురవుతున్న గ్రామాల ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన అభిప్రాయ సేకరణను రైతులు అడ్డుకున్నారు. భువనగిరి మండలం రాయగిరిలో సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాలులో అధికారులు మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ప్రధాన ద్వారం వద్ద వివిధ పార్టీల ఆధ్వర్యంలో వేర్వేరుగా ఆందోళనకు దిగారు .మొదట నిర్ణయించిన ప్రకారమే జలాశయం నిర్మాణం జరగాలని.. గ్రామాలను ముంపునకు గురి చేయొద్దని.. సీఎం డౌన్ డౌన్., జిల్లా కలెక్టర్ బయటకు రావాలంటూ నినాదాలు చేశారు. నష్టపరిహారం ఎంత చెల్లిస్తారో బహిరంగంగా ప్రకటించిన తర్వాతే భూసేకరణ జరగాలని పట్టుబట్టారు. హాలులోకి చొచ్చుకొని వెళ్లేందుకు ప్రయత్నం చేయగా ఏసీపీ మోహన్‌రెడ్డి, సీఐ అర్జునయ్య, ఎస్ఐ రాజశేఖర్ తన సిబ్బందితో అడ్డుకున్నారు. తమ గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని తెలిసి ఆడపిల్లలకు పెళ్లి సంబంధాలు కూడా రావడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. అప్పులు కూడా పుట్టడం లేదన్నారు. పుట్టి, పెరిగిన తమ ఊరు కళ్ల ముందే ముంపునకు గురవుతుందంటే భరించలేకపోతున్నామని, ఈ విషయం విని తట్టుకోలేక చాలా మంది మనస్తాపానికి గురై, గుండె ఆగి పోయి మృతి చెందిన ఘటనలు చాలా జరిగాయన్నారు.



హాజరైన విశ్రాంత ఇంజనీర్లు, జిల్లా అధికారులు

మా గ్రామాలు మునిగి పోవద్దు మంగమ్మ, లప్పనాయక్ తండా



మా గ్రామాలు ముంపునకు గురయితే తట్టుకోలేం.. పాత పద్ధతిలోనే జలాశయం నిర్మించి మమ్మల్ని కాపాడాలి. ప్రాణాలైనా అడ్డు పెడతాం..గ్రామాలను వదలి వెళ్లం. ఎమ్మెల్యే, ఎంపీలు మమ్ములను ఆదుకోవాలి. మా బాధలను అర్థం చేసుకోవాలి.

పరిహారం అందిన తర్వాతే భూములు వదలి పెడతాం

సత్యనారాయణ



మాకు మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించిన తర్వాతే భూములను వదలి పెడతాం. మొదట నిర్ణయించిన సామర్థ్యం ప్రకారమే జలాశయం నిర్మాణం జరగాలి. మా గ్రామాలను మాత్రం విడిచి వెళ్లేది లేదు. ఒక వేళ వెళ్లాలంటే మా ఇంటికి ఇల్లు, భూమికి భూమి, ఎకరాకు రూ.30 లక్షల పరిహారం అందించాలి. మమ్ములను అన్యాయం చేస్తే మేము సహించేది లేదు.

దిక్కులేని వాళ్లమవుతాం లక్ష్మి, లప్పనాయక్‌తండా



మా గ్రామాలు మునిగిపోతే దిక్కు లేని వాళ్లమవుతాం. ప్రభుత్వం ఇచ్చే చాలీచాలని పరిహారంతో మాకు వేరే ప్రదేశంలో భూములు, స్థలాలు లభ్యం కావు. అందుకే మా గ్రామాలను ముంపుకు గురి కానివ్వం. వ్యవసాయ భూముల వరకు అయితే ఒప్పుకుంటాం. వాటికి కూడా మార్కెట్ ధరను చెల్లించాలి.

సమావేశంలో మాట్లాడిన అధికారులు, ప్రజాప్రతినిధుల అభిప్రాయాలిలా..

పర్యావరణ అనుమతులకే ప్రజాభిప్రాయ సేకరణ

– అనితా రామచంద్రన్, జిల్లా కలెక్టరు

ఈ సమావేశం ప్రాజెక్టు నిర్మాణం వల్ల పర్యావరణానికి ఏమైనా ముప్పు వాటిల్లుతుందా అనే దానిపైనే. పరిహారం కోసం నిర్వాసితులు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదు. మీ గ్రామానికి వచ్చి మీతో చర్చించాకే పరిహారంపై తుది నిర్ణయం తీసుకుంటాం. ఈ సమావేశంలో మొత్తం 93 మంది తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వీరు మాట్లాడిన అంశాలన్నింటినీ క్రోడీకరించి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖకు నివేదిస్తాం.

ప్రభుత్వాలు తాత్కాలికం.. ప్రాజెక్టులు శాశ్వతం

–బూర నర్సయ్యగౌడ్, ఎంపీ, భువనగిరి

భవిష్యత్‌లో ఏ పార్టీ అయినా అధికారంలోకి రావొచ్చు. కానీ ప్రాజెక్టులు శాశ్వతంగా నిలిచిపోతాయి. రాజకీయాలు చేయకుండా ప్రభుత్వానికి అన్ని పార్టీలు సహకరించాలి. భావితరాల భవిష్యత్ కోసం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కంకణం కట్టుకున్నారు. మల్లన్నసాగర్ ద్వారా గంధమల్ల, బస్వాపూర్ జలాశయాలు పూర్తయితే యాదాద్రి జిల్లాలో ప్రతి గుంట భూమి సాగవుతుంది. నిర్వాసితులకు నూరు శాతం న్యాయం చేస్తాం. యాదాద్రి మరో కోనసీమగా తయారవుతుంది.

మూసీతో అనుసంధానం చేయాలి -ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ

బస్వాపూర్ జలాశయాన్ని మూసీ నదితో అనుసంధానం చేయాలి. మూసీతో వచ్చే కాలుష్యాన్ని కొంతవరకైనా నియంత్రించేందుకు దోహదపడుతుంది. జలాశయాల నిర్మాణం పూర్తవుతే శాశ్వత కరవు తొలుగుతుంది. సాంకేతికంగా ఇబ్బందులపై ఇంజినీర్లు సమగ్ర అధ్యయనం చేయాలి. భవిష్యత్‌లో ప్రమాదం జరగకుండా చూడాలి.

పునరావాసం కల్పించాకే..

–పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్యే, భువనగిరి

బస్వాపూర్ ముంపు బాధితులకు పునరావాసం కల్పించాకే జలాశయ నిర్మాణం పనులు చేపడుతాం. బీఎన్ తిమ్మాపూర్ బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం. పాత ఊరు స్థానంలో కొత్త ఊరు నిర్మిస్తాం. అన్ని సౌకర్యాలు కల్పిస్తాం. ఇది నా బాధ్యత. వదంతులు నమ్మొద్దు. వారు సంతోషంగా పునరావాస గ్రామానికి వెళ్లాకే పనులు చేపట్టేలా చేస్తాం. ఊరి విడిచి వెళ్లే బాధ వర్ణణాతీతం. ఏ విధంగా అధిక లబ్ధి జరుగుతుందో ఆలోచించి వారికి న్యాయం చేస్తాం. ఈ జలాశయాలు పూర్తయితే శాశ్వతంగా కరవు తొలగిపోతుంది.

నష్ట నివారణ చర్యలు చేపడుతాం

–కర్నె ప్రభాకర్, ఎమ్మెల్సీ

ఏ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినా కొందరికి నష్టం జరగక తప్పదు. రూ.వేలకోట్లతో ప్రాజెక్టులు చేపడుతున్న ప్రభుత్వం నిర్వాసితులకు పూర్తిగా అండగా ఉంటుంది. ఫ్లోరోసిస్‌తో ఉమ్మడిజిల్లా ప్రపంచ పర్యాటక కేంద్రంగా మారింది. శాశ్వత కరవుకు చిరునామాగా నిలిచింది. ఎన్నికల మేనిఫెస్టోగా మిగిలిన గంధమల్ల, బస్వాపూర్ జలాశయాల నిర్మాణంతో సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది.

సాగునీటి కష్టాలు తొలుగుతాయి

కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే, మునుగోడు

కాళేశ్వరం ప్రాజెక్టు 15, 16 ప్యాకేజీలతో జిల్లాలో సాగునీటి కష్టాలు తీరుతాయి. ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. నా నియోజకవర్గంలో 6531 ఎకరాలకు సాగునీరు అందుతుంది. అందరూ సహకరించాలి. ముంపు బాధితులను కలిసికట్టుగా ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

2.37 లక్షల ఎకరాలకు సాగునీరు

– హరిరాం, సీఈ, కాళేశ్వరం ప్రాజెక్టు

కాళేశ్వరం ప్రాజెక్టులోని 15, 16 ప్యాకేజీలతో భువనగిరి, ఆలేరు, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల పరిధి 12 మండలాలకు లబ్ధి చేకూరుతుంది. ఈ జలాశయాలతో 2.37లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. 120 రోజుల పంట కాలానికి పూర్తి స్థాయిలో నిరంతరం సాగునీరు అందించేలా రూపొందించాం. ఈ ప్రాజెక్టుతో పర్యావరణ దుష్పరిణామాలు ఉంటాయా అన్న విషయం చర్చించేందుకే ఈ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాం.

నదితో అనుసంధానంలేని రిజర్వాయర్లపై అధ్యయనం చేశారా?

–కొమ్మిడి నర్సింహారెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే

ప్రపంచంలో ఏ ప్రాజెక్టు అయినా నదితో అనుసంధానమయ్యే నిర్మాణం జరుగుతుంది. కానీ ఈ రెండు జలాశయాలు నదితో సంబంధం లేకుండా ప్రభుత్వం నిర్మిస్తానంటోంది. దీని వల్ల కలిగే అనర్థాలపై అధికారులు అధ్యయనం చేశారా? ముంపు గ్రామాల ప్రజలకు ప్రాజెక్టులపై అవగాహన కల్పించారా? మేం ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు. అయినా పూర్తి పునరావాస ప్యాకేజీ ప్రకటించిన తర్వాతే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలి

సాగునీటి ప్రాజెక్టులతోనే అభివృద్ధి

–మేడిరెడ్డి శ్యాంప్రసాద్‌రెడ్డి, విశ్రాంత ఇంజినీర్ల ఫోరం ప్రధాన కార్యదర్శి

సాగునీటి ప్రాజెక్టులతోనే ఏ ప్రాంతమైనా అభివృద్ధి సాధ్యమవుతుంది. ఏఎంఆర్ ప్రాజెక్టులోనూ అడ్డంకులు వచ్చాయి. వాటిని అధిగమించి నిర్మించడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాకు సాగునీరందింది. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయని. సముద్రంలో వృథాగా కలుస్తున్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకునేందుకు చేపట్టిన ప్రాజెక్టు ఇది.

భూగర్భ జలాలు పెరుగుతాయి

–మేకల సత్తిరెడ్డి, విశ్రాంత ఎస్ఈ, నీటిపారుదలశాఖ

జిల్లాలో భూగర్భజల మట్టాలు పడిపోయాయి. 500 నుంచి వెయ్యి అడుగుల వరకు బోర్లు వేసినా చుక్కనీరు రాని పరిస్థితి. ప్రజల జీవనమే ప్రశ్నార్థకంగా మారింది. ట్యాంకర్లతో పశువులకు నీళ్లు తాపాల్సి వచ్చింది. చెరువుకుంటలు నింపి ఈ ప్రాజెక్టు పూర్తిచేస్తే భూగర్భజలాలు వృద్ధి చెందుతాయి.

గ్రామసభలు పెడతామని హామీ ఇస్తారా

–ఎలిమినేటి సందీప్‌రెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షుడు

గ్రామసభలు నిర్వహించి పరిహారం చెల్లిస్తామని హామీ ఇస్తారా. పరిహారం ఎంతిస్తారో తేల్చాలి. అందరినీ ఇక్కడికి పిలిచి ఇబ్బందిపెట్టే కన్నా బాధిత గ్రామాల్లో అభిప్రాయ సేకరణ జరిగితే బాగుండేది. రైతులు కోరినంత పరిహారాన్ని చెల్లించాలి. ఏ చట్ట ప్రకారం పరిహారం ఇస్తారో వివరణ ఇవ్వాలి.

పరిహారం, పునరావాసం గురించి తేల్చండి

–జహంగీర్, సీపీఎం జిల్లా కార్యదర్శి

ప్రాజెక్టులకు మేం వ్యతిరేకం కాదు. వీటితో ఆర్థికంగా, సామాజికంగా ఏ మేరకు ప్రభావం చూపుతుందో చర్చించాలి. జలాశయాల ముంపు బాధితుల్లో ఆందోళన నివృత్తి చేయాలి. ప్రజల మనోవేదనను అర్థం చేసుకోవాలి. పరిహారం ఎంతిస్తారో తేల్చాకే సర్వే మొదలుపెట్టాలి.

స్పష్టమైన హామీ ఇవ్వండి గోద శ్రీరాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి

నిర్వాసితులకు స్పష్టమైన హామీ ఇవ్వాలి. ఎకరాకు ఎంతిస్తారో చెప్పాలి. మార్కెట్ ధర ప్రకారం చెల్లించాలి. భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు ఇవ్వాలి. గతంలో సేకరించిన భూములకు ఇంత వరకూ పరిహారం ఇవ్వలేదు

ముంపు గ్రామాల వద్దే అభిప్రాయ సేకరణ జరగాలి

–నర్ల నర్సింగరావు, భాజపా జిల్లా కార్యదర్శి

అధికారులు, అధికార పార్టీనాయకులు, పోలీసులు, పాత్రికేయులతోనే అభిప్రాయ సేకరణ చేయడం సమంజసంకాదు. బయటముంపు బాధితులు ఆందోళన చేస్తుంటే ఇక్కడ చర్చవల్ల ప్రయోజనం ఉండదు. ముంపు బాధిత ప్రదేశంలోనే ప్రజలసమక్షంలో అభిప్రాయ సేకరణ చేయాలి.

పూర్తిస్థాయి అవగాహన కల్పించాకే -పశ్య పద్మ, రైతు సంఘం నాయకురాలు

ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించిన వివరాలు, ప్రజాభిప్రాయ సేకరణకు ఆన్‌లైన్‌లో పొందుపరిచిన నివేదికను తెలుగులో ముద్రించి బాధిత గ్రామాల్లో ప్రజలకు పంచి అవగాహన కల్పించాలి. ఆ తదుపరే అభిప్రాయ సేకరణ చేపట్టాలి.

అన్ని సౌకర్యాలు కల్పించాలి -ఎడ్ల సత్తిరెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్

మా గ్రామం మునిగిపోవడం ఖాయం. కానీ పునరావాసం కల్పించాకే పనులు చేపట్టాలి. అన్ని సౌకర్యాలతో కొత్త గ్రామాన్ని నిర్మించాలి. మార్కెట్ ధర ప్రకారం ఇళ్లు, భూములు కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వాలి.

అప్పు పుట్టడంలేదు.. పిల్లను ఇవ్వడంలేదు

–ఎడ్ల నారాయణరెడ్డి, నర్సింహాచారి, పిన్నం రాజు, బీఎన్ తిమ్మాపూర్ గ్రామం, బుజ్జి, భద్రునాయక్ లప్పనాయక్ తండా

మా గ్రామం మునిగిపోతుందని ఐదేళ్లుగా ప్రచారం జరుగుతోంది. పిల్లను ఇవ్వడంలేదు. చేసుకోవడం లేదు. అప్పు పుట్టడంలేదు. మా పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. తరతరాలుగా ఊరిని నమ్ముకుని బతుకుతున్నాం. మార్కెట్ రేట్ ప్రకారం పరిహారం ఇవ్వకుంటే ఆత్మార్పణం చేసుకుంటాం. కానీ ప్రాజెక్టును కట్టనివ్వం. పక్కనే ఉన్న వడపర్తిలోని ప్రభుత్వ స్థలంలో ఉన్న ఊరును ఉన్నట్లు నిర్మించాలి. ముంపునకు గురవుతున్న మూడెకరాల గ్రామాలను లబ్ధి పొందుతున్న 300 గ్రామస్థులు ఆదుకోలేరా. జలాశయం నిర్మించకముందే ఎంత డబ్బు ఇస్తారో స్పష్టం చేయాలి. మరో చోట కొనుకుంటాం. ఆ తదుపరి డబ్బు ఇచ్చినా లాభం లేదు.

'కాళేశ్వరం' ప్రాజెక్టుపై నేడు ప్రజాభిప్రాయ సేకరణ

చిట్యాల, న్యూస్‌టుడే: మండలంలో 'కాళేశ్వరం' సాగునీటి ప్రాజెక్టు కాల్వల నిర్మాణానికి సంబంధించి ఎదురయ్యే పర్యావరణ పరమైన ఇబ్బందులు, సమస్యలను తెలుసుకోవడానికి ఈనెల 23న చిట్యాలలోని శ్రీరాజరాజేశ్వరి ఫంక్షన్‌హాల్‌లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నామని నల్గొండ ఆర్డీవో ఇ.వెంకటాచారి తెలిపారు. ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా ఆయన మంగళవారం చిట్యాలకు వచ్చి, ఫంక్షన్‌హాల్‌ను సందర్శించారు. విలేకరులతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద గుండ్రాంపల్లిలో 49.35 ఎకరాలు, వెలిమినేడులో 16.32 ఎకరాలపైచిలుకు, సుంకెనపల్లిలో 21.37ఎకరాలు, పెద్దకాపర్తిలో 13.04ఎకరాల పైచిలుకు కలిపి మొత్తం 136 మంది రైతులకు చెందిన 101.29 ఎకరాల భూమిని ప్రాజెక్టు కోసం సేకరించనున్నామన్నారు. ఇందులో గుండ్రాంపల్లి, వెలిమినేడు గ్రామాల్లో ప్రభుత్వ భూమి 8.14 ఎకరాల పైచిలుకు ఉందన్నారు. జిల్లా పాలనాధికారి, జేసీ, ఎంపీ, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరు కానున్న పర్యావరణ నిపుణులు, అవగాహన కలిగినవారు తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చున్నారు. ప్రాజెక్టు కోసం సేకరించే భూమికి ధర నిర్ణయించే సమావేశం ఇది కాదని రైతులు అర్థం చేసుకోవాలన్నారు.

ముంపు గ్రామాల్లోనే ప్రజాభిప్రాయ సేకరణ జరగాలి

భువనగిరి అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో నిర్మించనున్న గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్‌ల ముంపు బాధితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని డీసీసీ అధ్యక్షుడు బూడిద బిక్షమయ్యగౌడ్ కోరారు. మంగళవారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. భూమి కోల్పోయిన వారికి భూమి, ఇల్లు కోల్పోయిన వారికి ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముంపు గ్రామాలలో చేతివృత్తులు, రైతు కూలీలకు జీవనోపాధి కల్పించాలన్నారు. ముంపు గ్రామాల్లోనే గ్రామసభల ద్వారా ప్రజాభిప్రాయసేకరణ చేపట్టి వాళ్ల అంగీకారం ద్వారా భూసేకరణ చేపట్టాలన్నారు.. ముంపు గ్రామాల్లో 144 సెక్షను పెట్టి ఇతరులు రాకుండా నియంతృత్వ చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందని ఆరోపించారు. అనవసరపు ఆర్భాటలకు ఖర్చులు పెడుతున్న ప్రభుత్వం నిర్వాసితులకు మాత్రం సరైన పరిహరం చెల్లించడం లేదన్నారు. ప్రాజెక్టులను కేసులతో అడ్డుకుంటున్నామనడం సరికాదని చెప్పారు. బాధితులకు సరైన నష్ట పరిహారం చెల్లించాలని మాత్రమే కోరుతున్నామన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం వ్యవసాయ కార్మికులకు జీవోనోపాధి నిమిత్తం రూ 5లక్షల పరిహారం, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు పోత్నక్ ప్రమోద్‌కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వామి, సత్యనారాయణ, శివకుమార్, వెంకటేశం, శ్రీనివాస్, బాలకృష్ణ, పాల్గొన్నారు.

పదోతరగతి

సాంఘికశాస్త్రం

★ పాఠ్యపుస్తకంలో అభ్యాసాల్లో ఇచ్చిన ప్రశ్నలను ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరు. వాటిలో చాలా తక్కువ శాతం ప్రశ్నలు మాత్రమే రావచ్చు. కాబట్టి ఇచ్చిన ప్రశ్నల స్వభావం తెలుసుకుని, జవాబులు రాయాలి.

★ ఒకే ప్రశ్నను వివిధ రూపాల్లో అడిగే అవకాశం ఉంది. జవాబు చదివే సమయంలోనే దానిపై రకరకాల ప్రశ్నలను తయారు చేసి పెట్టుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.

★ ఏ ప్రశ్నకు ఏ జవాబు రాయాలో, ఎలా రాయాలో తెలుసుకుని వాటిపై పట్టు సాధిస్తే పరీక్షలో ఎలాంటి ప్రశ్నకైనా తేలికగా జవాబు రాయగలుగుతారు.

ప్రతిభ

భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

ఒక మార్కు ప్రశ్నలు

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.



ప్ర: దక్కన్ పీఠభూమి సరిహద్దులను రాయండి.

జ. ఉత్తరాన: సాత్పురా పర్వతాలు, దక్షిణాన: నీలగిరి పర్వతాలు, తూర్పున: తూర్పు కనుమలు; పశ్చిమాన: పశ్చిమ కనుమలు దక్కన్ పీఠభూమికి సరిహద్దులుగా ఉన్నాయి.

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.

హిమాలయాలు - సమాంతర శ్రేణులు

	హిమాద్రి శ్రేణి	నిమ్న హిమాలయాలు	శివాలిక్ శ్రేణి
ఎత్తు	6100 మీ.	3700–4500 మీ.	900 – 1100 మీ.
ఉనికి	హిమాలయాల్లో అన్నిటి కంటే ఉత్తరాన ఉంది.	హిమాద్రి, శివాలిక్ శ్రేణుల మధ్యలో ఉంది.	అన్నింటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణి

ప్ర: హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి ఏది? దానికి ఉన్న మరో పేరేమిటి?

జ. 'హిమాద్రి శ్రేణి' హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి. దీనికి మరోపేరు 'ఉన్నత హిమాలయాలు.'

దేశంలో అత్యంత పొడవైన కాలువ..?



రచయిత
బొమ్మిడి నారాయణరావు
విషయ నిపుణులు

ప్ర: దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? ఇది ఏ రాష్ట్రానికి నీరు అందిస్తుంది?

జ. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఇందిరా గాంధీ కాలువ. ఇది ముఖ్యంగా రాజస్థాన్‌కు నీరు అందిస్తుంది.

ప్ర: శివాలిక్ పర్వతాలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న పేర్లను తెలపండి.

జ. జమ్మూ ప్రాంతంలో జమ్మూ కొండలనీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మి కొండలనీ, అసోంలో కచార్ అనీ పిలుస్తారు.

ప్ర: డూన్ అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.

జ. నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డూన్'లు అంటారు

ఉదా: డెహ్రాడూన్.

ప్ర: 'భారతదేశం ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఎందుకు ఉపయోగిస్తారు?

జ. భారతదేశానికి మూడువైపులా నీరు ఉన్న కారణంగా, దక్షిణ భారతదేశాన్ని ఉద్దేశించి 'ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఉపయోగిస్తారు.

ప్ర: అండమాన్ నికోబార్ దీవుల్లో అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులేవి?

జ. నార్కొండం, బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.

ప్ర: ప్రపంచ పటంలో భారతదేశాన్ని గుర్తించాలంటే ఏయే అక్షాంశ, రేఖాంశాలు మనకు తెలియాలి?

జ. $8^{\circ}4' - 37^{\circ}6'$ ఉత్తర అక్షాంశాలు, $68^{\circ}7' - 97^{\circ}25'$ తూర్పు రేఖాంశాలు మనకు తెలిస్తే, ప్రపంచ పటంలో భారతదేశాన్ని సులభంగా గుర్తించవచ్చు.

ప్ర: రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ఏమని అంటారు?

జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'అంతర్వేది' అని అంటారు.


ప్ర: గోవా వెళితే మనకు తారసపడే తీర ప్రాంతమేది?

జ. గోవా వెళితే మనకు కొంకణ తీరం తారసపడుతుంది.


ప్ర: పూర్వాంచల్ పర్వతాలు అని వేటిని పిలుస్తారు?

జ. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయాలను పూర్వాంచల్ పర్వతాలు అంటారు.

ప్ర: కింది చిత్రంలో పేర్కొన్న పగటి సమయాలను పరిశీలించి, వాటికి సంబంధించిన నగరాలను (ఢిల్లీ, లండన్) గడుల్లో రాయండి.



జ.



నాలుగు మార్కుల ప్రశ్న

ప్ర: 'భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' - ఈ వాక్యాన్ని ఎలా సమర్థిస్తారు?

జ. హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర వాటి ఉప నదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారంతో ఉండి, ఎక్కువ దిగుబడిని ఇస్తాయి.

- పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాలంత సారవంతమైనవి కావు.
- ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు. ఇవి ఎప్పుడూ నీటితో ఉంటాయి.
- దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు కావు. ఇక్కడ రెండో పంటకు సాగు నీటి కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడవలసి వస్తుంది.
- మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల 'భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' అనే వాక్యాన్ని నేను సమర్థిస్తాను.

ముఖ్యమైన ప్రశ్నలు

1) తూర్పు, పశ్చిమ తీర మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలను రాయండి.
2) హిమాలయాలు భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?
3) భాబర్, టెరాయిల మధ్య తేడాలను రాయండి.

BANK EXAMS

General Awareness

Sovereign Gold Bonds issued by..



Writer:
A. Veeraswami
Subject Expert

1. Sovereign Gold Bond 2017 – 2018 Series II issued as per the announcement of RBI on 6 July 2017. These bonds issued by RBI on behalf of ....
1) SBI 2) World Bank 3) Muthoot Finance 4) Government of India 5) SEBI

2. The SGB (Sovereign Gold Bond) issued to the buyers on ....
1) 23 July 2) 31 July 3) 1 August 4) 13 July 5) 28 July

3. The RBI sold the SGB to buyers through .....
1) banks 2) designated Post Offices 3) recognized Stock Exchanges 4) Stock Holding Corporation of India Limited (SHCIL) 5) All of above

4. The person / entity eligible to buy SGB Bonds is / are ....
1) Individuals 2) HUFs 3) Trusts 4) Universities and Charitable Institutions 5) All of above

5. SGB will be denominated in multiples of gram(s) of gold with a basic unit of ....
1) 3 grams 2) 8 grams 3) 10 grams 4) 1 gram 5) 12 grams

6. Under the Sovereign Gold Bond 2017 - 18 Series II, instead of buying physical gold, Indian residents can buy the Gold Bonds. These Bonds would be issued for the term of 8 years with exit option from ....
1) 5th year 2) 1st year 3) 4th year 4) 2nd year 5) 3rd year

7. Maximum amount of gold that can be subscribed by person / HUF per fiscal year under SGB scheme as announced on 26 July 2017 is ....
1) 100 gms 2) 1000 gms 3) 4000 gms 4) 2000 gms 5) 250 gms

8. Maximum amount of gold that can subscribe by trust and similar entities in SGB scheme as per the notification given by the government is ....
1) 50 kgs 2) 80 kgs 3) 20 kgs 4) 40 kgs 5) 30 kgs

9. Wrong statement regarding SGB (Sovereign Gold Bond) scheme is ....
1) Bonds are eligible for conversion into DEMAT form
2) Bonds will be tradable on stock exchanges
3) the interest accrued on Gold Bonds shall not be taxable under Income Tax Act,1961
4) Capital gains tax arising on redemption of SGB to an individual has been exempted
5) KYC (Know Your Customer) compulsory to buy

10. Under the Sovereign Gold Bonds 2017-18 Series Scheme, investors earn interest rate up to .... payable semi-annually on the initial value of investment.
1) 2.50 % per annum 2) 1.50 % per annum 3) 8.50 % per annum 4) 4.50 % per annum 5) 7.50 % per annum

11. SGB can be used as collateral for loans and for this purpose LTV ratio is to be set equal to ordinary gold loan mandated by the RBI from time to time. In this context, LTV stands for ....
1) LIBOR-to-value 2) linked-to-value 3) liability-to-value 4) loan-to-value 5) locker rent-to-value

12. On 6 July 2017, RBI released Compendium of Guidelines for Small Finance Banks - Financial Inclusion and Development. As per it, Small Finance Banks required to open at least .... of its branches in unbanked rural centers
1) 5% 2) 40% 3) 50% 4) 15% 5) 25%

13. Small Finance Banks required to extend 75% of its ANBC to priority sector. In this context, ANBC stands for ....
1)Average Net Bank Credit
2)Adjusted Net Batch Credit
3) Adjusted Nil Bank Credit
4) Adjusted Net Bank Credit
5) Allotment Net Bank Credit

14. Total Agricultural advances must be .... of ANBC given by Small Finance Banks
1) 24% 2) 60% 3) 15% 4) 32% 5) 18%

15. Within the 18 percent target for Agriculture, a target of .... of ANBC is prescribed for Small and Marginal Farmers by Small Banks.
1) 4% 2) 6% 3) 8% 4) 2% 5) 1%

16. Advances to weaker sections is the part of Priority Sector holding. What percentage of ANBC must be given to weaker section people by the Small Finance Banks (SFB)?
1)10% 2) 20% 3) 25% 4) 15% 5) 12%

17. A target of .... percent of ANBC must be given to micro enterprises as part of Priority Sector Lending by SFBs.
1) 7.5% 2) 10.5% 3) 6.8% 4) 8.2% 5)10.5%

18. Operating Guidelines for Small Finance banks issued by RBI on 6 October 2016. The guidelines for Licensing of Small Finance Banks earlier passed by RBI on...
1) 1 June 2016 2) 26 February 2016 3) 1 February 2014 4) 21 December 2015 5) 27 November 2014

19. Minimum Capital Requirement for Small Finance Banks is .... as per the guide lines issued on 6 October 2016.
1) 9% 2) 10% 3) 15% 4) 21% 5) 11.5%

20. Tier 1 common capital ratio is a measurement of a bank's core equity capital compared with its total risk-weighted assets that signifies a bank's financial strength. As per operating guidelines, for Small Finance Banks, the Common Equity Tier 1 is .... ?
1) 7% 2) 8.5% 3) 10% 4) 9.8% 5) 6%

21. The Minimum paid-up equity capital for small finance banks shall be.....?
1) Rs.1,000 crore 2) Rs.5,000 crore 3) Rs.500 crore 4) Rs.10 crore 5) Rs.100 crore

Key

1-4	6-1	11-4	16-1	21-5.
2-5	7-3	12-5	17-1	
3-5	8-3	13-4	18-5	
4-5	9-3	14-5	19-3	
5-4	10-1	15-3	20-5	

ఉద్యోగాలు Jobs



భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

బెంగళూరులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ టెక్నికల్ అప్రెంటిసెస్ (డిప్లొమా హోల్డర్లు) పోస్టుల భర్తీకి వాక్- ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

- ✦ ఖాళీలు: టెక్నీషియన్ అప్రెంటిసెస్ - 310.
- ✦ వ్యవధి: ఏడాది.
- ✦ విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ సివిల్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్.
- ✦ అర్హత: సంబంధిత విభాగంలో (2015 తర్వాత) డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
- ✦ స్టైపెండ్: నెలకు రూ.4000 చెల్లిస్తారు.
- ✦ ఎంపిక: 21 ఆగస్టు నుంచి 31 ఆగస్టు వరకు నిర్వహించే ఇంటర్వ్యూల ఆధారంగా.
- ✦ ఇంటర్వ్యూ వేదిక: భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ డివిజన్, మైసూరు రోడ్, బెంగళూరు - 560026.
- ✦ అర్హులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో ఇంటర్వ్యూకి హాజరుకావొచ్చు.

చివరి తేదీ: **31 ఆగస్టు**

వెబ్‌సైట్: **www.bheledn.com**

ఇస్రోలో ఖాళీలు

మహేంద్రగిరి (తమిళనాడు)లో ఇస్రోకి చెందిన ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ ట్రేడ్ అండ్ టెక్నీషియన్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 139 (ట్రేడ్ అప్రెంటిస్ - 80, టెక్నీషియన్ అప్రెంటిస్ - 59)
- ✦ అర్హత: పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్/ బ్రాంచ్‌లో ఐటీఐ/ ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 35 ఏళ్లకు మించకూడదు.
- ✦ ఎంపిక: అకడెమిక్ మెరిట్ ఆధారంగా.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్‌లో సూచించిన నమూనాలో పూర్తి వివరాలు జత చేసి పంపాలి.
- ✦ చిరునామా: ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్‌సీ), మహేంద్రగిరి, తిరునల్వేలి జిల్లా, తమిళనాడు

✦ చివరి తేదీ: **2 సెప్టెంబరు**

✦ వెబ్‌సైట్: **www.iprc.gov.in**

ఐఐటీ, మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 32.
- ✦ రిజిస్ట్రార్ - 1.
- ✦ సిస్టమ్స్ ఇంజినీర్ - 1.
- ✦ సెక్యూరిటీ ఆఫీసర్ - 1.
- ✦ జూనియర్ ఇంజినీర్ - 3.
- ✦ స్టాఫ్ నర్స్ - 4
- ✦ జూనియర్ టెక్నీషియన్ - 12.
- ✦ జూనియర్ అసిస్టెంట్ - 10.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 8 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- ✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.iitm.ac.in**

మరింత విద్యా ఉద్యోగ సమాచారం కోసం చూడండి..
www.eenadupratibha.net

ముఖ్యమైన తేదీలు

- ★ హార్టిసెట్ - 2017కు దరఖాస్తు చేయడానికి: *31 ఆగస్టు*
- ★ ఇస్రోలో అప్రెంటిస్ ఖాళీలకు దరఖాస్తు చేయడానికి: *2 సెప్టెంబరు*
- ★ దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులోని ఖాళీలకు: *15 సెప్టెంబరు*
- ★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేయడానికి: *4 సెప్టెంబరు*

ప్రతిభ

ఇస్రోలో అప్రెంటీస్‌లు...

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు పలు విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 15116
- ✦ జూనియర్ ఇంజినీర్ (సివిల్ - 70, మెకానికల్ - 15)
- ✦ పట్వారీ - 140
- ✦ లీగల్ అసిస్టెంట్ - 13
- ✦ స్పెషల్ ఎడ్యుకేటర్ - 1540
- ✦ ప్రైమరీ టీచర్ - 4366
- ✦ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ - 496
- ✦ అసిస్టెంట్ టీచర్ (నర్సరీ - 320, ప్రైమరీ - 1394)
- ✦ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ - 919
- ✦ డ్రాయింగ్ టీచర్ - 295
- ✦ డొమెస్టిక్ సైన్స్ టీచర్ - 199
- ✦ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ): హోమ్‌సైన్స్ - 114, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 160, ఫైన్ ఆర్ట్స్ - 30, మ్యూజిక్ - 1, బయాలజీ - 15, కెమిస్ట్రీ - 21, కామర్స్ - 28, ఎకనామిక్స్ - 32, ఇంగ్లిష్ - 156, హిందీ - 179, హిస్టరీ - 205, పొలిటికల్ సైన్స్ - 203, సంస్కృతం - 48, జాగ్రఫీ - 69, మ్యాథ్స్ - 20, ఫిజిక్స్ - 18, పంజాబీ - 3, ఉర్దూ - 2, అగ్రికల్చర్ - 1, సోషియాలజీ - 83.
- ✦ ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ): ఇంగ్లిష్ - 678, మ్యాథ్స్ - 610, నేచురల్ సైన్స్ - 416, సోషల్ సైన్స్ - 603, బెంగాలీ - 1, హిందీ - 422, పంజాబీ - 214, సంస్కృతం - 254, ఉర్దూ - 213.
- ✦ ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ గైడెన్స్ కౌన్సెలర్ - 432
- ✦ మ్యూజిక్ టీచర్ - 46
- ✦ దరఖాస్తు: 25 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
- ✦ ఎంపిక: రాతపరీక్ష (టైర్ - 1, టైర్ - 2) ఆధారంగా.

✦ చివరి తేదీ: **15 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **dsssonline.nic.in**

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ ఖాళీలు: రిస్క్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ - 7 (క్రెడిట్ రిస్క్ - 3, ఆపరేషనల్ రిస్క్ - 2, మార్కెట్ రిస్క్ - 2)
- ✦ అర్హత: ఏదైనా డిగ్రీతోపాటు ఎంబీఏ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ
- ✦ వయసు: 30 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.
- ✦ **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
- ✦ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) - 1. సీఏ ఉత్తీర్ణతతోపాటు 15 ఏళ్ల అనుభవం అవసరం.
- ✦ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) - 1. ఇంజినీరింగ్ డిగ్రీ లేదా ఎంసీఏ ఉత్తీర్ణులైనవారు అర్హులు. అనుభవం ఉండాలి.
- ✦ ప్రిన్సిపల్ - స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజ్ - 1. ఎకనామిక్స్/ కామర్స్‌లో పీజీ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంబీఏ (ఫైనాన్స్)/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 2 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- ✦ ఎంపిక: రాతపరీక్ష/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
- ✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 12 సెప్టెంబరు
- ✦ చిరునామా: ది అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఐఆర్ అండ్ హెచ్‌ఆర్‌డీ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లోక్‌మంగల్, 1501, శివాజీ నగర్, పుణె - 411 005

✦ వెబ్‌సైట్: **www.bankofmaharashtra.in**

టీచింగ్ పోస్టులు

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 16
- ✦ టీచింగ్ - 9. ప్రొఫెసర్ - 1, అసోసియేట్ ప్రొఫెసర్ - 3, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 5

అర్హత: 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీతోపాటు పీహెచ్‌డీ, బోధన/ రిసెర్చ్‌లో అనుభవం అవసరం.

నాన్ టీచింగ్ పోస్టులు: 7

- ✦ సైకియాట్రిక్ సోషల్ వర్కర్ - 1, డేటా ఎంట్రీ ఆపరేటర్ - 1, స్టెనోగ్రాఫర్ - 5.
- ✦ ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

✦ చివరి తేదీ: **31 ఆగస్టు**

వెబ్‌సైట్: **www.tiss.edu**

మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ ఖాళీలు: 36
- ✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (హెచ్‌ఆర్) - 12. అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ/ పీజీ డిగ్రీ లేదా పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్ లో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (మార్కెటింగ్) - 24. అర్హత: 60 శాతం మార్కులతో ఎంఎస్సీ (అగ్రికల్చర్) లేదా తత్సమాన అర్హత అవసరం. లేదా మార్కెటింగ్/ అగ్రిబిజినెస్ మార్కెటింగ్/ ఇంటర్నేషనల్ మార్కెటింగ్/ రూరల్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ/ పీడీజీబీఎం ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- ✦ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

✦ చివరి తేదీ: **6 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.nationalfertilizers.com**


అసిస్టెంట్ ప్రొఫెసర్లు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 224 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ అగ్రికల్చర్ - 186 (6 లైబ్రరీ సైన్స్ పోస్టులతో కలిపి). అర్హత: అగ్రికల్చరల్ ఎకనామిక్స్/ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్/ అగ్రికల్చరల్ మైక్రోబయాలజీ/ ఆగ్రోనమీ/ క్రాప్ ఫిజియాలజీ/ ఎంటమాలజీ/ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్/ హార్టికల్చర్/ ప్లాంట్ పాథాలజీ/ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ అండ్ బయోటెక్నాలజీ/ సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ/ స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించి ఉండాలి. లైబ్రరీ సైన్స్ పోస్టులకు లైబ్రరీ సైన్స్/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ డాక్యుమెంటేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన అర్హత అవసరం.
- ✦ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 22, హోమ్‌సైన్స్ - 16.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 20 సెప్టెంబరు వరకు.

✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**

- ✦ **హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ బ్యాక్‌లాగ్ (ఎస్సీ, ఎస్టీ) పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
- ✦ ఖాళీలు: అగ్రికల్చర్ - 10, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 5, హోమ్ సైన్స్ - 3
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 12 సెప్టెంబరు వరకు.



✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.pjtsau.ac.in**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ ఖాళీలు: అసిస్టెంట్ ప్రొఫెసర్లు (బ్యాక్‌లాగ్ - 178, రెగ్యులర్ - 20)
- ✦ విభాగాలు: అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్.
- ✦ అర్హత: సంబంధిత విభాగంలో ఎండీ, ఎంఎస్, ఎండీఎస్, డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీ, పీహెచ్‌డీ లేదా తత్సమాన అర్హత అవసరం.
- ✦ వయోపరిమితి: 1 జులై 2017 నాటికి 40 సంవత్సరాలకు మించకూడదు.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

✦ చివరి తేదీ: **4 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **dme.ap.nic.in**

ప్రవేశాలు

హార్టిసెట్ - 2017


హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీ 2017 - 18 విద్యాసంవత్సరానికి బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో ప్రవేశానికి నిర్వహించే 'హార్టిసెట్ - 2017' కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ✦ సీట్ల సంఖ్య: 23.
- ✦ అర్హత: హార్టికల్చర్ డిప్లొమా కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 31 డిసెంబరు 2017 నాటికి 17 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్నవారై ఉండాలి.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
- ✦ పూర్తి చేసిన దరఖాస్తుకు కంప్ట్రోలర్, ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ, రాజేంద్రనగర్, హైదరాబాద్ పేరిట చెల్లేలా తీసిన రూ.750 డీడీ (ఎస్సీ/ ఎస్టీ/ పీహెచ్ అభ్యర్థులు రూ.350) జత చేసి పంపాలి.
- ✦ పరీక్ష తేదీ: 18 సెప్టెంబరు

✦ చివరి తేదీ: 31 ఆగస్టు

వెబ్‌సైట్: **www.skltshu.ac.in**

హాయ్! బుజ్జీ!!



2034లో మీ దగ్గరా చూడొచ్చు!

◆ హాయ్... సూర్యుడు గారూ! నాపేరు కిట్టూ! హాయ్‌బుజ్జీ తరఫున మిమ్మల్ని సరదాగా పలకరిద్దామని వచ్చా. 'నా గురించి తెలియనిదేముందబ్బా?' అను కుంటున్నారేమో కానీ మరేమీ లేదు.. రెండు మూడు రోజులుగా అంతా మీ సంగతులే మాట్లాడుతున్నారు... అమెరికాలో, ప్రసార మాధ్యమాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం అంటూ హల్‌చల్ నడిచింది. అవునుగానీ ఇంతకీ మీరు మా దగ్గర ఇలా ఎప్పుడు కనిపిస్తారేంటి?

▶ నన్ను కలవడానికి వచ్చినందుకు చాలా సంతోషం కిట్టూ. మీ దగ్గర నా సంపూర్ణ సూర్యగ్రహణం చూడాలంటే 2034 వరకు ఆగాల్సిందే. లేదంటే 2019లో దక్షిణ అమెరికా దేశాల దగ్గర కనిపిస్తానిలా. అప్పటిలోగా నా గ్రహణం గురించి మీ శాస్త్రవేత్తలేమైనా కొత్త విషయాలు తెలుసుకుంటారేమో చూద్దాం.

◆ అవును నాకూ ఉత్సాహంగానే ఉంది. అది సరే... మరి ఇప్పటి సూర్యగ్రహణం సంగతులు ఏంటి?

▶ ఆ విషయానికే వస్తున్నా. కానీ ఇంకాస్త దూరంగా నిలబడు! లేదంటే నా వేడిని తట్టుకోలేవు. భూమికీ, నాకూ మధ్య చంద్రుడు వచ్చినప్పుడు, మీ భూమిపై కొంత భాగంలో నేను కనిపించను. దాన్నే సూర్యగ్రహణం అంటారని వినే ఉంటావుగా. అత్యంత ప్రకాశవంతంగా వెలిగే నేను చంద్రుడి ఛాయ వల్ల ఒక సన్నటి అంచులా కనిపిస్తా. అప్పుడు ఆ ప్రదేశంలో మాత్రం సూర్యగ్రహణం కనిపిస్తుంది. ఇప్పుడు అమెరికాలో జరిగింది అచ్చంగా ఇదేనన్నమాట.

◆ అయితే ఈసారి వచ్చిన సంపూర్ణ గ్రహణం దాదాపు 99 ఏళ్ల తర్వాత ఏర్పడిందటగా. పసిఫిక్ తీర ప్రాంతం నుంచి అట్లాంటిక్ తీరం వరకు మీ గ్రహణం వల్ల చీకటి పడటం చాలా అరుదైన విషయమంటూ మా శాస్త్రవేత్తలూ చెబుతున్నారు. ఎప్పుడో 1918లో ఇలాంటి గ్రహణం కనిపించిందట. మళ్లీ ఇన్నాళ్లకు ఇలా. అందుకే దీనికి 'గ్రేట్ అమెరికన్ ఎక్లిప్స్' అంటూ పేరూ పెట్టేశారు.

▶ అవును కిట్టూ. అమెరికా ఒరెగాన్ నుంచి దక్షిణ కరోలినా వరకు 14 రాష్ట్రాల మీదుగా 98 కిలోమీటర్ల నుంచి 113 కిలోమీటర్ల మేర నాకు చంద్రుడు అడ్డొచ్చాడు. ఈ తతంగమంతా 2 గంటల 40 నిమిషాల పాటు జరిగింది. అందుకే ఆ ప్రాంతమంతా పట్టపగలే రెండు మూడు నిమిషాలు చీకటయ్యింది. అప్పుడు నా గ్రహణాన్ని చూడ్డానికి భారీ ఏర్పాట్లే జరిగాయనుకుంటా!

◆ అవునవును. సోమవారం అమెరికాలో అన్ని చోట్లా ఒకటే సందడి. అమెరికాలో కొన్ని చోట్ల పాక్షికంగా కనిపిస్తే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం సంపూర్ణంగా గ్రహణం కనిపించింది. నేను నేరుగా చూడలేదు కానీ నాసా వాళ్లు అందించిన ప్రత్యేక ప్రసారాల్లో చూశా. విద్యార్థులకు అంతరిక్షం విషయాలు పుస్తకాల్లోనే తప్ప నిజంగా చూపించడానికి కుదరదు కదా. కానీ ఈ సందర్భంగా ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌ఫార్మల్ స్టెమ్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ లాంటివి పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. కళ్లకు హాని జరగకుండా ఉండేందుకు కళ్లజోళ్లు ఇచ్చి నేరుగా సూర్యగ్రహణాన్ని దగ్గరుండి చూపించాయి. కొన్ని మ్యూజియాల్లో వారి కోసం గ్రహణంపై తరగతులు నిర్వహించాయి. టెలిస్కోపులిచ్చి, దాంట్లోంచి గ్రహణాన్ని చూపిస్తూ వివరాలు చెప్పుకొచ్చాయి. ఇదంతా భలేగా సాగిపోయింది.

▶ శాస్త్రవేత్తలు కూడా చాలా ఆసక్తి చూపినట్టున్నారే!

◆ అవును మరి. అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసా వారైతే మరీనూ. ఏదో రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ పెట్టినట్లు మీ గ్రహణానికీ పెట్టి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక చాలామంది శాస్త్రవేత్తలైతే ఆ సమయంలో మిమ్మల్నీ, చంద్రుడినీ టెలిస్కోపుల ద్వారా ఎంతో పరీక్షగా చూశారు. దాన్నుంచి వాళ్లు నేర్చుకునే విషయాలు మీపై చేసే పరిశోధనల్లో ఎంతో ఉపయోగపడతాయని చెబుతున్నారు వాళ్లు.

మరో విషయం చెప్పడం మరిచా. మీ గ్రహణాన్ని నేల మీద నుంచే కాదు. విమానాల్లోంచి, సముద్రంలో ఓడల మీద నుంచి కూడా చూశారు కొంత మంది. ఇక వస్తా సూర్యుడు గారూ! ఈ కబుర్లన్నీ మా వాళ్లకీ చెప్పాలి కదా!

▶ సరే కిట్టూ. బైబై మరి!

అందం చూసే కళ్లలో ఉండదు, సాయం చేసే చేతుల్లో ఉంటుంది

- అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Protection = రక్షణ

● మనోజ్ఞం = అందం

నవ్వుల జల్లులు!

టీచర్: కళ్లు, ముక్కు, చెవులు ఎందుకు ఉపయోగపడతాయి?

బిట్టు: కళ్లద్దాలు పెట్టుకోవడానికి టీచర్!

- జి. వెంకట రమణ, తూర్పునాయుడుపాలెం

టీచర్: రామూ! పిల్లుల జాతికి చెందిన జంతువుల పేర్లు చెప్పు?

రాము: తల్లి పిల్లి, తండ్రి పిల్లి, పిల్లి పిల్లలు టీచర్!

- పి. నారాయణ, అనంతపురం

ప్రశ్నలోనే సమాధానం!

ఇక్కడున్న ఆంగ్ల పదాల్లోనే దాని పక్కనున్న తెలుగు పదాల సమానార్థకాలు ఉన్నాయి. అవేంటో కనిపెట్టండి.

1. Boxలో ఎద్దు
2. Beatలో తిను
3. Teamలో తేనీరు
4. Stageలో వయసు
5. Priceలో మంచు
6. Parteలో కళ
7. Phoneలో ఒకటి
8. Earthలో చెవి

- ఎస్. మణెమ్మ, కాజీపేట

చుక్కలు కలపండి



చిలిపి ప్రశ్న

నూతిలో ఉన్న పది కప్పల్లో తొమ్మిది చచ్చిపోతే ఇంక ఎన్ని ఉంటాయి?

- జి. రమేష్, పెనుబర్తి

పట్టికలో పదాలు

P	F	I	E	S	P	D	T	B	N	L	P
C	E	T	U	J	T	H	R	I	I	N	Q
J	K	N	A	R	D	H	A	E	B	H	J
H	E	F	M	S	A	T	U	R	N	B	I
V	I	M	M	L	F	N	E	M	A	U	I
Y	G	F	E	N	O	T	U	H	N	Z	K
U	I	I	R	E	I	W	T	S	P	M	G
M	S	Q	C	P	H	C	R	W	M	E	F
A	P	L	U	T	O	A	M	S	E	L	A
S	O	J	R	U	M	M	D	E	A	R	M
D	I	A	Y	N	R	X	H	G	M	D	X
R	E	E	P	E	O	F	B	N	H	O	O

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

MERCURY, VENUS, EARTH, MARS, JUPITER, SATURN, URANUS, NEPTUNE



బొమ్మలో ఉన్నవే

బొమ్మలో X ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

X



జవాబులు: బొమ్మలో ఉన్నవే: Xantus, Xerus, Xray, Xiphias, X ray fish చిలిపి ప్రశ్న: పది ఉంటాయి! ప్రశ్నలోనే సమాధానం: 1. Ox 2. Eat 3. Tea 4. Age 5. Ice 6. Art 7. One 8. Ear

30 నాటికి సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్ష రుసుము చెల్లించాలి

సూర్యాపేట విద్యావిభాగం, న్యూస్‌టుడే: సూర్యాపేట జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 2017-18 విద్యాసంవత్సరం సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్ష రుసుమును ఈ నెల 30 నాటికి చెల్లించాలని జిల్లా విద్యాశాఖాధికారి బి.వెంకటనర్సమ్మ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష రుసుమును తమ పాఠశాలల విద్యార్థుల సంఖ్య వివరాలు తరగతి, మాధ్యమం వారీగా సెక్రటరీ, డీసీఈబీ, సూర్యాపేట పేరు మీద ఎస్‌బీఐ, సూర్యాపేటలో చెల్లుబాటు అయ్యే విధంగా డీడీ తీసి స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలోని డీసీఈబీ కార్యాలయంలో అందజేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లోని 9, 10తరగతుల విద్యార్థుల ఆటల రుసుమును ప్రతి విద్యార్థికి రూ.3ల చొప్పున, ప్రైవేటు పాఠశాలల్లోని 6నుంచి పదో తరగతి విద్యార్థుల ఆటల రుసుములను ప్రతి విద్యార్థికి రూ.3ల చొప్పున డీఈవో, సెక్రటరీ, ఎస్‌జీఆర్, సూర్యాపేట పేరున డీడీ తీసి ఓచర్‌ను డీసీఈబీ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

టీకాలపై భయాందోళన వద్దు



ఇమాంపేటలో టీకాలు వేస్తున్న డీడీఎంహెచ్‌వో శ్రీనివాసరాజు

ఇమాంపేట(సూర్యాపేట గ్రామీణం), న్యూస్‌టుడే: సూర్యాపేట డివిజన్‌లో ఐదు రోజుల్లోనే 50,982 మంది చిన్నారులకు తట్టు, రూబెల్లా టీకాలు వేశామని సూర్యాపేట డీడీఎంహెచ్‌వో బి. శ్రీనివాసరాజు అన్నారు. మంగళవారం ఇమాంపేటలోని కస్తూర్బా గురుకుల పాఠశాల, ఆదర్శ పాఠశాలలో చిన్నారులకు టీకాలు వేసే కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. జిల్లాలో సెప్టెంబరు 23 వరకు 2,63,543 మందికి టీకాలు వేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని పేర్కొన్నారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల చిన్నారులకు తప్పకుండా టీకాలు వేయించాలన్నారు. తల్లిదండ్రులు భయపడవద్దని, ఇంతకు ముందు వేసుకున్న చిన్నారులకూ వేయించవచ్చని చెప్పారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి బుధవారం గణపతిని ఎలా పూజించాలి?, చిత్రపటాలు అదృష్టాన్నిస్తాయా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: సామాన్యుడు (జగపతిబాబు, కామ్నజెఠ్మాలని).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ మంచూరియా', 'కీమాఫ్రై', కారం కారంగా 'క్రాబ్స్‌పెప్పర్‌ఫ్రై', చెఫ్స్ స్పెషల్ 'ప్రాన్స్‌పకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: జీవనజ్యోతి (జయసుధ), 10-00: మార్నింగ్ షో: భార్యాభర్తల బంధం (బాలకృష్ణ, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మువ్వగోపాలుడు (బాలకృష్ణ, విజయశాంతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జనం (సాయికుమార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దలు మారాలి (కృష్ణ, జమున), 10-00 సెకండ్ షో: అగస్టు 15 రాత్రి (అర్జున్, గౌతమి).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, **ఉ.8.00, రా.9:00:** బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు** – వెన్న చెక్కలు & మొక్కజొన్న బూరెలు, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – టమోట కోకోనట్ సూప్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం)** – క్యాబేజి చట్నీ, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - వంకాయ పప్పు & వంకాయ రోటి పచ్చడి, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** - పటిస్టప (బెంగాలీ క్యూసైన్), **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – ఆలూ పన్నీర్ బైట్స్, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - దొండకాయ చట్నీ అవకాడొ చపాతీ రోల్, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - బట్టర్ గార్లిక్ పెప్పర్ ప్రాన్స్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)** – జపనీస్ ఫిష్ సూప్ & ప్రాన్స్ అండ్ ఫిష్ క్యాబేజి, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - స్ప్రౌట్స్ గోకరకాయ కూర, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్** – చాక్లెట్ కప్ కేక్స్ & ఫిష్ ఫింగర్స్, **మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్** – సెజ్వాన్ చిల్లీ నూడుల్స్, **మ.2.30: చోటా షెఫ్** – చికెన్ విత్ ఎగ్ ఫ్రై, **మ.3.00: పదండి విందుకు** – ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.5.15: స్నాక్స్** - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీ పద్మనాభ స్వామి ఆలయం, పద్మనాభం, విశాఖపట్నం,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: **శ్రీహరిహరక్షేత్రం, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీ భవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 23-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టగణపతితత్వం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - త్రివిక్రమాలయం, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వినాయక వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 గణేశాయ నమః. 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: భీమవరం బుల్లోడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: జై చిరంజీవా.

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: సీతారామరాజు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: పెళ్ళిసందడి, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మళ్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శీను, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: గోలిమార్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కరెంట్ తీగ.

ఉదయం: 06-16 ప్యాసింజర్ 57, 07-43 ఫైనల్ డెస్టినేషన్ 5, 09-25 ఫూల్స్ గోల్డ్, 11-28 స్టెప్ అప్, మధ్యాహ్నం: 01-21 ది తక్సెడో, 03-03 జాక్ ది జయింట్ స్లేయర్, సాయంత్రం: 05-11 ఘోస్ట్ రైడర్: స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్, 06-55 10000 బీసీ, రాత్రి: 09-00 గెట్ స్మార్ట్, 11-03 ఘోస్ట్ షిప్.

అధిక వర్షాలు - పైర్లలో జాగ్రత్తలు

రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా వివిధ పంటల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా పత్తి, మొక్కజొన్న, అపరాల పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండి కొన్ని జాగ్రత్తలు పాటిస్తే పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చని ఖమ్మం ఏరువాక సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు.

పత్తి పంటలో... : సాధ్యమైనంత వరకు చేలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు నీటిని మురుగు కాల్వలు ఏర్పాటు చేసుకొని తీసివేయాలి.

వర్షాలు తగ్గిన వెంటనే భూమిలో తేమను తగ్గించుకోటానికి అంతర సేద్యం చేయాలి. అంతర సేద్యం చాలా రోజుల వరకు వీలుకాకపోతే కలుపు సమస్య ఎక్కువగా ఉంటే విత్తిన 45-60 రోజుల పైరులో ఎకరాకు 400 మి.లీ. క్విజలోపాప్ ఇథైల్ + పైరిథయోబాక్ సోడియం 250 మి.లీ. కలిపి పిచికారీ చేసి కలుపును నివారించుకోవాలి.



వర్షాలు తగ్గిన వెంటనే బురద పదునులో ఎకరాకు 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను వేసుకోవాలి. విత్తేటప్పుడు భాస్వరం వేయని రైతులు ఎకరానికి 50 కిలోల డీఏపీని విత్తిన 20-25 రోజుల సమయంలో వేసుకోవాలి. అధిక వర్షాలకు వేరుకుళ్లు తెగులు ఆశిస్తే 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపి, మొక్క మొదళ్లు తడిచేలా పిచికారీ చేయాలి.

మొక్కజొన్నలో...: మొక్కజొన్న అధిక తేమను తట్టుకోలేదు. సాధ్యమైనంత త్వరగా అంతరకృషి చేయటం ద్వారా తేమను తగ్గించుకోవాలి. చేలో నిల్వ వర్షపు నీటిని కాల్వలు బోదెల ద్వారా ఎప్పటికప్పుడు తీసివేయాలి. తేమ ఎక్కువగా ఉన్న మొక్కజొన్న పొలంలో ఎకరాకు 25 కిలోల యూరియా + 10 కిలోల పొటాష్ ఎరువులను మొక్కల మొదళ్ల దగ్గర వేసుకుంటే కొంతవరకు తేమ ఒత్తిడిని తట్టుకుంటుంది. మొక్కజొన్నలో అంతరకృషి ఆలస్యమైతే, కలుపు నివారణకు టిమ్‌బొట్రియాన్(లాడిన్) కలుపు మందును ఎకరాకు 115 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

అపరాలు, మిరపలో...: పెసర, మినుము పైర్లలో పేనుబంక, లద్దెపురుగు ఆశించే అవకాశం ఉన్నందున, ఎసిఫేట్ 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. 20-25 రోజుల దశలో ఉన్న పెసర, మినుము పైర్లలో కలుపు అధికంగా ఉంటే.. అంతరసేద్యం వీలుకానప్పుడు ఇమజిథాపిర్ అనే కలుపు మందును 200 లీటర్ల నీటిలో 200 మి.లీ. కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారీ చెయ్యాలి. వర్షాలకు అపరాల పంటలకు ఆకుమచ్చ తెగులు ఆశించే ప్రమాదం ఉంది. నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. మిరప నారుమళ్లలో నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

అధిక వర్షాలకు మిరప నారుకు నారుకుళ్లు ఆశిస్తే 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో 2, 3 సార్లు నారుమళ్లను తడపాలి.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

సీతాఫలం సాగు వివరాలు

సీతాఫలం ఎక్కువ వర్షపాతాన్ని, వర్షాభావ పరిస్థితులను తట్టుకుంటుంది. చౌడు, క్షార నేలల్లో తప్ప అన్ని నేలల్లో సాగు చేయవచ్చు. మురుగునీరు పోయే సదుపాయం కలిగిన చల్కా, గరప, ఎర్ర నేలలు, రాళ్లతో కూడిన కంకర నేలలు కూడా అనుకూలమే.

60×60×60 సెం.మీ. పరిమాణంలో 5×5 మీటర్ల దూరంలో గుంతలు తవ్వాలి. ఒక్కో గుంతకు 20 కిలోల పశువుల ఎరువు, కిలో సూపర్‌ఫాస్ఫేట్, 100 గ్రా. ఫాలిడాల్‌ను పొడిగుంత నుంచి తీసిన పైపొర మట్టిలో కలిపి గుంతను నింపాలి. అంటు మొక్కలను గుంత మధ్యలో నాటాలి. నాటేటప్పుడు అంటుభాగం భూమికి 15-20 సెం.మీ. పైకి ఉండేలా నాటి, మొక్కకు ఊతంగా కర్రను ఏర్పాటు చేయాలి. అంటు మొక్కల వేరుమూలంపై వచ్చే చిగుళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలి. సీతాఫలంలో లేత కొమ్మల మీద పూత వస్తుంది. కనుక తక్కువ స్థాయిలో కొమ్మల కత్తిరింపు చేస్తే లేత కొమ్మలు, పూత బాగావచ్చి ఎక్కువ దిగుబడి వస్తుంది. కత్తిరింపు జనవరి-మార్చి మాసాల్లో, ఆకురాల్చే సమయంలో చేయాలి.

మొక్కలు నాటిన తర్వాత అవసరాన్ని బట్టి 2-3 రోజులకు ఒకసారి నీరు పారించాలి. నీరు తక్కువైతే కాయలు గట్టిగా మారి త్వరగా పండుబారతాయి. బెట్టలో మొక్కల మొదళ్లలో వరిపొట్టు, వేరుసెనగ పొట్టులాంటివి వేసి పాదుల్లో తేమను నిలుపుకోవచ్చు.

కాపులో ఉన్న ఒక్కో చెట్టుకు 50 కిలోల పశువుల ఎరువు, కిలో ఆముదపు పిండి, కిలో ఎముకల పొడిని మొదళ్ల చుట్టూ గాడిచేసి జూన్-జులై మాసాల్లో వేయాలి. వీటితోపాటు 250 గ్రా. నత్రజని, 125 గ్రా. భాస్వరం, 125 గ్రా. పొటాష్ వేసుకోవచ్చు.

లెక్కకే మరుగుదొడ్లు

→ నిర్మించి వదిలేస్తున్నారు

→ పాఠశాలల్లో అరకొర నీటి వసతి

→ కాలకృత్యాలకు విద్యార్థుల ఇబ్బందులు

భువనగిరి టౌన్, న్యూస్‌టుడే: పాఠశాలల్లో కాలకృత్యాలు తీర్చుకునేందుకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించామని సంబంధిత శాఖల అధికారులు చెబుతున్నప్పటికి క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితులు లేవు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని మూడు జిల్లాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కాలకృత్యాలు తీర్చుకునేందుకు సరైన సదుపాయాలు లేక వేలాది మంది విద్యార్థులు నిత్యం అసౌకర్యానికి గురవుతున్నారు. అత్యధిక పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వాహణ అధ్వానంగా మారడంతో ముక్కు మూసుకుని తమ అవసరాలు తీర్చుకోవాల్సిన దుస్థితి ఉంది. ఇరుకు వసతిలో నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలల్లో, కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహణ లోపంతో దుర్గంధం వస్తుండటంతో చదువుపై విద్యార్థుల ఏకాగ్రత దెబ్బతింటోంది. ఈ పరిస్థితులను పరిష్కరించే వారు లేకపోవడంతో విద్యార్థులు ఎవరికీ చెప్పుకోలేక నిత్యం ఈ ఇబ్బందులను అనుభవించాల్సి వస్తోంది. బాలికల ఉన్నత పాఠశాలల్లో గతంలో నిర్మించిన రెస్ట్‌రూంలు తెరిచిన పాపాన పోలేదు. దీంతో అత్యధిక పాఠశాలల్లో వసతి ఉన్నా వినియోగించుకోలేని పరిస్థితులు నెలకొన్నాయి.



భువనగిరి ప్రభుత్వ పాఠశాలలో మూతపడ్డ మరుగుదొడ్లు

ఉమ్మడి జిల్లాలో రూ. లక్షల్లో ఖర్చు

➡ నల్గొండ జిల్లాలో 1252 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. గత సంవత్సరం 765 పాఠశాలల్లో కొత్తగా మరుగుదొడ్లను నిర్మించారు. మరో 156 నిర్మించేందుకు ప్రతిపాదించారు. ఇప్పటి వరకు 223 పాఠశాలల్లోని మరుగుదొడ్లకు రూ. 57.35 లక్షల వ్యయంతో మరమ్మతులు నిర్వహించారు.

➡ సూర్యాపేట జిల్లాలో 778 పాఠశాల్లో మరుగుదొడ్లు ఉన్నాయి. రెండు నెలల క్రితం 151 పాఠశాలల్లోని మరుగుదొడ్లకు రూ. 48.78 లక్షలతో మరమ్మతులు నిర్వహించారు.

➡ యాదాద్రి భువనగిరి జిల్లాలో 529 పాఠశాలలలు ఉన్నాయి. రెండు నెలల క్రితం 114 పాఠశాలల్లోని మురుగుదొడ్లకు రూ. 28.85 లక్షల వ్యయంతో మరమ్మతులు నిర్వహించారు.

అధికారుల మధ్య సమన్వయ లోపం

➡ అధికారుల మధ్య సమన్వయ లోపంతోనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంలేదు. పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్వహించే బాధ్యతను ఎస్‌ఎస్‌ఏకు ప్రభుత్వం అప్పగించింది. వీరు పాఠశాలల్లో మరుగుదొడ్లను నిర్మించి వదిలేస్తున్నారు. కొన్ని చోట్ల అసంపూర్తి నిర్మాణాలతో అవి వినియోగంలోకి రావడంలేదు. సంబంధిత ఉపాధ్యాయులు, ఇంజినీరింగ్ అధికారుల మధ్య సమన్వయలోపం ఏర్పడింది.

➡ యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ప్రతి పాఠశాలలోని మరుగుదొడ్ల నిర్వాహణకు స్కావెంజర్‌ను నియమించినప్పటికీ వారితో పని తీసుకోవడంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విఫలం అవుతుండటంతో అత్యధిక పాఠశాలల్లోని మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉంటున్నాయి.


అసంపూర్తిగా నిలిచిన మరుగుదొడ్డి నిర్మాణం

➡ పాఠశాలల్లోని మరుగుదొడ్ల నిర్వహణపై ఉన్నతాధికారులు, సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపించడంతో విద్యార్థులకు ప్రయోజనం చేకూరడంలేదు. పర్యవేక్షణ, జవాబుదారి తనం పెంచిన పక్షంలో నిర్వహణను మెరుగుపర్చే అవకాశం ఉంది.

నిర్మాణాలు చేపడ్తున్నాం:

భాస్కర్, ఈఈ, ఎస్‌ఎస్‌ఏ

విద్యాశాఖ నుంచి అందుతున్న ప్రతిపాదనల మేరకు మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడ్తున్నాం. అవసరమున్న పాఠశాలల్లోని మరుగుదొడ్లకు మరమ్మతులు చేపడ్తున్నాం. ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే స్పందిస్తున్నాం. నిర్మాణం పూర్తయ్యాక పాఠశాల బాధ్యులు నిర్వహణ చేపట్టాల్సి ఉంది. మరుగుదొడ్ల నిర్మాణాలకు డ్వామా నుంచి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కొత్తగా ప్రతిపాదించిన ప్రాంతాల్లో నిర్మాణాలు చేపడ్తాం.

విద్యార్థుల ఇబ్బందులు ఇవి...

పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లను నిర్మించాలని సంకల్పించి ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లను నిర్మించింది. ప్రతి 20 విద్యార్థులకు ఒక మరుగుదొడ్డిని నిర్మించాల్సి ఉంది. వాటిని వినియోగించుకునే విధంగా పరిశుభ్రంగా నిర్వహించడంతో పాటు నీటి సదుపాయం కల్పించాల్సి ఉంది. మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచే బాధ్యతలను ప్రభుత్వం స్థానికంగా అప్పగించింది. ఈ విధుల నిర్వహణ నిమిత్తం ఓ స్కావెంజర్‌ను నియమించుకునేందుకు నిధులను మంజూరు చేసింది. వంద మంది విద్యార్థులకు పైన ఉన్న పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్వహణకు నియమించుకునే స్కావెంజర్‌కు గతంలో నెలకు రూ. 3500 ఇచ్చేవారు. ప్రస్తుతం కోత విధించి రూ. 2500 చెల్లిస్తున్నారు. వందలోపు విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో స్కావెంజర్‌కు గతంలో రూ. 2500 చెల్లించే వారు. ప్రస్తుతం రూ. 2000 చెల్లిస్తుండటం గమనార్హం. అవి కూడా నెలనెలా చెల్లించకపోవడంతో ఈ పని చేసేందుకు ఎవరూ ముందుకు రావడంలేదు. దీంతో కొన్ని పాఠశాలల్లో నిర్వహణ అధ్వానంగా మారింది. అత్యధిక పాఠశాలల్లో నీటి సదుపాయం లేదు. దీనికి తోడు స్కావెంజర్లు లేకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఈ కారణంగా పలు పాఠశాలల్లోని మరుగుదొడ్లకు ఉపాధ్యాయులు తాళాలు వేసి ఉంచడం గమనార్హం. సదుపాయాలు కల్పించినప్పటికి వినియోగించుకోలేని దుస్థితి నెలకొంది.

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నిర్మించాలి:



ముక్కెర్ల యాదయ్య, టీఎస్‌యూటీఎఫ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పలు పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవు. అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు సంఖ్యకు దామాషాగా నిర్మాణాలు చేపట్టాలి. తగ్గించిన స్కావెంజర్ల వేతనాలను పెంచాలి. తక్కువ వేతనానికి స్కావెంజర్‌గా పనిచేయడానికి గ్రామాల్లో ఎవరూ ముందుకు రావడంలేదు. నీటి సదుపాయంలేని పాఠశాలల్లో ఆ సదుపాయం కల్పించాలి.

నిర్వహణ మెరుగుపర్చేందుకు చర్యలు:



రోహిణి, జిల్లా విద్యాశాఖాధికారి, యాదాద్రి జిల్లా

పాఠశాలల్లోని మరుగుదొడ్ల నిర్వహణను మెరుగుపర్చేందుకు చర్యలు చేపడ్తున్నాం. ఇందులో భాగంగా అన్ని పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాం. వారికి ఇవ్వాల్సిన వేతనాన్ని జులైనెలలో ముందస్తుగా మంజూరు చేశాం. నీటి సదుపాయంలేని ప్రాంతాల్లో సమీపంలో ఉన్న నీటి వనరు నుంచి తీసుకువచ్చి మరుగుదొడ్లలో పెట్టాలని ఆదేశించాం.


ప్రభుత్వ పాఠశాలలోని నీటి ట్యాంకు దుస్థితి

విఘ్నేశ్వరుడిని ఆవిష్కరిద్దాం.. పర్యావరణాన్ని కాపాడదాం..

ఈనెల 25న వినాయక చవితి. కూరగాయలు, వివిధ రకాల ఫలాలు, మిఠాయిలు తదితర తిను బండారాలతోపాటు మట్టి ప్రతిమల్ని మీరు తయారుచేసి ఉండవచ్చు. బొజ్జ గణపయ్యతోపాటు తల్లిదండ్రులైన శివపార్వతులతో కలిసి ఉన్న ఆది దేవుని రూపాలను చిత్రలేఖనం ద్వారా వేసిఉండొచ్చు. ఇలా విద్యార్థులు, పిల్లలు తయారు చేసిన గణపతి బొమ్మలు, గీసిన చిత్రాలను 'ఈనాడు'లో ప్రచురించదలిచాం. మీరు చేయాల్సిందల్లా సృజనాత్మకంగా తయారుచేసిన ప్రతిమ, గీసిన చిత్రాలను మీ పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు లేదా వాటితో పాటు దిగిన ఫొటోను ఈ కింద ఇచ్చిన వాట్సాప్ సంఖ్యకు పంపడమే. వాటిలో విభిన్నమైన వాటిని ఎంపిక చేసి ప్రచురిస్తాం.



వాట్సప్ నం: 80087 78918

నమ్మకానికి అనుగుణంగా పనిచేయాలి: ఎస్పీ

సూర్యాపేట నేరవిభాగం, న్యూస్‌టుడే: ప్రజా రక్షణే ధ్యేయంగా పోలీసులు పారదర్శకంగా పనిచేయాలని ఎస్పీ పరిమళ అన్నారు. మంగళవారం సూర్యాపేట ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలు పోలీసులపై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా పనిచేయాలని సూచించారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పటిష్ఠమైన భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవావల్సిన జాగ్రత్తలతో రూపొందించిన గోడపత్రికలను, స్నేహిత, షీటీమ్స్, శిరస్త్రాణం వినియోగింపై ప్రజ్వల ప్రొడక్షన్ వారు నిర్మించిన లఘు చిత్రాల గోడపత్రికలను సూర్యాపేట డీఎస్పీ సునీతామోహన్, కోదాడ డీఎస్పీ రమణారెడ్డి, కోదాడ గ్రామీణ సీఐ జి.రవితో కలసి ఆవిష్కరించారు.



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఎస్పీ పరిమళ, డీఎస్పీలు సునీతామోహన్, రమణారెడ్డి, తదితరులు

బాలల హక్కుల పరిరక్షణకు కృషి: నిరాదరణ, వెట్టిచాకిరికి గురవుతున్న పిల్లలను రక్షించడానికి జులైలో నిర్వహించిన ఆపరేషన్ మస్కాన్ -3లో భాగంగా జిల్లా వ్యాప్తంగా 32 మంది పిల్లలను సంరక్షించినట్లు ఎస్పీ తెలిపారు. వెట్టిచాకిరికి గురవుతున్న పిల్లల సమాచారాన్ని స్థానిక పోలీసు స్టేషన్ లేదా ఛైల్డ్ వెల్ఫేర్ టోల్‌ఫ్రీ నెంబరు 1059 లేదా 100 లేదా సూర్యాపేట, కోదాడ డీఎస్పీల సెల్ నెంబర్లు 94407 95624, 83329 02421కు అందించాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలు కావాలి


స్వచ్ఛ పక్వాడాపై ప్రతిజ్ఞ చేస్తున్న ఎంజీయూ రిజిస్ట్రార్ ఉమేశ్‌కుమార్, విద్యార్థులు

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెంది దేశానికి పట్టుగొమ్మలు కావాలని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఉమేశ్‌కుమార్ అన్నారు. మంగళవారం నల్గొండ పరిధిలోని దోమలపల్లి గ్రామంలో ఎంజీయూ ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ పక్వాడా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ డా.దోమల రమేశ్ మాట్లాడుతూ స్వచ్ఛ పక్వాడా నాలుగో రోజు కార్యక్రమంలో భాగంగా దోమలపల్లి గ్రామాన్ని ఒక రోజు దత్తత తీసుకుని ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం అవగాహన ర్యాలీ, మొక్కలు నాటే కార్యక్రమం, ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

వెలిమినేడు భూ అక్రమాలపై విచారిస్తాం: ఆర్డీవో

'ఈనాడు-ఈటీవీ' కథనానికి స్పందన

చిట్యాల, న్యూస్‌టుడే: చిట్యాల మండలం వెలిమినేడు, గుండ్రాంపల్లి ప్రాంతాల్లో రైతులకు తెలియకుండా వారిభూములను రాంకీ సంస్థ పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యవహారంలో రాంకీ సంస్థతోపాటు బాధిత రైతాంగానికి నోటీసులిస్తామని నల్గొండ ఆర్డీవో ఇ.వెంకటాచారి తెలిపారు. రైతుల భూములు వారికి తెలియకుండా రాంకీ సంస్థ పేరిట రిజిస్ట్రేషన్ జరిగిన విషయాన్ని ఈనెల 10న 'ఈనాడు-ఈటీవీ' కథనాలతో వెలుగులోకి తెచ్చిన విషయం విదితమే. మంగళవారం చిట్యాలకు వచ్చిన ఆర్డీవోను అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారంపై 'న్యూస్‌టుడే' వివరణ కోరగా పత్రికల ద్వారా విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ఈనెల 23న ఉందని, ఆ తర్వాత రాంకీ సంస్థకు, బాధిత రైతులకు నోటీసులిచ్చి విచారణ చేపడతామని స్పష్టం చేశారు. అక్రమాలు జరిగినట్లు తేలితే రైతులకు తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. ఈ లోగా బాధిత రైతులు చిట్యాల తహసీల్దారు కార్యాలయంలో తమ ఫిర్యాదులను, వివరాలను అందజేయాలని ఆర్డీవో సూచించారు.